గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

**బుద్ధుని బోధనలతోనే సన్మార్గం: దలైలామా** 9లో

**హత్యారోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్టు**

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-7-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 156 పేజీలు: 12 వెల: 6.50



## బర్మింగ్‌హామ్‌లో భారత్ రికార్డు విక్టరీ

### 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్ జట్టు ఓటమి

**బర్మింగ్‌హామ్, జూలై 6:** బర్మింగ్‌హమ్‌లో భారత జట్టు రికార్డు సృష్టించింది. బజ్ బాల్ ఆటతో ప్రత్యర్థుల భరతం పట్టే ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269, 161) విధ్వంసక బ్యాటింగ్‌కు.. ఆకాశ్ దీప్(6/99) అద్భుత బౌలింగ్ తోడవ్వగా చరిత్రలో నిలిపోయే విక్టరీ సాధించింది. ఆల్‌రౌండ్ షోతో ఆతిథ్య జట్టును వణికించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బృందంపై 336 పరుగులతో చిరస్మరణీయ విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శుభ్‌మన్‌గిల్ నిలిచాడు. ఐదు టెస్టుల అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో బోణీ కొట్టింది. లీడ్స్‌లో అనూహ్య ఓటమినుంచి తేరుకున్న భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో దెబ్బతిన్న సింహంలా >>2


# త్వరలో నిరుద్యోగ భృతి

**20 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం**

**డిసెంబరుకు పోలవరం డయాఫ్రంవాల్ పూర్తి**

**మెగా డిఎస్సికింద 16,500 ఉద్యోగాలు: సిఎం చంద్రబాబు**

## నెలకు రూ. 3 వేలు చెల్లింపు!



**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్దానం మేరకు నిరుద్యోగులకు నెలవారి భృతిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి పూర్వరంగం సిద్ధమైందన్నారు. మార్గదర్శకాలు, నిబంధనలను రూపొందించామన్నారు. నిరుద్యోగ భృతికి దరఖాస్తు పెట్టిన వారికి అర్హతలను అనుసరించి ఎంపిక చేస్తామన్నారు. తన వ్యక్తిగత కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు, నిరుద్యోగ భృతి తదితర అంశాలపై జరిగిన సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మరో 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామనే వాగ్దానం దిశలో ఇప్పటికే దగ్గరదగ్గర అయిదు లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని సిఎం చంద్రబాబుఅన్నారు. ఉద్యోగాలు లభించేంత వరకు నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు యువతకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. మెగా డిఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. కొంత మంది మెగా డిఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నెలలోగా ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా అండగా ఉంటాను.

2029 నాటికి పేదరికం లేని సమాజం చూడాలనేదే నా లక్ష్యం. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత మళ్లీ దేవుడు నాకే ఇచ్చాడు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. డిసెంబర్ నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. పేదలను ఆదుకునేందుకు పేదల సేవల పి4 కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని ఇంకా వ్యవస్థలన్నీ పడకేశాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని >>2

## లోక్ అదాలత్‌కు భారీ స్పందన

### రాష్ట్రవ్యాప్తంగా 78,168 కేసుల పరిష్కారం

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 78,168 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.65 కోట్ల పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీ చేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరీ, హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఆర్.రఘునందనరావు మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 411 లోక్ అదాలత్ బెంచిలు నిర్వహించారు. హైకోర్టు ప్రాంగణంలో ఎపి హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ వై.లక్ష్మణరావు పాల్గొన్నారు. 135 కేసులను పరిష్కరించారు.



ఆదివారం రియోడిజెనీరోలో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా సిల్వాతో భేటీ అయిన ప్రధాని మోడీ

## సరిహద్దు ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- 'బ్రిక్స్' సదస్సులో ప్రధాని మోడీ పిలుపు
- అంతర్జాతీయ సంస్థల్లో సుపరిపాలన సంస్కరణలు అవశ్యం
- ప్రపంచ వేదికల్లో గ్లోబల్ సౌత్‌కు తగ్గుతున్న ప్రాధాన్యం

**రియోడిజెనీరో, జులై 6:** ప్రపంచ ఆర్థికవ్యవస్థకు అత్యధిక వాటాను అందిస్తున్న దేశాలను నిర్ణయాత్మక వేదికల్లోప్రాధ్యాత కనిపించడంలేదని, గ్లోబల్ సౌత్ అనేది ఇపుడు ద్వంద్వప్రమాణాలతో సతమతం అయిపోతున్నదని ప్రధానిమోడీ అన్నారు. ఆదివారం బ్రిక్స్ సమావేశాల ప్రారంభ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి అంతర్జాతీయ సంస్థలు, వేదికలకు అత్యవసరంగా సంస్కరణలు రావాలని, వాటిలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికూడా ఉన్నదని ప్రధాని పేర్కొన్నారు. మానవాళిలోని మూడింట రెండొంతుల దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో సరైన భాగస్వామ్యంలేదని, 20వ శతాబ్దంలో స్థాపించిన సంస్థల్లోకూడా ప్రాతినిధ్యం లేదన్నారు. ఈసంస్థల్లో గ్లోబల్‌సౌత్‌కు ప్రాధాన్యం లేదని అన్నారు. ఈ సంస్థలు ఇపుడు సిమ్‌కార్డుతో మొబైల్‌ఫోన్ ఉన్నప్పటికీ నెట్‌వర్క్‌లేని వ్యవస్థగా తయారయ్యాయని చమత్కరించారు.

బ్రెజిల్‌లోని రియోడీజెనీరోలో ప్రారంభం అయిన 17వ బ్రిక్స్ సమావేశాల్లో ప్రధాని లాంఛనంగా ఇతర దేశాల నేతలతో గ్రూప్‌ఫోటో దిగారు. నగరంలోని మ్యూజియం ఆఫ్ మోడర్న్ ఆర్ట్ ఆడిటోరియంలో ఈసదస్సును ప్రారంభించారు. తొలిరోజు సమావేశంలో బ్రిక్స్ దేశాల నాయకులు పరస్పరం సహకరించుకుంటూ వృద్ధికి బాసటగా నిలవాలన్న భావన వ్యక్తంచేసారు. బ్రిక్స్ వేదికగా మోడీ మాట్లాడుతూ భారత్ శాంతి, సోదరసమానత్వానికి కట్టుబడి ఉదందన్నారు. శాంతి, >>2



ఆదివారం మంత్రి సవితకు వినతిపత్రం సమరిస్తున్న మరుపిల్ల తిరుమలేష్ తదితరులు

## బిసిడిలుగా 'నగరాలు'

### వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయిస్తాం: మంత్రి సవిత

**విజయవాడ, జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 'నగరాలు' సామాజిక వర్గీయులను బిసిడిలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత హామీ ఇచ్చారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులతో కలిసి టిడిపి బిసి నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు అందజే >>2

## మామిడి కొనుగోళ్లు భేష్

**ఇప్పటిదాకా 3.08 లక్షల మె.ట కొనుగోలు** 2లో

## సిబిఐ వలలో రైల్వే అవినీతి చేపలు

### ఎడిఇఎన్, ట్రాక్‌మన్ అరెస్టు

**గుంతకల్లు రైల్వే, జులై 6,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వలలో రైల్వేకు చెందిన మరో రెండు అవినీతి చేపలు పడ్డాయి. నార్థన్ రైల్వే జోన్, మొరాదాబాద్ డివిజన్ పరిధిలోని చందౌసీ రైల్వే జంక్షన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సహాయ ఇంజనీర్, మరో టాక్రమెన్‌లు పట్టుబడినట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. రైల్వేకు పనులు చేసే ఓ ప్రైవేటు గుత్తేదారు రైలు మార్గం ఫిట్టింగ్ పనులను పూర్తిచేసినందుకుగాను తనకు రైల్వే నుంచి రావాల్సిన రూ.17,57,605ల బిల్లు ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లు మంజూరు చేయాలంటే 2శాతం చొప్పున రూ.34వేలు కమీషన్ చెల్లించాలని సదరు సహాయ ఇంజనీర్ డిమాండ్ చేయడంతో సదరు గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన సిబిఐ >>2



ఆదివారం శ్రీశైలం డ్యాంను సందర్శించిన విశ్రాంత చీఫ్ ఇంజనీర్ కన్నయ్యనాయుడు తదితరులు

## శ్రీశైలం క్రస్ట్ గేట్లు మార్చడం అవసరం

### డ్యాంను సందర్శించిన విశ్రాంత చీఫ్ ఇంజనీరు కన్నయ్య నాయుడు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై 6,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్‌ను ఆదివారంనాడు క్రస్ట్‌గేట్ల నిపుణులు, విశ్రాంత చీఫ్ ఇంజినీరు కన్నయ్యనాయుడు క్షేత్రస్థాయిలోపరిశీలించారు. వీరివెంట డ్యాం ఎస్ఇ శ్రీరామచంద్రమూర్తి, డ్యాం ఇంజనీర్లు ఉన్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాంకు వరద నీటి వేగం పెరుగుతుండడంతో విశ్రాంత చీఫ్ ఇంజనీరు కన్నయ్యానాయుడు డ్యాం ఇంజనీర్లును వెంటబెట్టుకోని డ్యాంకు ఉన్న క్రస్ట్‌గేట్ల పనీతీరు, నీటి వేగం, గేటు ద్వారా లీకేజి అవుతున్న నీటి పరిస్థితి తదితర అంశాలపై సమీక్షించారు. నలు చెరుగుల పరిశీలన అనంతరం ఎగువ >>2

## బిసిల ఐక్యతతోనే సుపరిపాలన

**తిరుపతి జిల్లా వ్యాప్తంగా బిసి భవన నిర్మాణాలకు శ్రీకారం**

**బిసి ఆత్మగౌరవ భరోసా సభలో మంత్రులు**



ఆదివారం తిరుపతిలో జరిగిన సభలో పాల్గొన్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత తదితరులు

**తిరుపతి కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త:** బిసిల ఐక్యతతోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని, గత ప్రభుత్వం హయంలో బిసిలకు అన్యాయం జరిగిందని, గత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు విరుచుకుపడ్డారు. తిరుపతి ఇందిరా మైదానంలో ఆదివారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బిసి ఆత్మగౌరవ సభ విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత, బిసి జాతీయ, రాష్ట్ర నేతలు, అన్ని కుల సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. మొదటగా ర్యాలీగా జ్యోతి రావు పూలే విగ్రహం నుంచి ఇందిరా మైదానం వరకు జరిగింది.

అనంతరం సభను ఉద్దేశించి బిసి జాతీయ నేతలు ఆల్మెన్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు, జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్, అధికార ప్రతినిధి ఆవుల పాటి బుజ్జిబాబు, కళాకారుల బృంద ప్రతినిధి యాదగిరి, క్రాంతి వారి అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో బిసిలు పడుతున్న కష్ట నష్టాలను మంత్రుల దృష్టికితీసుకెళ్లారు. మంత్రులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం ప్రధానంగా పిఎం మోడీ, సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, >>2

## బెజవాడ గుణదలలో భారీ చోరీ

### చెడ్డీ గ్యాంగ్‌గా అనుమానిస్తున్న పోలీసులు

**విజయవాడ క్రైం,జులై 6,ప్రభాతవార్త:** విజయవాడ లోని గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భారీ చోరీ జరిగింది. అయితే సిసి కెమేరాలను విశ్లేషించిన పోలీసులు ముగ్గురు ఆగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి ఈ చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ట్రాప్ సమీపంలోని విల్లాలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బాత్రూం కిటికీ అద్దాలు తీసి లోపలికి ప్రవేశించిన దుండగులు ఇంటి యజమానులు గాఢ నిద్రలో ఉండగా ఇంటి 209 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20వేల నగదును చోరీ చేశారు. గుణదల స్టార్ విల్లాలో జరిగిన ఈ విల్లాలో సురేష్‌కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. >>2

## రొట్టెల పండుగకు భక్తుల రద్దీ

### 2 లక్షల మందికి పైగా రాక

**ప్రశాంత వాతావరణంలో రొట్టెలు మార్చుకున్న భక్తులు**

**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త :** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు >>2

## సోషల్ మీడియా కేసులపై 'సుప్రీం' గీత దాటొద్దు



### మేజిస్ట్రేట్‌లకు హైకోర్టు రిజిస్ట్రార్ ఆదేశాలు

**విజయవాడ, జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యలకు సంబంధించిన కేసులలో నిందితులకు రిమాండ్ విధించే సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్రంలోని మేజిస్ట్రేట్లకు హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులకు రిమాండ్ విధించే సమయంలో అర్నేష్‌కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో సుప్రీంకోర్టు మార్గ >>2

7-7pg2exHMNWJQE.qxd:7-7pg2exHMNWJQE.qxd 01/01/01 9:56 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న బిజెపి అధ్యక్షుడు నడ్డా

# మామిడి కొనుగోళ్లు భేష్

**విజయవాడ,, జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నులమేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్థం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్థం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వంఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకంద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే సిఎం చంద్రబాబు లేఖ రాశారు.

# త్వరలో నిరుద్యోగ భృతి

>> అన్నట్లుగానే విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామని సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సిఎం తెలిపారు.రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపైన దృష్టి పెట్టామన్నారు.ఈ రంగంలో ప్రత్యేక పాలసీని అమలు చేస్తున్నామన్నారు. త్వరలో సమావేశ నిర్వహిస్తామని పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. పర్యాటక రంగంలోను ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో జీరో పావర్టీ, మెరుగైన జీవన ప్రమాణాలుండాలని అన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ప్రస్తుతం 510 సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో 100 శాతం సేవలు అందిస్తామని సిఎం వెల్లడించారు.

**పేదలను చులకనగా చూస్తే అంతే**

తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేస్తున్నామని ఇంక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్రలో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు వచ్చాయని అన్నారు. పేదలకు పింఛన్లు సేవాభావంతో అందజేయడం ముఖ్యమని అలానే పేదలను చులకనగా చూస్తే వదిలిపెట్టనని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రాజకీయ ముసుగులో ప్రజాధనం దుర్వినియోగం సబబు కాదని అన్నారు. రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే వారిపై తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని సిఎంహెచ్చరించారు.

పేద ప్రజల బాగుకు మార్గదర్శి, బంగారు కుటుంబం నినాదంతో సిఎం చంద్రబాబు పి4 విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. ఎన్నికల హామీ అయిన పేదరిక నిర్మూలన లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఉగాది రోజున లాంఛనంగా ప్రారంభించామన్నారు.. ప్రభుత్వం, ప్రవేటు, ప్రజలు భాగస్వాములై సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగాఆ పనిచేయడమే ఈ పీ 4 కార్యక్రమం ముఖ్యోద్దేశం. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 మంది అట్టడుగున ఉన్న 20 మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలనేది ఈ పథకం ఆశయంగా సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం సైతం ఉంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చదనేది తన ఆలోచన అన్నారు.రాష్ట్రంలోని స్థితిమంతులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ధనవంతులు కలిసి తమ గ్రామంలో పేద కుటుంబాలకు ఎలా ఉపయోగపడవచ్చో అనేదే పి4 విధానంలో కీలక సూత్రమన్నారు.స్థానిక అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం, సొంత గ్రామానికి మేలు చేయాలన్న స్ఫూర్తి రగిలించేందుకు ప్రభుత్వం వారధిలా పనిచేస్తోంది. అట్టడుగున ఉన్న ప్రజలకు సంపన్న కుటుంబాల సాయం అందించడమే లక్ష్యంగా పి4 కార్యక్రమం సాగుతోంది. లబ్ధి పొందేవారిని బంగారు కుటుంబంగా, సాయం చేసే వారిని మార్గదర్శిగా పిలిస్తున్నారు. పి4కి, ప్రభుత్వ పథకాల అమలుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాజధానిలో ఏ ప్రాజెక్టు ఆలస్యం కావడానికి వీల్లేదన్న ఉద్దేశంతో కొత్త ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఆ దిశలో అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.అమరావతిలో వివిధ నిర్మాణ పనులు సరిగా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలన్నారు. గడువులోగా నిర్మాణాలు పూర్తిచేసేలా నిర్దేశించాలని తెలిపారు. డిసెంబరు 2027 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ సర్వే 2.0 పూర్తి చేయనున్నట్లు తెలిపారు. భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే తరాలు రెవెన్యూ ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. శ్మశాన వాటికల నిర్మాణానికి రూ.137 కోట్ల విడుదలకు సిఎం ఆమోదం తెలిపారన్నారు. ప్రతీ పేదవాడికి నివాసయోగ్యమైన ఇళ్లు ఉండేలా చర్యలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అభివృద్ధి,సంక్షేమం అనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయి నుంచి అమలు చేస్తుందన్నారు.



ఆదివారం మొహరం సందర్భంగా హైదరాబాద్‌లో ముస్లిం సోదరుల 'మాతం' దృశ్యం

# బిసిడిలుగా 'నగరాలు'

>> యాలని జిఒ ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం విజయనగరం, శ్రీకాకుళం, విశాఖతో పాటు కృష్ణా జిల్లాలో మాత్రమే నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. మిగిలిన జిల్లాలో బిసిడి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే స్పందించి, రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవితను వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ పై అధికారులతో మాట్లాడతానన్నారు. జీవో ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలందరినీ బిసిడిలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ ప్రతినిధులు కుమార్ నాయుడు, నల్లాని గిరిధర్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునీటి ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలు

## సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా సాగుకు సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కోరారు. సిబా ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి. రాష్ట్రంలో సిబా ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి అని కేంద్ర వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ ఛౌహాన్ , కేంద్ర, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు వేర్వేరుగా లేఖలు రాశారు. చెన్నైలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఉంది. దేశంలోనే ఆక్వా సాగుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ఉన్నా, రాష్ట్రంలో పరిశోధన కేంద్రం లేదు. సాంకేతిక నిపుణులు లేరు. వ్యాధుల నిర్ధారణకు ఆధునిక వసతుల్లేవు. ఉప్పునీటి ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం లేకుండా పోయింది.ఈ నడులో తాజాగా ఆక్వా పరిశ్రమ వ్యాధుల బారినపడి ఎలా నష్టపోతోందో, ఇక్కడ పరిశోధన కేంద్రం లేని వైనంపై కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రానికి సీఎం లేఖలు రాశారు.వాటిలోని ప్రధానాంశాలుఇలా ఉన్నాయి. దేశ ఆక్వా ఉత్పత్తుల్లో వాటా 75% 2.30 లక్షల హెక్టార్లలో ఆక్వా సాగవుతోంది. రొయ్యల సాగుకు ఏపీ కేంద్రంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు స్థూలవిలువ జోడింపులో ఆక్వారంగం కీలకం. ఈ రంగంలో వేల మంది చిన్న, సన్నకారు రైతులు భాగస్వాములు. రొయ్యలకు వచ్చే వ్యాధులనివారణకు శాస్త్రీయ పరిష్కారాలు కనుగొనాలి. ఫీడ్ అభివృద్ధి , పర్యావరణ సుస్థిరత జన్యు ఆధారిత రొయ్య రకాల అభివృద్ధిపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో రొయ్యలకు వైట్‌స్పాట్ సిండ్రోమ్ వైరస్, ఈహెచ్‌పీ , వైట్ గట్ లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వీటివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో కేంద్రీయ మత్స్య పరిశోధన సంస్థలు ఏవీ లేవు అని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూర్ ఐకార్ గుర్తింపు ఉన్న నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. ఆ సంస్థ ప్రాంతీయ కార్యాలయం ఏపీలో ఏర్పాటుచేయాలి. అలా చేస్తే జన్యు ఆధారిత మత్స్య రకాలు అభివృద్ధి చేయడం వల్ల ఆర్థికంగా ఎంతో తోడ్పాటు లభిస్తుంది. ఈ కార్యాలయం ఏర్పాటుచేస్తే జన్యు స్వచ్ఛతను పర్యవేక్షించడంతోపాటు నాణ్యమైన బ్రూడ్‌స్టాక్ నిర్వహణ సాధ్యమవుతుంది అని సీఎం పేర్కొన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును 2006లో ఏర్పాటుచేసిన దేశంలోనే మత్స్య అభివృద్ధి కార్యకలాపాలకు అవకాశం కల్పించారు. ఈ బోర్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయినా ఆక్వా మత్స్య ఉత్పత్తులో ఆంధ్రప్రదేశ్‌దే కీలక వాటా. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉన్న మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలి అని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు రాసిన లేఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# ఎఐతో పటిష్టంగా 'స్మోస్'

## ఆరు నగరాల్లో దోమల నిఘా వ్యవస్థ పైలట్ ప్రాజెక్టు అమలు

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ కోసం డీప్ టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ దోమల నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది.కృత్రిమ మేధస్సు శక్తితో పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మోస్)ను రాష్ట్రంలోని ఆరు ప్రధాన మునిసిపల్ కార్పొరేషన్లలో 66 ప్రాంతాల్లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభించబడుతుంది.మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్‌లు ఓ సంయుక్త సమాచార పత్రంలో ఈ విషయం వెల్లడించారు.స్మోస్ ప్రధానంగా దోమల బెడదను అరికట్టడంద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందుకు సంబంధించి పురపాలక సిబ్బంది పని భారాన్ని తగ్గించడానికి,పట్టణ స్థానిక సంస్థల వ్యయాలను కూడా తగ్గించేందుకు దోహదపడుతుంది. డ్రోన్లు, సెన్సార్లు, హీట్ మ్యాప్స్,ట్రాప్స్ వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) సాధనాల సహాయంతో ఈ కార్యక్రమం మరింత సమర్థవంతంగా పర్యవేక్షించబడుతుంది.గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 16 ప్రాంతాల్లోను, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, విజయవాడలో 28, నెల్లూరులో 7, కర్నూలులో 6 ప్రాంతాల్లో ఈ పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభించ బడుతుంది.మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్ దీని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఇటీవల ఒక ప్రైవేట్ ఏజెన్సీ అభివృద్ధి చేసిన ఎఐ శక్తితో ఉన్న స్మోస్ గురించి అధ్యయనం చేశారు.పైలట్ ప్రాజెక్ట్ భాగంగా ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల్లో ప్రధానంగా దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎఐ శక్తితో కూడిన స్మార్ట్ దోమ సెన్సార్లు ఏర్పాటు చేయబడతాయి.ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతులు,వాటి లింగం, సాంద్రత, ఉష్ణోగ్రత మరియు తేమను గుర్తించగలవు. ప్రస్తుతం తక్కువ ప్రభావం చూపుతున్న బ్లైండ్ స్ప్రేయింగ్ ప్రక్రియకు బదులుగా దోమల సమర్థవంతమైన నియంత్రణ కోసం డేటా ఆధారిత విధానం అనుసరించబడుతుంది.

# సుపరిపాలన

>> గత ప్రభుత్వ హయాంలో బిసిలు పడరాని కష్టాలు పడ్డారని బాధపడ్డారు. బిసిలకు రావాల్సిన అన్ని వసతులను, సౌకర్యాలను, రిజర్వేషన్లు, రక్షణ, కులగణన, రుణ సదుపాయాలను సులభతరం చేసి బిసిలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు. ఐక్యమత్యంతో బిసిలు ఉండాలని పిలుపునిచ్చారు.

# అవినీతి చేపలు

>> బృందం ఈ నెల 4న కేసు నమోదు చేసుకుని ఎడిఇఎన్, అతని సహాయకుడు ట్రాక్‌మెన్‌లకు సదరు గుత్తేదారుడు రూ.34వేలు లంచాన్ని ఇస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులో తీసుకుని అరెస్టు చేసి ఉత్తరప్రదేశ్ లోని షజియాబాద్ సిబిఐ 1వ కోర్టు, సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి రెండు వారాల పాటు రిమాండ్‌కు ఆదేశించారు.

# భారత్ రికార్డు విక్టరీ

>> గర్జించింది. తొలి రెండురోజులు నాలుగోరోజు ఆధిపత్యం చెలాయించిన భారత్ ఆఖరి రోజు ఇంగ్లండ్‌ను ఓటమి రుచి చూపించింది. తొలి ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ (269) ద్విశతకంతో చెలరేగి భారీ స్కోర్ అందిస్తే సిరాజ్ ఆరు వికెట్లతో బెన్ స్టోక్స్ సేనను దెబ్బకొట్టాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లోనూ సారథి గిల్ సెంచరీతో విజృంభించగా 161), రవీంద్ర జడేజా(69), రిషభ్ పంత్ (65) బ్యాటింగ్ మెరుపులతో ఆతిథ్య జట్టుకు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిడియా. భారత్ నిర్దేశించిన కష్టసాధ్యమైన ఛేదనలో ఆకాశ్ దీప్, సిరాజ్ ధాటికి నాలుగో రోజు ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ 72కే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. వాన కారణంగా ఐదోరోజు ఆట ఆలస్యంగా ప్రారంభమైనా ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. ఓలీ పోప్(24)ను క్లీన్‌బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ (458) వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఊహకందని బంతితో హ్యారీ బ్రూక్(23)ను ఎల్బీగా వెనక్కిపంపి టీమిండియాను గెలుపు వాకిటనిలిపాడు. అయితే కెప్టెన్ బెన్ స్టోక్స్(35), జేమీ స్మిత్ (88)లు డిఫెన్స్ ఆడుతూ విసిగించారు. ఈ జోడీని విడదీసేందుకు గిల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరకు వాషింగ్టన్ సుందర్ బ్రేకిచ్చాడు. లంచ్‌కు ముందు ఓవర్లో స్టోక్స్ ఎల్బీగా ఔటయ్యాడు. భోజన విరామం తర్వాత కూడా స్మిత్ పట్టుదలగా ఆడాడు. క్రిస్ ఓక్స్(7)ను ప్రసిధ్ ఔట్ చేసి ఏడో వికెట్ అందించాడు. ఆకాశ్ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు బాదిన స్మిత్.. హ్యాట్రిక్ సిక్సర్ కొట్టే క్రమంలో డీప్ స్క్వేర్ లెగ్‌లో సుందర్ చేతికి చిక్కాడు. అయితే.. బ్రాండన్ కార్సే(38), షోయబ్ బషీర్(12)లు పెద్దషాట్లు ఆడడంతో చివరి రెండువికెట్లు తీసేందుకు శ్రమపడాల్సి వచ్చింది. చివరి వికెట్‌కూడా ఆకాశ్‌కే దక్కడంతో భారత్ 336 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# మార్చడం అవసరం

>> నుండి వచ్చిచేరుతున్న నీటి చేరికలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.క్రస్ట్‌గేటు ద్వారా నీటి లీకేజిపై ఎటువంటి అపాయం లేదని, రానున్న రోజుల్లో జలాశయంకు ఉన్న క్రస్ట్‌గేట్ల మార్పు జరిగితే బాగుటుందని తెలిపారు. జలాశయంపై ప్రభుత వ్యం చోరవచూపిస్తూ అవసరమైనంత మేరకు మరమత్తు పనులుకు సంబంధించి నిధులు కేటాయించి పనులను వేగవంతపరచాలని చెప్పారు. అదే విధంగా డ్యాంకు ముందు బాగాన ఉన్న ప్లంజుపూల్ గుంతపై ఇప్పటికే పలు అధ్యయనాలు జరిగాయి కాబట్టి దానికి సంబంధించి ప్రస్తుతానికి ఇబ్బంది ఏమి ఉండదని అన్నారు. జలాశయంకు చెప్పట్టాల్సిన మరమత్తు పనులు,భద్రతపై ఇంజనీర్లు,ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

>> భద్రత, ప్రపంచ సుపరిపాలన, సంస్కరణలు ప్రధానాంశాలుగా బ్రిక్స్ సదస్సును ఈ సారి నిర్వహిస్తున్నారు. అద్భుత భవిష్యత్తుకు కీలక పునాదులు, భద్రత, సుపరిపాలన, సుస్థిర శాంతిసౌభ్రాతృత్వమేనని మోడీ పునరుద్ఘాటించారు. ప్రపంచాన్ని ఇపుడు ఉగ్రవాదం సవాల్‌చేస్తోందని, మానవాళికి పెనుముప్పుగా మారిందన్నారు. భారత్‌లో ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడే ఇందుకు నిదర్శనమని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి యావత్తు మానవాళిని కలవరపరిచిందన్నారు. ఉగ్రవాదులపై ఆంక్షలు ప్రకటించడానికి వెనుకాడకూడదని, ఉగ్రసాయం అందిస్తున్న దేశాలనుసైతం ఆంక్షల చట్రంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బాధితులు, ఉగ్రవాదమద్దతుదారులను ఒకే త్రాసులో చూడకూడదని అన్నారు. తమ వ్యక్తిగత, రాజకీయ లబ్ధికోసం మౌనంగా అభిప్రాయం చెప్పి ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతివ్వడం ఎంతమాత్రం ఉపేక్షించే అంశం కాదన్నారు. అంతర్జాతీయ సుపరిపాలన సంస్కరణలు, సరిహద్దు ఉగ్రవాదం నిర్మూలన వంటి కీలక అంశాలతో నడిచింది. ప్రత్యేకించి ప్రపంచస్థాయి సంస్థల్లో గ్లోబల్‌సౌత్‌కు ప్రాతినిధ్యం పెరగాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

# బెజవాడ గుణదలలో భారీ చోరీ

>> శనివారం ఉదయం నిద్ర లేచి చూడగా అలమారా తెరిచి ఉండి,నగల బాక్సులు నేలపై పడి ఉన్నాయి. అందులో ఉండాల్సిన బంగారం కనిపించలేదు. బాత్‌రూంలోని కిటికీ అద్దాలు తొలగించి ఉండటంతో నగలు చోరీకి గురైనట్లు గుర్తించి గుణదల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు నేరం జరిగిన పద్ధతిని బట్టి అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పని అయి ఉంటుందని అనుమానించారు. విల్లాకు సమీపం లోని మరో విల్లాలో కిటికీ ఇనుప మెష్ విరగకొట్టి ఉండటాన్ని గమనించిన పోలీసులు ఆ ఇంటిలో చోరీ జరగ్గపోవడంతో అక్కడ కూడ నేరం చేసేందుకు ప్రయత్నించి ఉంటారని,కుదరక వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. స్థానికంగా ఉన్న సిసి కెమేరాలను పోలీసులు పరిశీలించారు. ముగ్గురు దుండగులు మంకీ క్యాప్‌లను ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంల సమయంలో బయటకు వెళ్లిపోయినట్లు సిసి కెమేరాల్లో రికార్డు అయ్యింది. ఈ తరహా నేరాలకు పాల్పడేది చెడ్డీ గ్యాంగ్ అని సిసిఎస్ పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక ప్రాంతానికి వచ్చిన వీరు వరుస నేరాలు చేసుకొని వెళ్ళిపోతారని పోలీసులు పేర్కొంటున్నారు.

# 'సుప్రీం' గీత దాటొద్దు

>> దర్శకాలు పట్టించుకో కుండా మేజిస్ట్రేట్‌లు నిందితులకు రిమాండ్ విధిస్తున్నట్లు కోర్టు దృష్టికి వచ్చిందని హైకోర్టు తెలి పింది. ప్రసంగం, రచన, కళాత్మక వ్యక్తీకరణకు సంబంధించి అందిన ఫిర్యాదులలో ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 173(3)కింద ప్రాథమిక విచారణ జరపాలని(3 నుంచి 7 ఏళ్లలోపు శిక్ష పడే కేసులు) పోలీసులకు స్పష్టం చేసింది. ప్రాథమిక విచారణకు ముందు సంబంధిత డిఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలని, 14 రోజుల్లో విచారణ ముగించాలని తీర్పులో పేర్కొంది. నిందితులు సదరు నేరాలను మళ్లీ మళ్లీ చేశారా?. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందా?. ఆధారాలను తారుమారు చేయగలరా?. కస్టోడియల్ విచారణ అవసరమా?. తదితర అంశాలపై మేజిస్ట్రేట్లు సంతృప్తి చెందిన తర్వాతే రిమాండ్ విధింపుపై నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. సర్క్యులర్‌లో సూచనలను మేజిస్ట్రేట్‌లు తప్పకుండా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే శాఖాపరమైన విచారణను ఎదుర్కోవడమే కాకుండా కోర్టు ధిక్కరణ కింద చర్యలకు బాధ్యులవుతారని స్పష్టం చేసింది.

సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యల కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని తేల్చిచెప్పింది. ఈ మేరకు రాష్ట్రంలోని మేజిస్ట్రేట్లకు హైకోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే శాఖాపరమైన విచారణ, కోర్టు ధిక్కారణ చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ మేరకు మేజిస్ట్రేట్‌లకు వివరాలు వెల్లడిస్తూ.. రిజిస్ట్రార్ జ్యుడీషియల్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ సర్క్యులర్ ప్రకారం మానవ హక్కుల పరిరక్షణతో పాటు ఆచరణలో పోలీసులు, న్యాయవ్యవస్థ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఏపీ హైకోర్టు వెల్లడించింది.

**హైకోర్టు ముఖ్య సూచనలు ఇలా ఉన్నాయి**

- 3 నుంచి 7 సంవత్సరాల శిక్ష ఉన్న కేసుల్లో, విచారణ అధికారి ముందుగా ప్రాథమిక విచారణ జరపాలి.
- ఈ కేసులవిచారణను 14 రోజుల లోపు పూర్తి చేయాల్సిందే!
- ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటే డిఎస్పీ స్థాయి అధికారి అనుమతి తప్పనిసరి.
- మేజిస్ట్రేట్లు ఈ ఆదేశాలను అతిక్రమిస్తే హైకోర్టు సీరియస్ గా పరిగణిస్తుంది,
- డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ కూడా ఎదురవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

# వారం - వర్జ్యం

తేది : 07-07-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి రా.11.08
అనూరాధ రా.1.10
వర్జ్యం ఉ.7.15-ఉ.8.59
దు.ము.12.39-1.31, ము.3.06-4.08
రాహుకాలం - ఉ.7.30-9.00

# వార్తాఫలం

**మేషం :** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**మిథునం:** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**మకరం:** జీవిత భాగస్వాం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రొట్టెల పండుగకు భక్తుల రద్దీ



రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

>> తీరిన వారు రొట్టెలను వదలడం, కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

**పటిష్ట బందోబస్తు**

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు.

**పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్**

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత తెలిపారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ**

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలు అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం**

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 30 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు.

**ప్రత్యేకంగా మీడియా పాయింట్**

రొట్టెల పండుగ కవరేజ్ నిమిత్తం దర్గాకు విచ్చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్‌ను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ కేంద్రం నుంచి తమ విధులు నిర్వహిస్తూ రొట్టెల పండుగ విశేషాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నారు. మీడియా వారికి ప్రత్యేకంగా అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించారు.

3r pge vja.qxd:7-7Pg3exHMNWJQE.qxd 01/01/01 9:54 AM Page 1



# సామాజిక న్యాయం కోసం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్: సిఎం చంద్రబాబు

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక న్యాయం కోరుతూ బడుగువర్గాల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన యోధుడు భాకత దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆయన సేవలు మరువలేని అపూర్వమైన వన్నారు. అసమానతులు లేని సమాజం కోసం, జీవితాంతం కృషి చేసిన మహనీయ నేత బాబు జగ్జీవన్ రామ్. మానవతావాది బాబూజీ వర్ధంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు. ఈ పోస్టులో ఆ దేశభక్తుని స్మృతికి నివాళులర్పిస్తున్నారు. జగజ్జీవన్ స్ఫూర్తిగా నేటి తరం జీవితంలో మంచి స్థితికి చేరుకుంటానకి శ్రమించాలన్నారు.

**జగజ్జీవన్‌రామ్ ఆదర్శనీయులు: మంత్రి నారా లోకేష్:** జగజ్జీవన్ బడుగు ,బలహీనవర్గాల సంక్షేమం కోసం అనితర సాధ్యమైన కృషి చేసారన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు. ఎక్స్‌వేదికగా చేసిన పోస్టులో జగజ్జీవన్ ఎందరికో స్ఫూర్తి అని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

## వైఎస్సార్సీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఆదివారం వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# కేన్సర్ నియంత్రణలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి: మంత్రి సవిత

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం క్రియాశీలకంగా చేపట్టిన కార్యచరణలో స్వచ్ఛంధ సంస్థలు భాగస్వాములు కావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత కోరారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆయన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్నవారికి పూర్తిస్థాయి వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వైద్య రంగానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా రూ. 20,000 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని హరితాంధ్ర గా మార్చేందుకు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారన్నారు.సేవా దృక్పథంతో గత 12 సంవత్సరాలుగా పేదలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్న రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఎంతో మందికి ఆదర్శనీయమన్నారు. పీబీ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డ్స్-2025 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మంత్రి సవిత, ప్రముఖ నటుడు సుమన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. గత 12 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించిన 82 మంది డాక్టర్స్ ను గౌరవించి సన్మానించటం మంచి పరిణామమన్నారు. రాష్ట్రంలో ఆర్గానిక్ ఫుడ్‌ను ప్రోత్సహించేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. రాయలసీమలో కూడా ఇలాంటి వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ వైద్య రంగంలో రూట్స్ ఫౌండేషన్ సేవలు అద్వితీయమన్నారు. నా వంతుగా ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఆర్థికంగా సాయం అందిస్తానన్నారు.క్యాన్సర్ తో బాధపడుతున్న 12 ఏళ్ల భక్త సింగ్ అనే బాలుడుకు రూట్స్ హెల్త్ ఫౌండేషన్ రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందించారు. వైద్య వృత్తిలో నిష్ణాతులైన డాక్టర్స్‌కు రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డు2025 ను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షులు ఏ. విద్యా సాగర్, హీరో సుమన్, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పోలవరపు విజయ భాస్కర్, డాక్టర్ రమణ మూర్తి, డాక్టర్ సమరం, డాక్టర్ ఎన్ మరళీకృష్ణ, సిద్దార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏవై రావు, ఫిలిమ్ ఛాంబర్ చైర్మన్ శ్రీనివాస రాజు, తదితరలు, వైద్య విద్యార్థులు, తదితరలు పాల్గొన్నారు.



కేన్సర్ సేవలపై రూట్స్ రూపొందించిన గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత,నటుడు సుమన్

## అరుదైన బోన్ కేన్సర్‌కు నియోడ్జువెంట్ రెజిమెన్ కీమోథెరపీ చికిత్స


**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారుల్లో వచ్చే ఎవింగ్స్ సర్కోమా అనే అరుదైన బోన్ క్యాన్సర్‌కు ఆధునీక సాంకేతిక,వైద్య నిపుణతతో 8ఏళ్ళ బాలునికి ప్రయోగాత్మక చికిత్స చేసినట్లు విజయవాడ మణిపాల్ హస్పిటల్ వైద్యులు తెలిపారు.ఇటువంటి క్యాన్సర్ సమస్యలు ఉన్న వారికి తమ ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యసేవల పరిధిలో అందిస్తామన్నారు. ఎనిమిదేళ్ల చిన్నారికి అకస్మాత్తుగా కాలి నొప్పితో బాధపడుతూ, సరిగ్గా నడవలేకపోవడంతో, ఎముకకు ఏదైనా చిన్న గాయం అయ్యిందేమోనని, తల్లిదండ్రులు తమ వద్దకు తీసుకు వచ్చారు. కొన్ని పరీక్షల తరువాత, ఎవింగ్స్ సర్కోమా అనే అరుదైన, చాలా ప్రమాదకరమైన ఎముక క్యాన్సర్ అని తేలింది.

ట్యూమర్ తొడ ఎముకని దాదాపు 23 సెంటీమీటర్ల మేర, అంటే రెండొంతుల ఎముకని చుట్టుముట్టింది. ఈ క్రమంలో చాలా ప్రభావవంతమైన కీమోథెరపీతో చికిత్సని మొదలుపెట్టామన్నారు. పీడియాట్రిక్ సర్కోమా మానేజ్ మెంట్ లో, ఇది చాలా కీలకమైనది. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణారెడ్డి బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ ఫిజీషియన్ డా. శ్రవణ్ కుమార్, పర్యవేక్షణలో, అత్యంత తీవ్రమైన నియోడ్జువెంట్ రెజిమెన్ కీమోథెరఫీ విజయవాడ, బెంగుళూరులకు చెందిన వైద్యులు నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## గోవిందునికి రెండు గరుడసేవలు
## 10న గురుపౌర్ణమి, 29న గరుడపంచమి

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి గరుడసేవ అత్యంత ప్రాధాన్యత ఉంది.గతంలో కొన్నేళ్ళక్రిందట వరకు ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల రోజుమాత్రం గరుడసేవ నిర్వహించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న విశేష స్పందనతో ప్రతినెలా పౌర్ణమిన గరుడసేవ జరుగుతుంది. ఈ నేపథ్యంలో జులైలో రెండు దఫాలు తిరుమలలో గరుడవాహనసేవ కన్నులపండువగా జరగనున్నాయి. ఈనెల 10వతేదీ గురువారం రోజు గురుపౌర్ణమి సందర్భంగా గరుడసేవ,ఆ తరువాత 29వతేదీ మంగళవారం గరుడపంచమిరోజు గరుడసేవ జరగడం ఆనవాయితీ. ఆయా రోజుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడవాహనసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది.





## తొలి ఏకాదశిన వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నాం

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణా యణం ఆరంభంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్ళే పవిత్రమైన తొలి ఏకాదశి ఘడియల సందర్భంగా ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషమని ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం ఆదాయపు పన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఘనాపాటి భట్, ఎంఎల్ఎ పరిటాల సునీత,శ్రీరామ్‌తో కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వీరంతా వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆణివార ఆస్థానానికి ఆలయం ముస్తాబు
## ఆలయం ప్రధాన ప్రహారీలపై రంగులు

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో 16వతేదీ సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం జరగనుంది. ఇందుకు ఆలయాన్ని ముందుగానే ముస్తాబుచేసే పనుల్లో భాగంగా ఆలయం ప్రధాన ప్రహారీగోడలపై చిన్నపాటి రంధ్రాలు, రాళ్ళమధ్య గ్యాప్‌లను ప్లాస్టర్ ఆఫ్ సిమెంట్‌తో ప్యాచ్‌పనులు చేస్తున్నారు. ఆదివారం కొందరు సిబ్బంది ఆలయానికి ముందు ప్రహారీగోడలను ధుమ్ముదులిపి, గోడల మధ్య రంధ్రాలను మరమ్మతులు చేశారు. ఆ తరువాత రంగులువేసి విద్యుద్దీపాలంకరణలు చేయనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా కలియుగవైకుంఠంగా అలంకరించడం జరుగుతుంది. ఆణివార ఆస్థానం ఎంతో ప్రాధాన్యత ఉండటంతో ఇప్పుడు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు.



## ఎండిన చెట్లకొమ్మలు తొలగింపు వేగవంతం



**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న వాతావరణ పరిస్థితులతో రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తిరుమలకొండపై ఎండిన చెట్లకొమ్మలను తొలగించే పనులు వేగంగా చేపడుతున్నారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ఈ కొమ్మలు తొలగింపు పనులను ఆదివారం పాపవినాశనం మార్గం, అన్నదానం భవనం ప్రాంతం,మేదర మిట్టప్రాంతాల్లో నిరంతరాయంగా చేపట్టారు. ప్రతి ఏడాది మే,జూన్,జూలై నెలల్లో భారీ గాలులు, వర్షాలు తాకిడి ఉంటుంది. ఈ సమయంలో కొండపై విస్తరించిన భారీ వృక్షాలు,చెట్లు కొమ్మలు చాలావరకు ఎండిపోయి విరిగిపడుతుంటాయి. రానున్నరోజుల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. కొండపై ఎండిన చెట్లకొమ్మలు గాలికి, వర్షానికి విరిగి పడి ప్రమాదాలు, వాహనాలు దెబ్బతినడం జరిగిపోతుంది. ఈ ఏడాది ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ముందుగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, టిటిడి డిఎఫ్ఒ పవన్‌కుమార్‌నాయుడు వర్షాకాలానికి ముందుగానే ఎండిన ,భారీ వృక్షాలను తొలగించే పనులు వేగవంతం చేయిస్తున్నారు. ఎంబిసి, టిబిసి, ఏటిసి, జిఎన్‌సి, లేపాక్షి, పాపవినాశనం మార్గం, రాంభగీచా అతిథిగృహాల ప్రాంతం, నారాయణగిరి షెడ్లు ప్రాంతాల్లో ఎండిన చెట్ల కొమ్మలు వర్షాలకు విరిగిపడితే ప్రమాదాలు జరిగే సూచనలు లేకపోలేదు. ఎండిన కొమ్మలను అటవీశాఖ సిబ్బంది తొలగించే పనులు చేస్తున్నారు.

## భద్రతే లక్ష్యంగా పోలీసుల వరుస తనిఖీలు

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపు ణ్యక్షేత్రంపై మరింత ప్రశాంతవాతావరణం నెలకొల్పేందుకు, నేరాల నియంత్రణ, అనధికార వ్యక్తుల గుర్తింపులో భాగంగా పోలీసులు వరుస తనిఖీలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం కూడా తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌తోబాటు హెచ్‌టి కాంప్లెక్స్, పాపవినాశనం ప్రాంతాల్లో తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, బాంబుడిస్పోజల్‌టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, దుకాణాల సిబ్బంది వివరాలను రాబట్టారు. భద్రతకు సంబంధించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు పై అవగాహన కల్పించారు. తిరుమలలో ఇప్పటికే భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు ఆదే శాలతో తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజ యకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది దుకాణాదారులను, సిబ్బందిని, 40మంది అనధికారికంగా లైసెన్స్‌లేకుండా అంగళ్ళు పెట్టుకున్నవాళ్ళను గుర్తించారు.

**ఋణాల రికవరీ ట్రిబ్యునల్-II ఎదుట**
**హైదరాబాద్**
**1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్**

**కేస్ నం.O.A.437/2025**
**పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు**

**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి శాఖ,**
ఆంధ్రప్రదేశ్, దాని బ్రాంచ్ మేనేజర్‌చే ప్రాతినిధ్యం ...దరఖాస్తుదారుడు
**Vs**
**M/s. శ్రీ ఆంధ్రా సర్జికల్ మరియు కెమికల్స్ & ఇతరులు**
దాని యజమానిచే ప్రాతినిధ్యం ... ప్రతివాదులు
To
D11 శ్రీ ఎస్.భాస్కర్ సీతారామాంజనేయులు, S/o. S.సుబ్రమణేశ్వరరావు, 43-3-2/18, బ్లాక్ నం.1, ఫ్లాట్ నం.401, 4వ అంతస్తు, సత్యనారాయణ టవర్స్, రామకృష్ణాపురం, విజయవాడ-520003, ఆంధ్రప్రదేశ్. ... ప్రతివాదులు

**సమన్లు**

ఇది ఇలా ఉండగా, గౌరవనీయ రిజిస్ట్రార్ ఎదుట **O.A.No.437/2025** లిస్టెడ్ అయింది. ఇది ఇలా ఉండగా **రూ. 3,59,77,247/-** ఋణం యొక్క రికవరీ కొరకు మీకు విరుద్ధంగా ఫైల్డ్ అయిన (OA) చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పై సమన్లు/నోటీస్ జారీ చేయటానికి ఈ గౌరవనీయ ట్రిబ్యునల్ సంతృప్తితో ఆమోదించింది.
చట్టం యొక్క సెక్షన్ 19 యొక్క సబ్-సెక్షన్ (4)తో అనుసరించి, ప్రతివాదులు ఈ క్రింది విధంగా:
(i) సమన్ల యొక్క సర్వీస్ యొక్క 30 రోజులలోపుగా అర్థించబడిన రిలీఫ్ ఎందుకు గ్రాంట్ చేయకూడదో షోకాజ్‌కు.
(ii) ఒరిజినల్ దరఖాస్తు యొక్క 3ఎ క్రమ సంఖ్య క్రింద దరఖాస్తుదారునిచే ప్రత్యేకంగా వివరించబడిన ఆస్తులు మరియు అస్సెట్స్ అంతకంటే ఇతర ఆస్తులు లేదా అసెట్స్ యొక్క వివరాలు వెల్లడి చేయడానికి.
(iii) ఆస్తుల యొక్క జప్తుకు దరఖాస్తు యొక్క పరిష్కారం మరియు హియరింగ్ పెండింగ్, ఒరిజినల్ దరఖాస్తు యొక్క 3ఎ క్రమ సంఖ్య క్రింద వెల్లడైన ఆస్తులు మరియు ఇతర అసెట్స్ అటువంటివి లేదా సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయం లేదా వ్యవహరించడం నుండి మిమ్మల్ని అదుపు చేయడం.
(iv) ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఒరిజినల్ దరఖాస్తు యొక్క 3ఎ క్రమ సంఖ్య క్రింద వెల్లడైన లేదా ప్రత్యేకంగా వివరించబడిన ఆస్తులు మరియు ఇతర అసెట్స్ లేదా/మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ సృష్టించబడినదీ ఏదైతే పై ఆస్తులు ఏవైనా సాధారణ సంబంధిత అతని వ్యాపారంలో తప్ప, ఇతరత్రా, లేదా లీజ్, విక్రయం ద్వారా గానీ బదిలీ మీరు చేయకూడదు.
(v) అటువంటి ఆస్తులపై సెక్యూరిటీ ఇంట్రస్ట్ కలిగివున్న ఆర్థిక సంస్థలు లేదా బ్యాంక్‌తో నిర్వహించబడే ఖాతాలో అటువంటి అమ్మకానికి సంబంధించిన ప్రొసీడ్స్ డిపాజిట్ మరియు సాధారణ వ్యాపారంలో ఇతర అసెట్స్ మరియు ఆస్తులు లేదా సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయం వలన రాబట్టిన అమ్మక సంబంధిత అకౌంట్‌కు మీరు బాధ్యత వహించవలసివుంటుంది.
మీరు రాతపూర్వక స్టేట్‌మెంట్ కూడా ఫైల్ చేయవలసినదిగాను దరఖాస్తుదారునికి దాని ఒక కాపీ సమకూర్చవలసినదిగాను మరియు **11.08.2025న ఉ.10.30గం.** హైదరాబాద్ వద్ద ఋణాల రికవరీ ట్రిబ్యునల్ రిజిస్ట్రార్ వారి ఎదుట హాజరుకావలసినదిగా ఆదేశించడమైనది. మీరు విఫలమైతే మీ గైర్హాజరులోనే దరఖాస్తు హియరింగ్ నిర్వర్తించి మరియు నిర్ణయం తీసుకోబడుతుందని తెలియచేయడమైనది.
ఈ **02.07.2025** తేదీన ఈ ట్రిబ్యునల్ యొక్క సీల్ మరియు నా స్వహస్తం క్రింద ఇవ్వబడినది.
రిజిస్ట్రార్,
ఋణాల రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్.

# బిసి రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తాం
## రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న చందుజనార్ధన్

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త :** కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బిసి రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. కాపులెదుర్కొంటున్న సమ్యలపై కార్యాచరణ కోసం ఆదివారం విజయవాడలో సీనియర్ నేతలు, పలు సంఘాల నేతలు, రాధారంగా మిత్ర మండలి ముఖ్య నేతలు, ఉద్యమ జెఎసి నేతల సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు వర్గాలపై దాడులు అరికట్టాలని, కృష్ణాజిల్లాకు వంగవీటి మోహనరంగా పేరుపెట్టాలని, కాపు కార్పొరేషన్‌కు రు.3వేలకోటు ప్రతిఏడాది మంజూరు చేయాలని, హామీ మేరకు రెండెకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం కాపులకు ధామాషా ప్రకారం రాజకీయ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవెన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ ఇవ్వాలని, ఉద్యోగుల అణచివేతపై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన 7 ముంపు మండలాల్లోని మున్నూరు కాపు కుటుంబసభ్యుల సమస్యలను పరిష్కరించాలని, బిసి రిజర్వేషన కోసం న్యాయపరమైన సమీక్ష కోసం సీనియర్ న్యాయవాదులతో సబ్‌కమిటీ వేసి వారి ఆలోచనలతో జెఎసి కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో జెఎసి నేతలు ముత్యాల రామదాసు, ఆకుల శ్రీనివాస్, నీలిబండ్ల రాజు, కోటా శ్రీనివాస్, ఒతుకోలు మార క్ండేయులు, రాధా రంగా మిత్రమండలి సుంకర సాంబశివ రావు, ఎం నాగేశ్వరరావు, గంటా సాయి, కాపునాడు నేత గాళ్ళ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్‌గజల్ శ్రీనివాస్ ఆలపించిన 'ఇందువాగ నీ ఇరుందాల్ 'హిందూ చైతన్య తమిళ గీతాన్ని విడుదల చేస్తున్న నాగాలాండ్ గవర్నర్ ఎల్.జి. గణేషన్

## హిందూ నేషన్ హుడ్ గ్రంథావిష్కరణ

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని నాగాలాండ్ గవర్నర్ ఎల్.జి. గణేషన్ అన్నారు.విజిల్ సంస్థ, చెన్నై మద్రాస్ సంస్కృత కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గ్రంథావిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు,స్వర్గీయ డా. కలికివాయి మహంకాళి రావు రాసిన హిందూ నేషన్ హుడ్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. హిందూ మున్ననీ, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త రూపొందించిన డా. గజల్ శ్రీనివాస్ తమిళంలో ఆలపించిన ఇందువాగ నీ ఇరుందాల్ హిందూ చైతన్య గీతాన్ని గవర్నర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని సభలో ఆయన అన్నారు. హిందుస్థాన్ యథాతథ చరిత్ర ను ఈ నాటి తరం వారికి అందజేయాలని, ఆ ప్రయత్నం చేసిన డా. కె. ఎమ్.రావు మనకు స్ఫూర్తి దాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో .తమిళ్ నాడు పూర్వ మంత్రి హెచ్ వి.హాండే, ప్రముఖ నర్తకి పద్మశ్రీ పద్మా సుబ్రహ్మణ్యం,జయంతి నటరాజన్, గ్రంథ రచయిత శబరీష్ , సుజాతా మహంకాళి రావు, హిందూ మున్ననీ చెన్నై అధ్యక్షులు ఎలాన్ గోవన్ పాల్గొన్నారు.

# ఎస్‌బిఐతో ఆర్థిక శాఖ ఒప్పందం


**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌జీఎస్‌పీకింద ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎస్‌బీఐతో ఆర్థిక శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ఆ బ్యాంకులో జీతాల ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సౌకర్యాను పేర్కొంటూ ఆర్థిక శాఖ సర్క్యులర్ జారీ చేసింది. ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందినా, శాశ్వత అంగవైకల్యం ఏర్పడినా రూ.కోటి వరకు పాక్షికంగా వైకల్యం ఏర్పడితే రూ.80 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గ్రూపుటర్మ్ జీవిత బీమా రూ.10లక్షలు ఉంటుంది. ఈ సదుపాయలు లభించేందుకు నెల వారీ జీతాల ఆధారంగా ఖాతాలను రోడియం, ప్లాటినం,డైమండ్, గోల్డ్ , సిల్వర్‌లుగా విభజించింది.లాకర్ ఛార్జీల్లో రోడియం, ప్లాడినం డైమండ్ వారికి 50 శాతం రాయితీ మిగితా వారికి ఉచితంగా అందిస్తుంది. ప్రతి నెలా 25 పేజీల చెక్‌బుక్‌ను ఉచితంగా ఇస్తుంది. ఖాతాల్లో కనీస నిల్వ నిర్వహించాల్సిన అవసరం లేదు. ఇందుకోసం ఉద్యోగులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

## ఫిర్యాదుదారులు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి

**విజయవాడ, జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నదాతా సుఖీభవ పోర్టల్‌లో ప్రవేశపెట్టిన ఫిర్యాదుల మాడ్యూల్‌పై వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు కీలక ఆదేశాలు జారీ చేసారు.జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులనుంచి రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకుల వరకు పూర్తి స్థాయి అవగాహనతో ఉండాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సంయుక్త కలెక్టర్లతో కలిసి తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.జూన్ 30 తర్వాత వెబ్‌ల్యాండ్‌లో నమోదైన రైతు భూమి ఖాతాలకు కూడా ఈ పథకానికి అర్హత కల్పించిన సంగతిని గుర్తించి తదనుగుణంగా రైతులకు సమాచారం ఇవ్వాలి అని మొదటి దశ పరిశీలన, రెండో దశ ధ్రువీకరణలో అనర్హత పొందిన రైతుల రికార్డులను ఫిర్యాదుల మాడ్యూల్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదిదారు మొదట రైతు సేవాకేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఈనెల 10 లోపు ఫిర్యాదుల స్వీకరణ ముగించాలని సూచించారు.

# పవన్ తిక్కకు బాటా లెక్కలిస్తున్న చంద్రబాబు
## మాజీ మంత్రి రోజా

**పుత్తూరు రూరల్, జూలై 6 ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ సినిమాల్లో తనకు కొంచెం తిక్కుంది దానికి ఓ లెక్కుంది అంటారని వాస్తవానికి పవన్ తిక్కకు చంద్రబాబు వద్దే లెక్కుందని మాజీ మంత్రి రోజా అన్నారు. ఆదివారం తన నివాస కార్యాలయం వద్ద నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు చెప్పే కళ ఉందన్నారు. దీంతో పాటు నిజం చెబితే తల పగిలే శాపం ఉందన్నారు. అందుకే ఆయన అబద్ధాలు మాత్రమే చెబెతారంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏమి జరుగుతున్నా పవన్ నోరు మెదపరని ఆయనకు చంద్రబాబు చూపే గ్రాఫిక్స్ తప్ప ఏదీ కనబడదన్నారు. తిరుమలలో దేవుడితో సమానమైన గోవుని కాపాడుకోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, శ్రీ కూర్మంలో తాబేళ్ల సనాతన యోధుడు పిఠాపురం పీఠాధిపతి పవన్ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఆయన తమిళనాడుకి వెళ్లితే నేను అక్కడఏ పుట్టానంటాడని, గుంటూరుకు వెళ్లితే నేను అక్కడే పుట్టానంటాడు, పిఠాపురం వెళ్లితే ఇక్కడే పుట్టానంటున్నాడని దీంతో ఆయన ఎక్కడ పుట్టాడో ప్రజలకే తికమకగా ఉందన్నారు. అందరూ వీకెండ్‌కు వెకేషన్‌కు వెళ్తారని పవన్ వీకెండ్ మాత్రమే రాష్ట్రానికి వస్తారన్నారు. ఎవరు రాష్ట్రానికి మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు.



మేనిఫెస్టో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రోజా

హామీలు నెరవేర్చేశానని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి జగన్ చేసిన సంక్షేమం కన్నా ఎక్కువ చేస్తాం అంటూ ఎన్నికల సభల్లో గంభీరంగా చెప్పి నేడు ధీన స్వరంతో పథకాల అమలు తలుచుకుంటే భయమేస్తుందంటున్నారని ఆయన నటకు ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చున్నారు. ఆర్టిస్టులుగా మమ్మల్ని మించిపోయే నటన ఆయన ప్రదర్శిస్తున్నారన్నారు. ఆయనకు

# దాత విరాళాల సైకిళ్లు గోడౌన్‌లో!
## మూడునెలలుగా టిటిడి రికార్డుల్లోనే

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి దాత మూడునెలల క్రిందట విరాళంగా ఇచ్చిన వంద సైకిళ్ళు టిటిడి గోడౌన్‌లోనే మూలుగుతున్నాయి. ఈ సైకిళ్ళను వినియోగించుకోవడంపై ఏ విభాగం సిబ్బంది కూడా పెద్దగా సుముఖత చూపడంలేదు. వంద సైకిళ్ళు ఇప్పుడు ఏం చేయాలనే విషయంపై టిటిడి అధికారులు సమాలోచనలో ఉన్నారు. ఇప్పటివరకు టిటిడికి సైకిళ్ళు విరాళంగా ఇచ్చిన దాతలు పెద్దగా లేరనేది తెలుస్తోంది. అలాంటిది ఓ దాత ఇచ్చిన ఈసైకిళ్ళను ఎలా ఎవరు వినియోగించుకోలేక అలానే గోడౌన్‌లో ఉంచారు. ప్రపంచవ్యాప్తంగా తిరుమల శ్రీవారికి కోటీశ్వరులు, లక్షాధికారులు, పారిశ్రామికవేత్తలైన భక్తులు భారీగా ఉన్నారు. గత కొంతకాలంగా దాతలు పలు రకాలుగా తమకు తోచిన విధంగా నగదు రూపంలో, వస్తువుల రూపంలో, వాహనాలు విరాళాలిస్తుంటారు. అయితే వీటన్నిటికీ భిన్నంగా ఈఏడాది ఏప్రిల్ 10వతేదీ తమిళనాడు చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ యజమాని టిఐ సైకిళ్ళు ఆఫ్ ఇండియా సంస్థ వంద సైకిళ్ళను టిటిడికి తిరుమలలో విరాళంగా అందజేసింది.విరాళాల రూపంలో దాత ఇచ్చిన సైకిళ్ళకు ఆ రోజు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి టిటిడి అధికారులు స్వీకరించారు. అంతే ఈ సైకిళ్ళలో 10 బ్యాటరీతో నడిచే సైకిళ్ళు, మిగిలిన 90 సాధారణ సైకిళ్ళు ఉన్నాయి. రవాణాశాఖ ఈ సైకిళ్ళను స్వీకరించి మూడునెలలుగా అలాగే గోడౌన్‌లో పెట్టేశారు. బ్యాటరీతో నడిచే సైకిళ్ళలో నాలుగువరకు వినియోగించుకుంటున్నారు.మిగిలినవన్నీ అలాగే వృధాగా ఉన్నాయి. అయితే మూడునె లలుగా గోడౌన్‌లో ఉన్న విరాళాల రూపంలో అందజేసిన సైకిళ్ళను ఏలా వినియోగించుకో నున్నారనేది చూడాల్సిందే.



వార్త

మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి, అవి జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# పెరుగుతున్న పేదరికం!


ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని, అందుకోసమే పేదల అభ్యున్నతికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నామని పాలకులు పదేపదే చెప్తుంటారు. కానీ ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతుంటే పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారత దేశానికి సంబంధించి కూడా మొత్తం సంపద యాభై, అరవై మంది గుప్పెట్లో చిక్కుకుపోయిందని ఎంతోకాలంగా అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. దేశ జనాభాలో డెబ్బైశాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంతకుమించి సంపద చిక్కుకుపోయిందని గతంలో కూడా ఎన్నో నివేదికలు వెల్లడించాయి. యేడాది యేడాదికి లక్ష్మీపుత్రుల ఆదాయం పెరుగుతుంటే నిరుపేదల ఆదాయం తగ్గిపోతున్నది. చివరకు కరోనా సమయంలో కూడా కొందరు లక్ష్మీపుత్రుల సంపదఊహించని రీతిలో పెరిగితే నిరుపేదల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మూడు పూటల తిండి సంగతి దేవుడెరుగు ఒక్క పూటకు కూడా నోచుకోని నిర్భాగ్యులెందరో ఉన్నారు. ఇండోనేషియా, చైనా, లావోస్, తదితర దేశాలు పది శాతం ధనికుల సంపద ఇరవైయేళ్లలో పదిహేనుశాతం పెరిగితే అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగునున్న పదిశాతం ప్రజల సంపాదన పదిహేను శాతం మించి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలోనే ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష నేటికీ కొనసాగుతూనే ఉన్నది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలి మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపుల్లో వివక్ష భారత్‌లోనే ఎక్కువగా ఉన్నట్లు ఎన్నో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోనే కాటన్, స్పిన్నింగ్ మిల్లులకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయి. కానీ ఈ మిల్లుల్లో బాలికలతో తక్కువ వేతనంతో పనిచేయిస్తున్నారు.ఏదిఏమైనా భారత దేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. మరొకపక్క మనిషి ఆకలితో అలమటించే పరిస్థితులను రూపుమాపే లక్ష్యాన్ని 2030 నాటికి చేరుకోవాలనే ఐక్యరాజ్యసమితి లక్ష్యం నెరవేరే పరిస్థితులు కనుచూపు మేరలో కన్పించడం లేదు. మరొకపక్క యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. 2021లో ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్ల మందికిపైగా ఆకలి సమస్య ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యను ప్రపంచం నుంచి తరిమివేయాలని 2015లోనే ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కానీ అప్పటి నుంచి ఆకలితో అలమటించే వారిసంఖ్య పెరుగుతూ కరోనా తర్వాత ఏకంగా ఒకేసారి పదిహేను కోట్ల మంది అదనంగా వచ్చిచేరారు. దీంతోపాటు ప్రపంచంలోదాదాపు రెండువందల ముప్పైకోట్ల మంది ఏదో రకమైన ఆహార భద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భరించే స్థితిలో లేనివారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఇటీవల ప్రపంచంలో ఫుడ్ సెక్యూరిటీ న్యూట్రిషన్-2022 నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిది శాతం మంది పోషకాహార లోపానికి గురవుతారని 2015లో ఉన్న స్థాయికి మళ్లీ చేరుకుంటారని ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే కాదు భారత్‌లోనూ ఈ సమస్య తీవ్రంగానే ఉన్నట్లు ఆ నివేదిక వెల్లడించింది. ఇక దక్షిణాసియా కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. పేదలు అధికంగా ప్రస్తుతం దక్షిణాసియా, సబ్‌సహారాఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోలిస్తే ఆ దేశాల్లోజనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి పేదరికంపై ఏనాటి నుంచో పోరాటం చేస్తున్నారు. లక్షలాదికోట్లరూపాయలు పెద్దఎత్తున వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృత్తి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలేకుండా చేయాలనేలక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో దాదాపు డెబ్బై, ఎనభై కోట్ల మందికిపైగా ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ చేస్తున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండడం లేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించని రీతిలో నిరుపేద కుటుంబాలు పెరిగిపోతున్నాయి. దేశంలో ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలువెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే అదే భ్రమే అవుతుంది. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తేనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

అలవాట్లు అబ్బడం మన చేతిలోనే ఉంది. ఎలాంటి అలవాట్లు ఏర్పర్చుకొంటే అలా తయారవుతాము.



నెహ్రూ

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

# ప్రజావాక్కు

## గ్రామీణ రహదారులకి మోక్షం ఎప్పుడో?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాహదారులను పట్టించుకోకపోవడంతో పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండల పరిధిలోనిఊరదాళ్ళపాలెం గ్రామ ప్రధానరహదారి మీదుగా డి.కుమదవల్లి, కోమర్రు, వరిఘేడు, దువ్వ రహదారులు అధ్వాన్నంగా మారడంతోఏళ్ల తరబడి గుంతలు, తేలాడిన కంకరపై వాహనదారులు ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ రహదారిపై ప్రయాణం అంటే ఒక సాహసమే. అధికారులు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కనీసం మరమ్మతులు చేపట్టడం లేదని గ్రామ ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. అటు రైతులు తమ ఎరువులను, పంట ఉత్పత్తులను తరలించడానికి ఈ రహదారే ప్రధాన మార్గం. మరో పక్క ప్రభుత్వాలు గ్రామీణ రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు గ్రాంటులు రిలీజ్ అయ్యాయి అని చెబుతున్నా ఆచరణకు నోచు కోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, ప.గో జిల్లా

## ఆప్షనల్ హాలిడేస్ మీద ఆంక్షలు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆప్షనల్ హాలిడేస్ 5 రోజులు అనేవి పాఠశాల మొత్తానికి ఇచ్చుకొనేవిధంగా గతంలోఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఈసంవత్సరం నుండి ఆప్షనల్ హాలిడేస్‌ని వ్యక్తిగతంగా యాభై శాతం ఉపాధ్యాయ సిబ్బందిమాత్రమే వాడుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆప్షనల్ హాలిడేస్ వినియోగించుకోవడం వీలుకావడం లేదు. కావున ఆప్షనల్ హాలిడేను ఎక్కువ మంది ఉపాధ్యాయులు వినియోగించుకోలేకపోతున్నారు.కాబట్టిప్రభుత్వం పునరాలోచనచేసి గతంలోలాగా పాఠశాలమొత్తం వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

స్కూళ్లు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కవిద్యార్థి కూడా కొత్త విద్యాసంవత్సరంలో వేళుతున్నారు.కనుకఒక మొక్కనాటినట్లయితే వాళ్ల విద్యా సంస్థలతో పాటు ఆ మొక్క కూడా పెరుగుతుంది. విద్యార్థి కూడా తాపత్రయపడి ఆ మొక్కను పెంచుతాడు.

- కె.రాఘవేంద్ర బాబు, ఆంధ్రప్రదేశ్

## కార్పొరేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షే

రాష్ట్రాలలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో అంతకంటే ఎక్కువ చిన్న పెద్దా ఆసుపత్రుల సంఖ్య ఉంది. కార్పొరేట్ హాస్పటల్స్ అన్నీ ప్రతీరోజు రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. ప్రతీ చిన్న నలతకు సవాలక్ష పరీక్షలు చేయించకు రమ్మని డాక్టర్లు రాస్తున్నారు. ఈపరీక్షలు, డాక్టర్ల, ఫీజులు అన్నీకలపి వేలు లక్షల్లో బిల్లులు చెల్లించవలసి వస్తోంది. డాక్టర్లు ఎంత బిజీగా ఉన్నారంటే పేషెంట్లతో ఓపిగ్గా మాట్లాడరు. రోగుల బాధలు పూర్తిగావినరు. ఈమధ్య హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో కేవలం అర నిముషం లోపలే మందుల చీటీ రాసిచ్చి పంపేసారు. అందరూ అలా ఉంటారనికాదు. ఏమయినా కార్పొరెట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షే. ప్రభుత్వ ఆసుపత్రులలో అయితేఅక్కడక్కడా చేయి తడిపితేకాని పనులు జరుగవు. వృద్ధులకు కేంద్రం ఆయుష్మాన్ భారత్ ఏడాది క్రితం ప్రవేశపెట్టినా ఇంతవరకు తెలంగాణా లో జారీ కావట్లేదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## యువతను ఆకర్షిస్తున్న డిజిటల్

ఆధునిక డిజిటల్ విప్లవంతో ప్రపంచం మన చేతిలోకి వచ్చింది. సమాచార మార్పిడిలో వేగం పెరిగింది. కానీ ఇదే డిజిటల్ ప్రపంచం నేటియువతను, చిన్నారులను ప్రమాదకరమైన మార్గాలవైపు నడిపిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియా, ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లలోఅశ్లీలకంటెంట్ విపరీతంగా పెరిగిపోతుండటం ఆందోళనకరం. పబ్లిక్ డొమైన్‌లో సులభంగా లభించే పోర్న్ వీడియోలు, అసభ్య షార్ట్ క్లిప్స్, ఛాట్ గ్రూపులు యువత మనస్తత్వాన్ని వికృతంగా మార్చుతున్నాయి. టీనేజర్ వయసులోనే లైంగిక ఆలోచనలు పెరగడం, అమ్మాయిలను వస్తువుల్లా చూడడం వంటిపరిణామాలు ఆవిష్కృతమవుతున్నాయి. చిన్నారులు కూడా మొబైల్ ద్వారా ఈ విషపూరిత కంటెంట్‌కు చేరువ అవుతుండటం మరింత భయంకరం. ఇది దేశ భవిష్యత్తుకు ముప్పుగా మారుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదా కల్పించారు. డాక్టరేట్ పట్టభద్రులైన గురుకుల లెక్చరర్ కు గెజిటెడ్ హోదా కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల చిచ్చు

**రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి. అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్ప రం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.**

రామ కిష్టయ్య సంగన భట్ల

రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. రాష్ట్రవిభజన తర్వాత గోదావరి- కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారి తీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఏపీ వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యరేడు, గాలేరు నాగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతుల లేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది. ఇక బనకచర్ల లిఫ్ట్ కూడా అదే కోవలోనిదే. గోదావరిలోని మించి సముద్రంలోకి పోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరివాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది. ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఇప్పటికే సాగులో ఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణ పరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ నుంచి టెక్నికల్ క్లియరెన్స్, కేంద్ర పర్యావరణ శాఖ నుంచి పర్యావరణ అనుమతులు, కేంద్ర జల కమిషన్,గోదావరి నది నిర్వహణ మండలి, రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్ నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఏపీ ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏక పక్ష చర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది - ఇది చట్ట ఉల్లంఘన. 2014లో అమలులోకివచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంప్రకారం, రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతో పాటు ఏపెక్స్



కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది-ఈ లింక్‌ప్రాజెక్టు వల్ల గోదావరిలోని ప్రవాహం తగ్గి తెలంగాణలోనిములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బ్యాక్వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది - కృష్ణా జలాలపై ఇప్పటికే అన్యాయం జరుగుతుంటే,మరింత నీటిని డైవర్ట్ చేయడం అన్యాయమని తెలంగాణ అభిప్రాయం. నాలుగవది - కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోవడం వల్లే ఏపీకి కొంత ధైర్యం వచ్చినట్టు తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ మంత్రులు ఈఅంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఇది తెలంగాణ రైతుల హక్కులపై దాడిగా పేర్కొంటూ కేంద్రాన్ని పలుమార్లు అప్రమత్తం చేశారు. ఇక్కడ గణాంకాలు ఆసక్తికరంగా ఉన్నాయి. గోదావరిలో ప్రతి ఏడాది సుమారు 3,000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుంది. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టు ద్వారా దాదాపు 200 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి రాయలసీమకు తరలించాలన్నదే ప్రధాన ఉద్దేశం. దీనిని 'పొయ్యే నీటిని వినియోగించుకుంటున్నాం' అనే పేరుతో సమర్థించుకుంటున్నారు. కానీ ఇందులోను ఓ వ్యాజ్యం ఉంది. 1980లో ఏర్పడిన గోదావరి జలాల తత్వ విచారణ కమిటీ తీర్పుల ప్రకారం, ఏ ఒక్క రాష్ట్రం కూడా ఇతర రాష్ట్ర అంగీకారం లేకుండా గోదావరి నీటిని వేరే బేసిన్‌కు తరలించ లేదు. ఇది న్యాయపరంగా మాత్రమే కాదు, సాంకేతికంగా, పర్యావరణ పరంగా కూడా తీవ్ర పరిణామాలను కలిగించే అంశం. ఎత్తిపోతల ద్వారా 250 మీటర్ల ఎత్తువరకు నీటిని తరలించాలి. ఇందుకోసం విద్యుత్ వినియోగం, పారిశ్రామిక నిర్మాణం, బ్యాక్వాటర్ ప్రభావం వంటి అంశాలు వివరంగా పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు కీలక నివేదికలు అందుబాటులో లేవు. ఇక కేంద్రం పాత్ర విషయానికి వస్తే, అది ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా రెండు రాష్ట్రాలకు మధ్య వివాదాన్ని పెంపొందించేలా వ్యవహరిస్తోంది. రెండు రాష్ట్రాలు ఒకే నదిని పంచుకుంటున్నప్పుడు కేంద్రం నిష్పక్షపాత ధోరణితో మెలగాల్సిన, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు రాజకీయ పక్షపాతం, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతున్నట్టు అనిపిస్తోంది. సంపూర్ణంగా చూస్తే బనకచర్ల ప్రాజెక్టు అవసరం కలిగిన ప్రాంతానికి నీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రారంభమైనా, పారదర్శకత, చట్టపరమైన ప్రక్రియలు, పర్యావరణ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు వ్యతిరేకతకు గురవుతోంది. ఒక రాష్ట్రం నీటి ప్రాజెక్టును కొత్తగా ప్రారంభించడమంటే అది పరస్పర అపనమ్మకానికి, నదీ జలాల పంచాయితీకి, అవకాశం లేకుండా ఉండాలి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి. అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్పరం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# ఇంజినీరింగ్ ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి

అయినేని సంతోష్ కుమార్

తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుంది ఇంజినీరింగ్ కళాశాల పరిస్థితి.వాళ్లు విద్యార్థుల నుంచి కట్టించుకునే ఫీజుల్లోనే ఉద్యోగుల జీతాలు చెల్లిస్తారని అంతా అనుకుంటారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాల ఫీజులచరిత్ర చూసినా అంతే. ఒక ఫీజుల దోపిడీ ఉన్నా అధ్యాపకులకు జీతాలు సరిగా ముట్టచెపుతున్న పాపాన ఏకాలేజీ లేదనేచెప్పాలి. అంతేసి మొత్తంలో ఫీజులు తీసుకున్నప్పుడు విద్యార్థులకు ఉద్యోగాలకు పనికొచ్చే మంచి చదువును చెప్పాలిన బాద్యత కళాశాలల యాజమాన్యంపై ఉంది. ఫీజుల కౌంటర్‌లో విద్యార్థినీ విద్యార్థుల ముక్కుపిండి వసూలు చేయడమే తప్ప, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కానీ, ఇంజినీర్లుగా తయారు చేయాలని కానీ వారికి ఏ కోశానా ఉండదు. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పోసప్పో చేసి ఫీజులు కడ్తుంటారు విద్యార్థులు. తీరా చదువులు విషయానికొస్తే పట్టించుకునే వారుండరు. అలా ఎవరైనా ఉంటే వారిని బోధనావృత్తిలో ఉండనివ్వరు. ఇలాంటి పరిస్థితుల మధ్య ఇంజినీరింగ్ కళాశాలల ఉద్యోగుల ఉసురు తీస్తున్నారు యాజమాన్య పెత్తందార్లు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 177 ఇంజనీరింగ్ కళాశాలలుండగా వాటిలో 155 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నాయి. ఇక్కడ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి సంఖ్య 50 వేలకి పైమాటే. పనిచేస్తున్న అధ్యాపకుల కష్టాలు వర్ణనాతీతం. 7వ వేతన సంఘ జీతాలు చెల్లించడం లేదు కానీ చెల్లిస్తున్నామంటూ తప్పుడు నివేదికలు తయారు చేసి గత పదిఏళ్ల నుంచి ఫీజులు పెంచుకుంటూవస్తున్నారు. దీనితో విద్యార్థులపై పెనుభారం పడుతుంది.ఇటు ఉద్యోగులకి జీతాలు రాక మానసికంగా ఆర్థికంగా బలహీనపడుతున్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి అధ్యాపకులు జీతాలురాకున్నా పాఠాలు చెప్పడం ఆపడం లేదు.నేటి బాలలే రేపటిపౌరులు అన్న ఆలోచనతో విద్యార్థులకి నష్టం కలగకుండా విద్యా బోధన చేస్తూ వస్తున్నారు. కొన్ని కాలేజ్ లో 26 నెలలుగా జీతాలు చెల్లించడం లేదు కారణం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కావడం లేదని సాకు చూపుతూ జీతాలు చెల్లించడం లేదు.వాస్తవంగా విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వంచెల్లించే ఫీజు రీయింబర్స్మెంట్ రూ.35000 మాత్రమే మిగతా ఫీజు విద్యార్థినే చెల్లిస్తారు.అయినప్పటికీ ఉద్యోగుల జీతాలు చెల్లించడం లేదు అంతేకాకుండా చెల్లించే జీతాలు తాత్కాలిక జీతాలు మాత్రమే అవే చెల్లించకపోతే వారి జీవనం ఎలా గడుస్తుంది వారి నిత్యవసర వస్తువులు కొనుగోలు ఎలా ? ఇంటి అద్దెలు కట్టడం, వారి పిల్లల బడి ఫీజులు కట్టడం ఏ విధంగా సాధ్యమవుతుంది ?తెలంగాణ విద్యా హక్కు చట్టం 1982 చాప్టర్ 14 సెక్షన్ 84 ప్రకారం ప్రతినెల ఒక తేదీన జీతాలు చెల్లించాలని తెలియజేస్తుంది. ఒకవేళ చెల్లించినట్లయితే అట్టి వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవలనీ, అంతే కాకుండా రూ.2000 అపరాధరుసుము చెల్లించాలని చట్టంలో తెలియజేస్తుంది. దీనిపై ప్రభుత్వాలు తగిన విచారణ చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.మరికొన్ని కళాశాలలో జేఎన్టీయూహెచ్ ఎఫ్ఎఫ్సిల పేరుతో కళాశాలల తనిఖీలు నిర్వహించింది. అట్టి కమిటీలకు తప్పుడు ధ్రువ పత్రాలు అనగా ఉద్యోగుల జీతాలకి సంబంధించి ఫామ్16, 26 ఏఎస్‌లు పారదర్శకంగా లేకపోవడం గమనార్హం. మరికొన్ని కళాశాలలో జేఎన్టీయూహెచ్ ఎఫ్ఎఫ్సిలు, ఏఐసిటిఈ ఆన్లైన్ తనిఖిలకోసం వేతన సంఘ జీతాలు ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, కాలేజీలో ఉండే ఏటీఎం మెషీన్‌నుంచి డ్రా చేసుకోవడం ఒకఎత్తు, లేదా సెల్ఫ్ చెక్‌లద్వారా ప్రత్యక్షంగా తీసుకుంటున్నట్టు చూపిస్తారు. కానీ అక్కడ ఉద్యోగి లేకుండానే సెల్ఫ్ చెక్ డ్రా కావడం ఆశ్చర్యమే మరి. ప్రతి సంవత్సరం 700 కోట్లనుంచి 1000కోట్ల వరకు లావాదేవీలు జరుగుతాయి. అయిన దీనిపైన ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగినచర్యలు తీసుకోవాలని ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి సదరుబోర్డుకి ఫీజు రీయింబర్స్మెంట్ మళ్లించి దానిద్వారా ప్రతినెలా ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీని ద్వారా విద్యార్థులకు సరైనటువంటి బోధన, విద్య అందుతుందని దానితో వారి భవిష్యత్తు ఎంతో బాగుంటుందని ఉద్యోగులు కోరుతున్నారు.మరొక విషయం ఏమిటంటే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం గానీ, ఉన్నత చదువులకు వెళ్లాలని ఉన్నప్పుడు ధ్రువపత్రాలను అడిగితే 23 నెలల జీతం కట్టించుకుంటున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. దీనితో వచ్చేజీతం చాలా తక్కువ అది ప్రతినెల ఉన్న నిత్యవసర ఖర్చులకే సరిపోతుంది అలాంటి సమయంలో మీరు అడిగినటువంటి డబ్బులను కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యూనివర్సిటీలకు ఫిర్యాదు చేసిన ఒక నోటీస్ ఇచ్చిచేతులు దులుపుకుంటున్నారు.కానీ ఉద్యోగులకుమాత్రం న్యాయం జరగడంలేదు.ఇప్పటికైనా యూనివర్సిటీలు ఉద్యోగుల ఫిర్యాదు పైన స్పందించి ఉద్యోగులకు మేలు జరిగే విధంగా తగిన విచారణ చేపట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. చాలా కాలేజీల్లో 5 సంవత్సరాలు ఆపై సం ఒకే విద్యాసంస్థలో పనిచేసినట్లయితే గ్రాట్యుటీ చెల్లించాలి. కానీ చాలా కాలేజీలో అది చెల్లించకపోవడం గమనహరం. కొన్ని కాలేజీలు మాకు వర్తించదని చెపుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. గ్రాట్యుటీ యాక్ట్ 1972 ప్రకారంగా 50 లేదా 50కి పైగా మంది ఉద్యోగులు ఆయా సంస్థలో పనిచేసినట్లయితే వారికి గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారంగా అట్టి సంస్థలు ప్రతి ఉద్యోగికి గ్రాట్యుటీ చెల్లించాలి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంస్పందించి ఉద్యోగులకు గ్రాట్యుటీ అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. చాలా కాలేజీలో పరీక్షలకి సంబంధించిన ఇన్విజిలేషన్ డబ్బులు కూడా చెల్లించడం లేదని ఉద్యోగులువాపోతున్నారు. ఒక్కపరీక్షకి 3గంటల డ్యూటీ చేస్తే రూ.100రుసుం చెల్లిస్తారు.కానీ అది చెల్లించడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. దీనిపైన ఆయ యూనివర్సిటీలు స్పందించి వెంటనే ఉద్యోగులకి పరీక్షల నిర్వహణ రెమ్యూనరేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే అధ్యాపకులు ఆర్థికంగా,మానసికంగా దృఢంగా ఉండాలి. ●

# నౌపాడ ఉప్పు రైతుల కష్టాల సాగు!

అప్పన్న గొనప

ఉప్పుసాగు జరిగే భూములలో అక్రమ మట్టి తవ్వకాలను ఆపకపోతే తీవ్ర పర్యావరణ సమస్యత తలెత్తుతుంది. ఉప్పు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడడమే కాకుండా, లోటు ఏర్పడ్తుంది. రైతులకు జీనవోపాధి కరవవుతుంది. ప్రభుత్వం వీటిపై దృష్టిసారిస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు. ఉప్పు సాగుకు అలవాటుపడిన ప్రాంతం శ్రీకాకుళం జిల్లా, నౌపాడలో దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉప్పు ఉత్పత్తిలో ముందంజలో కొనసాగుతోంది. ఇక్కడి ఉప్పు భూములపై ఆధారపడి వందలాది చిన్న రైతులు, కార్మికులు జీవనాధారాన్ని పొందుతున్నారు. అయితే, 2018 నుంచి ఈ ప్రాంతంలో ఉప్పు పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీనివల్ల వేలాది కుటుంబాల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. 2018లో నౌపాడలోని సుమారు 2,650 ఎకరాల ఉప్పు భూముల లీజు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం ఈ లీజులను పునరుద్ధరించక సాచితే ధోరణిని అవలంబించడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. దీని ఫలితంగా ఉప్పు రైతులు ఉత్పత్తి కొనసాగించలేక తీవ్రంగా నష్టపోయారు. గతంలో నౌపాడ ప్రాంతంలో ప్రతి సంవత్సరం సుమారు 50వేల మెట్రిక్ టన్నుల ఉప్పు ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు అది 10,వేల నుండి 15,వేల టన్నులకే పరిమితమైంది. ఉప్పు ఉత్పత్తిలో వచ్చిన ఈ పెద్ద దెబ్బ కారణంగా సుమారు నాలుగు వేల కుటుంబాలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నాయి. ఉప్పు భూములపై ఇప్పుడు మరో తీవ్రమైన సమస్య ఏర్పడింది. అక్రమ మట్టితవ్వకం, అధికార అనుమతులు లేకుండానే నౌపాడ ఉప్పు భూముల నుండి మట్టిని తవ్వి, వాణిజ్య ప్రయోజనాల కోసం తరలిస్తున్నారు. రోజూ వందల ట్రాక్టర్ల ద్వారా మట్టి తీసుకెళుతున్నారు. ఈ మట్టి ప్రధానంగా ప్రైవేటు లేఅవుట్లు, గృహ నిర్మాణ ప్రాజెక్టుల కోసం ఉపయోగించబడుతోంది. దీని వల్ల ఉప్పు భూములు శాశ్వతంగా పాడవుతున్నాయి. భవిష్యత్‌లో ఈ భూముల్లో ఉప్పు సాగు చేయడం అసాధ్యమవుతోంది. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి ప్రభావవంతమైన చర్యలు చేపట్టలేదు. పర్యావరణ పరిరక్షణ చట్టాలు, భూసంరక్షణ నిబంధనలు అన్నీ ఉల్లంఘించబడ్డా, స్థానికపాలకులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అక్రమ



మట్టికోసకాన్ని ఆపే ప్రయత్నాలు కనీసం ప్రారంభించకపోవడం ప్రజలను తీవ్రనిరాశకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో నౌపాడ ప్రజలు ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచుతున్నారు. తక్షణమే లీజులు పునరుద్ధరించాలి. గతంలో ఉన్న లీజులను మరోసారి పొడిగింపు ద్వారా ఉప్పు ఉత్పత్తి తిరిగి పునరుద్ధరించవచ్చు. రైతులు, కార్మికులు మళ్లీ తమ పాత ఉపాధిని పొందగలుగుతారు. అక్రమ మట్టికోసకాన్ని తక్షణమే నిలిపివేయడం తప్పనిసరి. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించే ప్రక్రియపై వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులపై కేసులు నమోదు చేయాలి. మూడవది - జీవనాధారం కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాలు, పింఛన్లు, స్వయం ఉపాధి పథకాలు ద్వారా వారికి జీవించడానికి సాధనాలు కల్పించాలి. ఈ సమస్య సామాన్యమైనది కాదని ప్రభుత్వ యంత్రాంగం గుర్తించడంఅవసరం. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదు. ఇది వందలాది కుటుంబాల జీవన సమస్య. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలకు స్పందించడమే ప్రభుత్వ కర్తవ్యం. ఉప్పు భూములపై అక్రమ మట్టికోసకాన్ని అడ్డుకోకపోతే ఇది తీవ్ర పర్యావరణ సమస్యగా మారే ప్రమాదం ఉంది. భూమి నాణ్యత దెబ్బతినడంతోపాటు ఉప్పు ఉత్పత్తికి అవసరమైన మట్టిశాఖలు పూర్తిగా నాశనమవుతాయి. ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం. నౌపాడ ప్రజలు న్యాయపరమైన మార్గాల్లో ఇప్పటికే అనేక దఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. కానీ వాటికి ఇంకా సానుకూల ప్రతిస్పందన రాలేదు. వారి డిమాండ్లు సాధారణమైనవే. ఉపాధి కోసం, భూమి కోసం, జీవన గౌరవం కోసం ఈ డిమాండ్లు తీర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, అది ప్రజల నమ్మకాన్ని పోగొట్టేలా మారుతుంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నౌపాడ ఉప్పు రైతుల సమస్యపై జాగ్రత్తగా స్పందించి, గట్టి చర్యలు తీసు కోవాలి. లీజు పునరుద్ధరణ, అక్రమ మట్టికోసకానికి ఆపేసే చర్యలు, ఆర్థిక ప్యాకేజీ లాంటి అంశాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలి. నౌపాడ ప్రజలు తమ హక్కుల కోసం న్యాయపరంగా, శాంతియుతంగా పోరాడుతున్నారు. ఇది కేవలం వారి జీవనాధారం కోసం కాదు, సమాజంలోని ప్రతి చిన్న రైతు, శ్రామికుడి న్యాయం కోసం చేసే పోరాటం. ఈ గొంతును వినిపించేందుకు మనందరం భాగస్వాములం కావాలి. ప్రభుత్వ యంత్రాంగం ఈ ప్రజల ఆశలకూ, సమస్యలకూ దోహదపడాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి పరిరక్షణ కలుగుతుంది. ●

# ఘనంగా ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలు

**పొన్నూరు, జులై 6,ప్రభాతవార్త:** పట్టుదల విషయంలో ప్రతి ఒక్కరూ ఏకలవ్యుని ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి నిడుబ్రోలు అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని ఏకలవ్యుని విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువు యొక్క విగ్రహాన్ని పెట్టుకొని, ఆ విగ్రహాన్ని చూసి విలువిద్యలో గొప్ప విలుకాడుగా ఏదిగా రన్నారు. గురువుల పట్ల ఏ విధంగా భక్తితో ఉండాలన్న విషయాన్ని ఏకలవ్యుని ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత ఏకలవ్యుని



విగ్రహానికి పూలమాలలు వేసి వివాళులర్పించారు. అనంతరం పెద్ద కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ పిరోజ్‌ఖాన్, అహమ్మద్‌ఖాన్, దాసరి విజయకుమార్, ఆరె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు



**గుంటూరు కల్చరల్,జూలై 6,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో బృందావన్ శ్రీనివాసుని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యధికంగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను అందుకున్నారు.

# తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో భక్తులతో రద్దీ

**తెనాలి, జులై 6 (ప్రభాతవార్త) :** తొలి ఏకాదశి పర్వదినం సందర భంగా పట్టణంలోని పలు దేవాలయాలకి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం స్థానిక వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతి




సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు ఝూము నుండే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులతో క్యూలైన్లు నిండిపోయి, ఆలయం వెలుపల వరకు బారులు తీరారు. ప్రతియేటా ఆషాడమాసం శుక్లపక్ష ఏకాదశి నాడు జరుపుకునే ఈ తొలి ఏకాదశి పండుగకు ప్రత్యేక విశిష్టత ఉంది. సూర్యభాగనుడు ఉత్తరాయణం నుండి దక్షిణాయాణంలోకి ప్రవేశించి రోజు, భక్తులు నియమ నిష్టలతో ఉపవాసం ఉంది. విష్ణువుని ఆరాధిస్తే గత జన్మలోని పాపాలు, కష్టనష్టాలు తొలగిపోయి కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తులు విశ్వాసం.

# సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 10వ వార్డులో పర్యటన

**-ప్రభుత్వ పథకాలు గురించి వివరించిన ఎమ్మెల్యే**

**-ప్రతి ఇంటికి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాల పంపిణీ**

**గుంటూరు తూర్పు, జులై 6 (ప్రభాతవార్త) :** ఎక్కడికెళ్ళినా అదే ఆప్యాయత, ఎప్పుడు వెళ్ళినా అదే పలకరింపు, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరిస్తుంటే ప్రజలు నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. డబ్బులు పడిన విషయం తెలుసా అని వారితో అడిగారు. దీంతో చిన్నారులు మాకు కొత్త పుస్తకాలు, బ్యాగులు ఇచ్చారంటూ ఆనందంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పెన్షన్ల పెంపు, తల్లికి వందనం



సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం గుంటూరు లోని 10వ వార్డులో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పర్యటించారు. కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తుంటే ప్రతి ఒక్కరూ ఆనందంతో సీఎం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ళలో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామని, అభివృద్ధి అనేది దూరంలో నిలిచిపోయిందని తెలిపారు. ఏడాది కాలంలోనే మా ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు చక్కగా అందుతున్నాయని వివరించారు. అదే సమయంలో అక్కడ పఠశాల విద్యార్థులు కనిపించడంతో వారి ఎమ్మెల్యే నసీర్ ముచ్చటించారు. పాఠశాలలో పుస్తకాలు అందించారా, మీకు తల్లికి వందనం వంటి పథకాలే కాకుండా రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అందించబోతున్నామని, వచ్చే నెలలో రేషన్ కార్డులు పంపిణీ చేయబోతున్నామని వెల్లడించారు. నగరాన్ని సుందరంఠ తీర్చిదిదే ందుకు ముందడుగు వేశామని ఆయన వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీరావలి, గాలి సతీష్‌బాబు, రియాజ్, జమీర్ గౌస్, దుర్గాప్రసాద్, హేమంత్ గుప్తా, వెంకటేశ్వరరావు, కిరణ్, సత్యనారాయణ, రమేష్, రామబ్రహ్మం, రబ్బానీ, అస్గర్, అఖిని, శేఖర్‌బాబు, బాబు, నాగ మల్లిక, గోపికృష్ణ, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : విజయవాడ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,జులై 6,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కారం చేసే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ సోమవారం కూడ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో కూడ నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయాల్లో సంప్రదించవచ్చని,ఉదయం 10 నుండి




మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను అధికారులు స్వీకరిస్తారని,అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని,ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో తొలి ఏకాదశి పూజలు



**గుంటూరు కల్చరల్,జూలై 6,ప్రభాతవార్త :** స్థానిక వికాస్‌నగర్ శ్రీషిర్డిసాయిబాబా మందిరం ఆలయ పాలకమండలి వారి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి,వార్షికోత్సవాల సందర్భంగా బాబాకు విశేషపూజలు,సాయి పారాయణ నిర్వహించి హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

అమరావతి వార్త

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**గుంటూరు తూర్పు, జులై 6 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే డయల్‌యువర్ కార్యక్రమం నేడు ఉదయం 9.30గంటల నుండి 1.30గంటలకు నగరపాలక సంస కమీషనర్ ఛాంబర్‌లో జరుగుతుందని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు ఫిర్యాదులు తీసుకుంటామని తెలిపారు.

## ప్రణాళికబద్ధమైన సమాచార వ్యవస్థ,సమన్వయంతో

# ట్రాఫిక్ నిర్వహణను చేపట్టండి

**ఎస్పీ సతీష్‌కుమార్**



**గుంటూరు తూర్పు, జులై 6 (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో శంకర్ విలాస్ ఆర్వోబీ పనులు జరుగుతున్న నేపథ్యంలో చేపట్టిన ట్రాఫిక్ మళ్ళింపులను ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. పోలీస్ వారు చేసిన ట్రాఫిక్ మళ్ళింపులను స్వయంగా పరిశీలించి వాహనదారులకు ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్‌కు పలు సూచనలు చేశారు. శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద (బ్రాడీపేట వైపు), కంకరగుంట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మూడు వంతెనల మార్గం, కొత్తపేట శివాలయం ట్రాఫిక్ పోలీస్ వారు చేసిన ట్రాఫిక్ మళ్ళింపులను పరిశీలించి ఏయే సమయాల్లో



ఏయే ప్రాంతాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందో తెలుసుకుని ఆయా సమయాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల మళ్ళింపునకు ప్రత్యామ్నాయ మార్గాలను చూసి వాటిలోని వాహనాలను దారి మళ్ళించాలని సూచించారు. వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉండే రహదారులు, ప్రధాన కూడళ్ళు, ట్రాఫిక్ మళ్ళింపులు వద్ద తగినంత మంది ట్రాఫిక్ సిబ్బందిని కేటాయించి సరైన సమ న్వయం మరియు సమాచార వ్యవస్థతో ప్రణాళిక బద్ధంగా ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను సూచించారు. వర్షం వచ్చినప్పుడు కంకర గుంట రైల్వే అండర్ బ్రిడ్జి మరియు మూడు వంతెనల మార్గం వద్ద వర్షపు నీరు ఎక్కువగా చేయడం వలన వాహనదారులు ప్రయాణం చేయలేకపోతున్నా రని, ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఎస్పీ దృష్టికి తీసుకురాగా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌తో చర్చించి మరొక్కసారి వారితో కలసి క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజలు వాహనదారులు కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ వారు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబధనలకు తమ వంతు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. ఎస్పీ వెంట ట్రాఫిక్ డిఎస్పీ రమేష్, వెస్ట్ డిఎస్పీ అరవింద్, ఎస్బిసిఐ అలహరి శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐలు అశోక్, సింగయ్య, నగరంపాలెం సీఐ నజీర్‌బేగ్, అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు, ట్రాఫిక్ ఎస్సైలు రవీంద్రబాబు, సాంబశివరావు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాటం గ్రామంలో మాజీ స్పీకర్ శిలాఫలకం ధ్వంసం

**రొంపిచర్ల, జూన్ 6 ప్రభాతవార్త :** మండలంలోని వీరాటం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆవిష్కరించిన అభివృద్ధి శిలాఫలకంను ధ్వంసం చేసారు. ఈ ఘటనకు సంబంధించి గ్రామస్థులు రొంపిచర్ల పోలీస్‌లకు ఫిర్యాదు చేసారు. గ్రామానికి



చెందిన వెలగటూరి వెంకట నారాయణ తన ఫిర్యాదులో తాను 2015-2019 వరకునీటి సంఘం అధ్యక్షునిగా ఉన్నట్లు తెలిపారు. 2016లో నీటి సంఘం కార్యాలయం నిర్మించి అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ కోడెలశివప్రసాదరావు చేతుల మీదుగా శంఖుస్థాపన శిలాఫలకం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కాగా రాత్రి గ్రామానికి చెందిన ముగ్గురు ధ్వంసం చేసిన్నట్లు తమ కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని తన ఫిర్యాదులో వెంకట నారాయణ పోలీస్‌లను కోరారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**వినుకొండ,జులై6,ప్రభాతవార్త:** తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ కొండపై కొలువుదీరిన గంగాపార్వతీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు కాలినడకన,ఆర్టిసి బస్సుల్లో ఘాట్‌రోడ్డు మార్గం ద్వారా కొండపై ఆలయానికి తరలివచ్చారు. పండగ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. కొండకు వచ్చే భక్తులకు



ఎటువంటి ఇబ్బంది,అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు దంపతులు,నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితర నేతలు కొండపై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలకు తిరునాళ్ళ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార,అన్నదాన స్టాల్స్‌ను ప్రారంభించారు.

**పుణ్యక్షేత్రంగా,పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా : చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ**

తొలిఏకాదశి పండగ సందర్భంగా ప్రతి ఏటా జరిగే వినుకొండ తిరునాళ్ళకు ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది జరిగిన తిరునాళ్ళకు జనం పోటెత్తారు. వినుకొండ తొలిఏకాదశి తిరునాళ్ళ విజయవంతం చేయాలని చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు గట్టి పట్టుదలతో భక్తులకు,తిరునాళ్ళకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేయడంలో సక్సెస్



అయ్యారు. స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత ఉన్న వినుకొండపై ఉన్న ఆలయాన్ని పుణ్యక్షేత్రంగా,పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది కోటప్పకొండకు ధీటుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు సమీకరిస్తామన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు,ప్రజల విశ్వాసంతో పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. వినుకొండ ప్రాంత ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకం ఎన్నటికీ ఒమ్ముకాదన్నారు. వినుకొండ ప్రాంతాన్ని పల్నాడుకే మణిహారంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

**కోటప్పకొండకు ధీటుగా అభివృద్ధి చేయడమే ధ్యేయం**

**వినుకొండ ప్రాంతాన్ని పల్నాడుకే మణిహారంగా తీర్చిదిద్దుతా**

**నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం ఎన్నటికీ ఒమ్ము చేయను : చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ**

**అఖండజ్యోతిని దర్శించుకున్న లక్షల మంది భక్తులు...** శాంతి ఆశ్రమ ట్రస్ట్ పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో కొండపై నిర్వహించిన అఖండజ్యోతి ప్రజ్వలనంను లక్షల మంది భక్తులు దర్శించుకొని భక్తిపారవశ్యంలో మునిగి తరించారు. నర్సరావుపేట పార్లమెంట్ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు,ఎమ్మెల్యే జీ.వీ,మాజీ ఎమ్మెల్యే,డిసిసిబీ ఛైర్మన్ మక్కెనలు అఖండజ్యోతిని వెలిగించారు. అఖండజ్యోతిని దర్శించుకోడం ఎంతో ఆనందంగా,అదృష్టంగా భావిస్తున్నామని భక్తజనసందోహం ఆత్మానందభరితులయ్యారు. తిరునాళ్ళలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనేలా అలరించాయి.

**పటిష్ట బందోబస్తు..** ఎటువంటి వివాదాలు,అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొండపై,కొండ కింద,పట్టణంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. చిన్నపాటి సమస్య కూడా లేకుండా ఎంతో అప్రమత్తంగా వ్యవహరించారు. వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు.

# హామీల అమలు,రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎంపి లావు,ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త:** జగన్‌లా దొంగ బటన్లు నొక్కడం, ప్రజలను మోసగించడం, కూటమి ప్రభుత్వం చేయదు అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని 6,7,9 వార్డులలో సుపరిపాలన, తొలిఅడుగు కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నిరు. ఈ సందర్భంగా ప్రత్తిపాటికి వార్డులలోనిమహిళలు, యువకులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ బీహార్లో రూ 400 ఫింఛన్ ఇస్తుంటే చంద్రబాబు రూ 4వేలు ఫింఛన్ ఇస్తున్నారని అన్నారు. ప్రజలను దోచుకోవడం తప్ప మాజీ అవినీతి మంత్రి ఏం చేశారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. జగన్ అందరికి అమ్మఒడి ఇస్తానని చెప్పి మోసంగించాడని, కానీ చంద్రబాబు ఎంతమంది పిల్లులుంటే అందరికి తల్లికి వందనం సాయం అందిస్తున్నాడని తెలిపారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు కూడా ఆర్థిక సాయం చేయనున్నారని, అలానే నిరుద్యోగభృతి కూడా అందుతుందని అన్నారు. జగన్ ఖజానా ఖాళీచేసినా చంద్రబాబు ప్రజల సంతోషం కోసం ప్రతి హామీని నెరవేరుస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అనంతరం రూ 40లక్షల వ్యయంతో 9వ వార్డులో నిర్మిస్తున్న వెహికల్ షెడ్ నిర్మాణానికి యంపి లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి ప్రత్తిపాటి శంఖుస్థాపన చేశారు. వార్డులలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం వారు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పేదలకోసం కట్టిన డిడ్కో ఇళ్లను వచ్చే నెలలో వారికి కేటాయించబోతున్నామని, ఇళ్లు పొందిన వారు ఖచ్చితంగా నివాసం ఉండాలని, అలా లేకుంటే వారికి ఇచ్చిన ఇళ్లను రద్దుచేసి ఇతరులకు కేటాయిస్తామని తెలిపారు. అసంపూర్తిగా 1008 ఇళ్లను పూర్తిచేయడానికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గతంలో తానే కొందరికి ఇళ్లపత్రాలు, తాళాలు అందించినట్లు ప్రత్తిపాటి తెలిపారు.

**నమ్మిన ప్రజలను దోచుకోవడం తప్ప మాజీ అవినీతి మంత్రి చేసింది ఏమీలేదు**

తానెవరో తెలియకపోయినా, నమ్మి గెలిపించిన ప్రజలను దోచుకోవడం తప్ప మాజీ అవినీతి మంత్రి నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీలేదని ప్రత్తిపాటి అన్నారు. గత పాలకులు క్షేత్రస్థాయిలో కంటే సోషల్‌మీడియాలో, ఫ్లెక్సీలలో బాగా పనిచేశారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. తాను రూ 4వేల కోట్లతో చిలకలూరిపేటను అభివృద్ధి చేస్తే గత పాలకులు ఐదేళ్ల కాలంలోనే తన కష్టం మొత్తాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో వేగంగా బైపాస్ నిర్మాణం పూర్తిచేయించానని, అమృత్ పథకం కింద ప్రజలకు 50 ఏళ్లపాటు తాగునీటి సమస్య లేకుండా పనులు చేయిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు.

**రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు లోకేష్ తప్పక ఉపాధి కల్పిస్తారు**

ఆటోనగర్‌ను ఏర్పాటుచేసిందే టిడిపి అని దాన్ని అభివృద్ధి చేసి కార్మికులకు న్యాయం చేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. చీరాల బైపాస్ నిర్మాణం, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి, ముస్లిం విద్యార్థినిల కోసం రూ 20 కోట్లతో మైనారిటీ పాఠశాల, కొండవీడు కోట ఘాట్‌రోడ్‌లో ఇతర అభివృద్ధి పనులు చేసింది టిడిపి ప్రభుత్వం, తానేనని ప్రత్తిపాటి తెలిపారు. పి4లో బాగంగా బంగారు కుటుంబాల కింద పేదలను ఆదుకోవడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. పెట్టబడులు, పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి లోకేష్ నిరుద్యోగులందరికి ఉపాది కల్పించే తీరుతారని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ తో 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారని అన్నారు.

**పనిచేసే ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు ఉండవు : యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు**


చంద్రబాబు నాయకత్వంలో పనిచేసే ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, కాస్త ఆలస్యమైనా అందరికి సుపరిపాలన, అందరికి సంతోషమే లక్ష్యంగా ప్రభుత్వ ఫలాలు అందుతాయని యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. తల్లికి వందనం డబ్బులు పడనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 10వతేది తరువాత రెండోవిడత నిధులు జమ చేస్తారని తెలిపారు అప్పుడు కూడా రాకపోతే సమస్యల పరిష్కారానికి సచివాలయాలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, ఇనగంటి జగదీష్, షేక్ బాజీ, ఏలూరి తిరుపతయ్య, ఆరె



మల్లి, తెలుగ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ అధ్యక్షురాలు అమరా రమాదేవి,కార్యదర్శి పోపూరి లక్ష్మీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మిరియాల రత్నకుమారి, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో ఘనంగా మొహర్రం వేడుకలు

**మాచర్ల, జులై 6 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాతబజారులో పీర్ల చావిడి వద్ద జరిగిన కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఎంతో సంతోషంగా ఈ మొహర్రం పండుగను జరుపుకుంటాం న్నారు. అనంతరం 26వ వార్డు టీడీపీ మాజీ కౌన్సిలర్ షేక్ జానీబాష మాట్లాడుతూ మొహర్రం వేడుకలు పది రోజులు జరుగుతాయని అన్నారు. పీర్ల చావిడి వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం చుట్టూ 9వ రోజున శనివారం పీర్లను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మొహర్రం వేడుకల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మూడావత్ వజ్రంనాయక్, టీడీపీ మైనార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రసూల్, షేక్ జాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్‌రావ్‌కు ఘన నివాళి

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** బాబు జగజీవన్‌రావ్‌కు ఆదివారం ఎంఆర్‌పిఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళి తెలిపారు. జగజీవన్‌రావ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రను వారు పోషించారని



తెలిపారు. దేశానికి తొలి ఉప ప్రధానిగా, కేంద్రమంత్రిగా దీర్ఘకాలం సేవలందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం వార్డు మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలుగా పదవులు అందుకునేందుకు వారు అందించిన స్ఫూర్తి, త్యాగం కారణమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించిన ఘనత వారికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అన్నీ ఎస్సీ కాలనీలలో బాబు జగజీవన్‌రావ్‌విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని చింతిరాల మీరయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎం పోతురాజు, ఎం పెదగురవయ్య, బి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రాం ఆశయ సాధనకు కృషి చేయాలి

### -వైకాపా మండలపార్టీ అధ్యక్షుడు మురళీకృష్ణ



**పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త:** బాబూ జగ్జీవన్‌రాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ అన్నారు. స్థానిక రేపల్లె బస్టాండ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని తనదైన శైలిలో ఉద్యమిం చారన్నారు. మొట్టమొదటి క్యాబినెట్ కార్మికశాఖా మంత్రిగా పనిచేసి దేశాభి వృద్ధికి, కార్మికుల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారన్నారు. సుమారు 40ఏళ్ళపాటు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో పదవులను అలంకరించారన్నారు. ఏపదవిని అలంకరించిన పదవులకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించిన ఏకైక నాయకుడు బాబూజగ్జీవన్‌రాం అని చెప్పారు. సామాజిక న్యాయం కోసం ప్రత్యేకంగా పోరాడిన ఘనత జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుం దన్నారు. తొలుత బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గేరా సుబ్బయ్య, సొపాటి శ్రీధర్, దండమూడి కృపానందం తదితరులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా పనిచేయాలి

### -పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వడ్లమాని రవి

**పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త:** రోటరీక్లబ్‌లు పేదలకు సేవే లక్ష్యంగా అందించే విధంగా పనిచేయాలని రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వడ్లమాని రవి ప్రశాంత చేకూరుతుందన్నారు. రోటరీక్లబ్ సభ్యులు పేదలను, అవసరార్థులను గుర్తించి వారి ఉన్నతికి కృషి చేయాలన్నారు. రోటరీ ఇంటర్నేషనల్



అన్నారు. స్థానిక శుభప్రదమ్ వంక్షన్ హాలులో ఆదివారం రోటరీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీతో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ సుధీర్ పిలాని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా వడ్లమాని రవి మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా రోటరీక్లబ్‌లు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆసరాగా నిలుస్తున్నాయ న్నారు. పొన్నూరు రోటరీక్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహిం చడంలో ముందు వరుసలో ఉందన్నారు. నూతన కమిటి సభ్యులు రోటరీసభ్యులను పెద్ద ఎత్తున చేసే విధంగా కృషి చేయాలన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా మానసిక ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంతో పాటు ముందుకు సాగుతున్నామన్నారు. పోలియో రహిత కార్యక్రమంలో రోటరీ తమ వంతు పాత్ర నిర్వహించిందన్నారు. అదే విధంగా పేదలకు అవసరమైన విద్య, వైద్యం పై కూడా దృష్టిపెట్టి ముందుకు సాగు తున్నట్లు చెప్పారు. రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడిగా జివిఎస్ గుప్త, కార్యదర్శిగా యాసం వీరయ్య, ఉపాధ్యక్ష ఎడిగా బి.ఆరామారావు, పాస్ట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ జి.రవిశశిదేవ్, కోశాధికారిగా నారాయణ మేఘనాథ్, ఇంకా పలు పోస్టులకు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## శాస్త్రోక్తంగా తులసీ దళార్చన

పొన్నూరు, జూలై 6,(ప్రభాతవార్త: పట్టణంలోని తెలగపాలెంలో వేంచేసియున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామాలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారికి విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకస్వాములు చిలకపాటి లక్ష్మీకాంతాచార్యులు, దేవరాజ స్వామి ఆచార్యులు తొలుత స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచన, కలశస్థాపన, విశేష ద్రవ్య స్నపన కార్యక్రమాలు నిర్వహించారు.



అనంతరం స్వామి,అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం లక్ష తులసీ దళాలతో అర్చన నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదిన రోజున స్వామివారిని దర్శించుకుంటే సర్వసౌఖ్యాలు, సుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## ఎముకలు,కండరాలు,కీళ్ళ వ్యాధులకు అందుబాటులో అధునాతన చికిత్సలు

**గుంటూరు కల్చరల్, జూలై 6,(ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్యసభలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ యలవర్తి రాకేష్ కిరణ్ ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగిస్తూ మనిషికి ముఖ్యమైన అవయవాల్లో వెన్నెముక ఒకటి అని అలాంటి వెన్నెముకకు సమస్య ఏర్పడితే మనిషి సాధారణ జీవితం దుర్భరంగా మారుతుందన్నా రు.మెడ సరైన పోజిషల్లో ఉంచకుండా ఎక్కువ సమయం పనిచేసేవారిలో కూడా డిస్కులు ఒత్తిడికి గురికాకుండా తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు.రోజు వారి పనిరీత్యా ఎండలో ఉండకపోవడం వల్ల సరిపడా డి విటమిన్ అందడం లేదని కావున ప్రతిరోజు ఉదయం కనీసం 30నిమిషాలు సూర్యరశ్మి తగిలే విధంగా వ్యాయామం చేయడం లేదా వాకింగ్‌చేయడం మంచిదన్నారు. ఆరోగ్యసభలో సంస్థ సభ్యులు లేవనెత్తిని సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం డాక్టర్ యలవర్తి రాకేష్ కిరణ్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభకు కోఆర్డినేటర్ గా టి.వి.సాయిరాం వ్యవహరించగా,ఆరోగ్య విశ్లేషకులు వి.వి.రావు,గాయత్రి కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ టి.సుబ్బారావు,ఉపాధ్యాయ ఉద ్యమనేత ఏ.వి.రామారావు ఆస్టర్ రమేష్ హాస్పటల్ సిబ్బంది బషీర్,జునాయిడ్ భాషాలు పాల్గొన్నారు.

## ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు జంతువులకు టీకాలు

చిలకలూరిపేటటౌన్,జులై6,ప్రభాతవార్త: ప్రపంచ జునోసిస్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు, పిల్లులకు ఉచితంగా యాంటి రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, పశువైద్యశాల అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ టి శ్రీనివాసరావులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి శ్రీహరిబాబు మాట్లాడుతూ ఉచిత టీకా కార్యక్రమంలో బాగంగా మొత్తం 120 పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ వేయడం జరిగిందని అన్నారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను తెలియచేయడంలో దోహదపడిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పసుమర్రు వెటర్నరీ డాక్టర్ పి దీప్తి, పశువైద్య సిబ్బంది, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ రామకృష్ణ, అటెండర్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట రోటరిక్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం

### నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం రాత్రి రోటరి కమ్యునిటీ హాల్‌లో జరిగిననూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ



సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు రోటరి అధ్యక్షుడు ఆల వేమనరెడ్డి అధ్యక్షత వహించారు. చిలకలూరిపేట రోటరిక్లబ్‌లో చాలామంది ప్రముఖులు,స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు అయిన రోటరి మాజీ గవర్నర్, అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ, రోటరి మాజీ గవర్నర్ ఎఆర్ ప్రభాకర్, రోటరి మాజీ గవర్నర్ డాక్టర్ వడ్లమాని రవిలాంటి వారు ఉన్నారని తెలిపారు. వారు రోటరి ద్వారానే కాకుండా తమ సంస్థల ద్వారా కూడా పేద,బడుగు,బలహీన వర్గాల వారికి, రైతులకు అనేక కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. చిలకలూరిపేటలో ఉన్న అసిస్ట్ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో రైతాంగానికి కావలసిన ఎత్తిపోతల పథకాలు, పేదలకు గృహ నిర్మాణాలు, పేదలు నివసించే కాలనీలలో బోర్‌వెల్స్ ఏర్పాటు చేసినఘనత అసిస్ట్ సంస్థకు, రంగారావుకు దక్కుతుందని అన్నారు. తాను కూడా అనేక గ్రామాలలో అసిస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయించానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు. రోటరి3150 జిల్లా మాజీ గవర్నర్, చిలకలూరిపేట రోటరిక్లబ్ చార్టర్ సభ్యుడు, రోటరి కమ్యూనిటి హాల్ నిర్మాణంలో ప్రధాన దాతలలో ఒకరైన డాక్టర్ చిలుకూరి శ్రీరామ్మూర్తిని క్లబ్ డైరక్టర్లు ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఉప్పుటూరి ప్రసాద్, బోడి రామసుబ్బారావుల చేత



రోటరి 3150జిల్లా డిజిఎన్ ఉదయ్ సుధీర్‌పిలాని ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన డైరక్టర్లు, అడ్వైజర్లు, కార్యవర్గ సభ్యుల చేతడిజిఎన్ సుధీర్‌పిలాని ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావును క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుటూరి ప్రసాద్, బోడి రామసుబ్బారావులు సత్కరించి ప్రత్తిపాటి చిత్రపటాన్ని బహుకరించారు. విజేతలకు బహుమతులను ప్రత్తిపాటి అందచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, క్లబ్ నూతన డైరక్టర్లు, అడ్వైజర్లు, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. రోటరి డైరక్టర్ కందిమళ్ల అంజిబాబు ఇద్దరు పేద విద్యార్థులకు రూ 25వేల రూపాయిలు చదువు నిమిత్తం ఆర్థిక సహయం అందించారు.

## మహభారతంలో ఏకలవ్వుడి పాత్ర ఘనమైనది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త:** పట్టణంలోని రైతు బజార్ వద్ద ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏకవ్వుని జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, స్థానిక



శాసనసభ్యులు హాజరై ఏకలవ్యుడి విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ మహభారతంలో గురుభక్తిని చాటిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఏకలవ్యుడని పేర్కొన్నారు. అచార్య ద్రోణాచార్యుని గురుకులంలో విలువిద్యను అభ్యసించాలని కోరికతో ద్రోణాచార్యుని వద్దకు వెళ్లడంతో ఆయన తిరస్కరించాడని, ఎలాగైనా విలువిద్యను నేర్చుకోవాలనే ధృఢ సంకల్పంతో ద్రోణాచార్యుని ప్రతిమను బంకమట్టితో తయారుచేసి విలువిద్యను నేర్చుకున్న మహోన్నతమైన వ్యక్తి ఏకలవ్వుడని అన్నారు. తన గురుభక్తిని చాటుకోవడం కోసం దక్షిణగా తన బ్రొటన వేలిని సమర్పించి త్యాగం చేసిన మహవీరుడు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి నియోజకవర్గ ప్రజలకు తొలి ఏకాదశి పండుగ శుభాకంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, తుపాకుల అప్పారావు, మద్దుమాల రవి, గట్టినేని రమేష్, తోట బ్రహ్మస్వాములు, ఎపి గిరిజనసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శీనునాయక్, పాలపర్తి బాబు, శ్రీనివాసరావు, బి చిన్న, యం వెంకటేష్‌నాయక్, బి శివనాయక్, పుట్టా వెంకటబుల్లోడు, డి గోపినాయక్, కొర్నెపాటి నాగరాజు, కె రామంజనేయులు, చుండూరి ఆనంద్‌బాబు, నేలం యేసురాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడ శుద్ధ ఏకాదశి పూజలు

**పెదనందిపాడు జూన్ 6. (ప్రభాతవార్త)** ఆషాడ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం పెదనందిపాడు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత





వేణుగోపాల స్వామి వారికి ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ సాలిగ్రామ స్వప్న కార్యక్రమం అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు. 8 గంటల నుండి భక్త సమాజం తో విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం. అనంతరం లక్ష్మీ అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం సత్యనారాయణ చార్యులు. హనుమంతాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలి ఏకాదశి సందర్భంగా భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణ0 తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో అమ్మవారికి. భక్తుల సహకారంతో ప్రధాన అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ శాకంబరి దేవి అలంకరణ కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి సోమేశ్వర స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు ఇత్యాధి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కోదండరామ దేవాలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక కార్యక్రమాలు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేష సాయి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు.

## నరసరావుపేటలో తెదేపా సుపరిపాలనలో తొలి అడుగు

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమం నిర్వహించారు. స్థానిక 13,14వార్డుల పరిధిలో ప్రతే ్యక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర గ్రంథలయా ఛైర్మన్‌గోనుగుంట్ల



కోటేశ్వరరావు, పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, గొట్టిపాటి జనార్దన్‌బాబు, రాయల శ్రీనివాసరావు, కొట్టా కిరణ్, గుదూరు శేఖర్, మన్నన్ షరీఫ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గత ఏడాది కాలంలో సియంచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సాధించిన విజయాలను వివరించే కరపత్రాలను స్దానికులకు పంపిణి చేసారు. అదే విధంగావారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు వెళుతున్నామని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి మంచి ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల మద్దతు అవసరమన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

**మాచర్ల, జులై 6 ప్రభాతవార్త:** భారత దేశ తొలి దళిత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి వేడుకలు మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం దళిత బహుజన భీంసేన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీంసేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి



మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందు తుంద న్నారు. జగ్జీవన్‌రామ్ దళిత కుటుంబంలో జన్మించి, కష్టపడి చదువుకుని మాజీ ఉప ప్రధాని స్థాయికి ఎదిగి స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్యం కోసం పనిచేసి దేశానికి దేశ చేయడం గర్వంగా ఉందన్నారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం సమానత్వం కోసం సమాజంలో అణగారిన కులాల హక్కుల కోసం సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధుడు దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. కేంద్రంలో అనేక మంత్రి పదువులు చేపట్టి పదవులకే వన్నె తెచ్చిన రాజకీయ నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ అని ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ రాజారావు, సీనియర్ దళిత నాయకులు మాచవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకోసం ఐసిఐసిఐ ప్రు స్మార్ట్ ప్లాన్

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త :** తమ కస్టమర్లు దీర్ఘకాలంలో సంపదను పెంచుకోడానికి వీలుగా మార్కెట్‌లింక్డ్ పథకం స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ విడుదల చేసినట్లు ఐసిఐసిఐ ప్రు ప్రతినిథులు వెల్లడించారు. కేవలం రు.1వెయ్యి ప్రీమియంతో కొనుగోలు చేయొచ్చన్నారు. యువత పెద్ద సంఖ్యలో క్రమపద్దతిలో పెట్టుబడి పెట్టడానికి, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు సాధించడానికి, జీవిత కవరేజ్ భాగం కుటుంబం ఆర్థికంగా సురక్షితంగా ఉండటానికి ఈపాలసీ ఉపకరిస్తుందన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు మరువం

**తెనాలి, జులై 6 (ప్రభాతవార్త) :** స్వాతంత్ర్య సమరయోధుడుగా, రాజకీయ నాయకుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని సేవ చేశారని ఏఎన్‌యూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అధ్యాయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పీజే రత్నాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మరావు మాదిగ పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా డెస్క్ ఆధ్వర్యంలో ఆదివారం రూరల్ మండలం కొలకలూరు గ్రామ మెయిన్ సెంటర్, దళితవాడలోని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా పీజే రత్నాకర్, ధర్మారావు మాదిగ, విశ్రాంతి ఉద్యోగ సుద్దపల్లి శరత్ వెంకయ్య, కలకలూరి నాగేశ్వరరావులు మాట్లాడుతూ దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమరయోధుడుగా, రాజకీయ నాయకుడిగా దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రీసెర్చ్ స్కాలర్ యడ్లపల్లి రవికిరణ్, డెస్ ్క సభ్యులు కొలకలూరి పాపారావు, మోదుకూరి గురుదేవ్, మంచికలపూడి వెంకటేశ్వరరావు, పినపాటి అనిల్‌కుమార్, శీలం వినయ్‌కుమార్, పినపాటి రాజా, సుద్దపల్లి కనకరాజ్, దుర్గారావు, జోసెఫ్ పాల్గొన్నారు.

## జగ్గడిగుంటపాలెం గ్రామ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**తెనాలి, జులై 6 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం సమావేశం జగ్గడిగుంట



పాలెంలోని ప్రగడ కోటయ్య నగర్ పద్మాశాలి కమ్యూనిటీ హాలులో తెనాలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వంగర సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా చింతి క్రింద కోటి స్వామి, కార్యదర్శిగా కటకం యుగంధర్, సహాయ కార్యదర్శిలుగా దామర్ల సుబ్బారావు, గంగనపల్లి సువర్ణరాజు, పానుగంటి శ్రీనివాసరావు, కార్యవర ్గ సభ్యులుగా కొడాలి వంశీ, జొన్నాదుల నాగేశ్వరరావు, దోగుపర్తి భద్రయ్య, దేశబోయిన శ్రీనివాసరావు, కాగితాల వెంకటేశ్వర్లు, గుర్రం నాగమణిలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా ఎర్పడిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీ వర్గాల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నాదుల వెంకటసాయి మణికంఠ, గుర్రం ఉమామహేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ బురాన్ షరీఫ్ సేవలు భావితరాలకు స్ఫూర్తి

**తెనాలి, జులై 6 (ప్రభాతవార్త) :** కానిస్టేబుల్ స్థాయి నుండి ఒక్కోమెట్టు ఎక్కుతూ ఎస్సైగా



పదోన్నతి పొందిన పదవీ విరమణ చేసిన షేక్ బురాన్ షరీఫ్ సేవలు ప్రశంసనీయమని తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు అన్నారు. టూటౌన్ ఎస్సైగా పని చేసి పదవీ విరమణ చేసిన బురాన్ షరీఫ్ అభినందన సభ స్థానిక సుల్తానాబాద్ సమీపంలోని నవోదయ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డిఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి పోలీసుశాఖ మన్ననలు అందుకున్న బురాన్ షరీఫ్ అనుభవం, సేవలు భావి తరాలకు ఎంతో స్ఫూర్తి వంతంగా నిలుస్తాయని డిఎస్పీ జనార్ధనరావు అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని జనార్ధనరావు ఆకాంక్షించారు. అనంతరం టూటౌన్ ఎస్సైగా పదవీ విరమణ చేసిన షేక్ బురాన్ షరీఫ్‌తో పాటు ఆయన సతీమణి షేక్ గౌహర్‌జహాను డిఎస్పీ జనార్ధనరావుతో పాటు పోలీసు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి రూరల్ సిఐ ఆర్.ఉమేష్, ట్రాఫిక్ ఎస్సై బ్రహ్మయ్య, చుండూరు ఎస్సై రహమాన్, టూటౌన్ ఎసఃలు ఆర్.కొండయ్య, జార్జిబాబు, పోలీసు సిబ్బంది, బురాన్ షరీఫ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## తేజో తన్మయకు ఘన సత్కారం

**పెదనందిపాడు జులై 6 (ప్రభాతవార్త)** మండలంలోని వరగాని గ్రామంలో అతి సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన వెలగా తేజోతన్మయ ఐఐటీలో 490 ర్యాంకు సాధించింది. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తేజో తన్మయ తో పాటు ఆ విద్యార్థి తల్లిదండ్రులను. గ్రామ పెద్దలు వెలగా రామారావు. ఉమామహేశ్వరరావు. యర్రం



ప్రత్తిపాడు లో గల అక్షయ విద్యాలయం చైర్మన్ వెలగా రాఘవ య్య చౌదరి, శ్రీవల్లి చౌదరి దంపతుల కుమార్తె అయిన తేజో తన్మయ అదే పాఠశాలలో పదోతరగతి వరకు చదివి ఆ తరువాత విజయవాడలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది.తొలి నుంచి చదువులో ప్రథమ స్థానంలో ఉన్న తేజో తన్మయ ఐఐటీలో 490 ర్యాంకు సాధించడంపై జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శివ సుబ్బారావు,బండారురాంబాబు.కుర్రా వెంకటేశ్వరావు. శివయ్య మాస్టారు, వరగాని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి సురేంద్ర.మాజీ జనసేన మండల పార్టీ అధ్యక్షులు కొల్లా గోపీనాథ్. తెలుగుదేశం పార్టీ నాయకులు నూతి పూర్ణచంద్రరావు. చీరాల పెదబాబు. తదితరులు విద్యార్థి తేజో తన్మయని .భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ర్యాంకులు సాధించి .తమ గ్రామానికి ఇంకా మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

## కార్మిక సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** దేశంలో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు జూలై 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్దానిక సంఘం కార్యాలయంలో నాయకులు ఏపూరి గోపాలరావు, గుంటుపల్లి బాలకృష్ణ, విజయకుమార్,





సురేష్‌రాజా, వెంకటేశ్వర్లు, లక్ష్మిరెడ్డి, రామిరెడ్డి, నాగేశ్వరరావులు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసిందన్నారు. వారిని బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న చట్టాలను తొలిగించి దుర్మార్గం చేయటంతో పాటు గ్రామీణ ఉపాధి, అటవీ హక్కులు చట్టాన్ని నీరు గార్చటం జరిగిందన్నారు. రైతాంగంకు గిట్టుబాటు ధరలు లభించే పరిస్దితి లేదన్నారు. కార్మికులతో పాటు రైతులు ఈసమ్మెను విజయవంతం చేయలన్నారు.

## జంతువులకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు

**కర్లపాలెం,జులై06,ప్రభాతవార్త:** కుక్కలకు ఉచిత పిచ్చికుక్క కాటు నివారణ టీకాలు పంపిణీ చేయటం జరుగుతుందని జెడ్‌పిటిసి సభ్యులు పిట్టల వేణు గోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక ప్రపంచ జూనోసిన్ దినోత్సవం సందర్భంగా కర్లపాలెం పశు వైద్యశాలలో జెడ్‌పి సభ్యులు వేణుగోపాల్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా అధ్యక్షతన కుక్కలకు ఉచిత పిచ్చికుక్క కాటు నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



పెంపుడు కుక్కల యజమానులు ఉత్సాహంగా పాల్గొడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ తాహ అన్సారి పిచ్చికుక్క కాటు వ్యాధి గురించి మరియు వాటి నివారణ టీకాలు వేయడం ద్వారా కలుగు ప్రయోజనం గురించి పెట్ ఒనర్స్ కి వివరించిండం జరిగింది. ఈ కార్య క్రమంలో 20 కుక్కలకి యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగిందిన్నారు.

# జంతువుల నుండి ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలి

## -ఎన్టీఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ హనుమంతరావు



**విజయవాడ కార్పొరేషన్,జులై 6,ప్రభాతవార్త:** జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్,ఆంథ్రాక్స్,బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ,పశుసంవర్ధకశాఖ,ఎన్టీఆర్ జిల్లా జీవకారుణ్య సంస్థ,భవానీపురంతో పాటు సాయిబాబా సత్సంగ సేవా సమితి వారి సంయుక్త నిర్వహణలో ఆదివారం 563 వీధి కుక్కలకు ఉచితంగా యాంటీరేబిస్ టీకాలను వేశారు. కొత్తపేట,నెహ్రూబొమ్మ సెంటర్,భవానీపురం ఐరన్‌యార్డు లోని జీవకారుణ్య సంస్థ వద్ద ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ హనుమంతరావు,కార్పొరేటర్లు మహదేవు అప్పాజీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పశు పక్ష్యాదుల నుండి మనుషులకు అలాగే మనుషుల నుండి జంతువులకు సహజంగా వ్యాప్తి చెందే వ్యాధులను జునోటిక్ వ్యాధులు లేదా సంక్రమిత వ్యాధులంటారని పేర్కొన్నారు. మనకు ఎంతో ఇష్టమైన కుక్కల నుండి రేబిస్ వ్యాధి,లెప్టోస్పైరోసిస్,పాడి పశువుల నుండి క్షయ,బ్రూసెల్లోసిస్,గొర్రె మేకల నుండి ఆంత్రాక్స్,కోళ్ళ నుండి వచ్చే బర్డ్ ఫ్లూ వ్యాధి తదితరాలు జునోటిక్ వ్యాధుల్లో ముఖ్యమైనవన్నారు. ర్యాబిస్ వ్యాక్సిన్ తొలిసారి 1885లో జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ళ బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారని సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబల కుండా ప్రభుత్వం తక్షణం చర్యలు చేపడుతున్నాయన్నారు. అనంతరం పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలో,ర్యాబిస్‌పై అవగాహన పెంచుకోవడం తెలుగులో అందరికీ తెలియచేసే విధంగా నగరపాలక సంస్థ వారు తయారు చేసిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ-1 డాక్టర్ అన్నపూర్ణ,ఎంఎంహెచ్ఓ-3 డాక్టర్ గోపాలనాయక్,నవోదయ వెట్ సొసైటీ వెటర్నరీ డాక్టర్లు డాక్టర్ గంగాభవాని,డాక్టర్ రామచంద్రారెడ్డి,డాక్టర్ సాయికృష్ణ,డాక్టర్ రవికాంత్,డాక్టర్ శ్రీలక్ష్మి,53వ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ జి.శ్రీనివాస్,సాయిబాబా సంతర్పణ సేవా సమితి తరపున మేకా కృష్ణశేఖర్,జీవకారుణ్య సంస్థ,భవానీపురం చైర్మన్ మురాల వెంకటేశ్వరరావు,వీఏఎస్ సెక్రటరీ సిబ్బంది పాల్గొన్నట్లు నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖరరెడ్డి తెలిపారు.

# గుణదలలో భారీ చోరీ

**విల్లాలోకి ప్రవేశించి బంగారు ఆభరణాలు,నగదు చోరీ చేసిన దుండగులు**
**-అంతర్ రాష్ట్ర ముఠా పనేనని అనుమానిస్తున్న పోలీసులు**
**-మరో విల్లా కిటికీ ఇనుప మెష్ విరగ్గొట్టినట్లు గుర్తించిన పోలీసులు**
**-సిసి కెమేరాలలో మంకీ క్యాప్‌లతో ముగ్గురు ఆగంతకులు**
**చెడ్డీ గ్యాంగ్ అని అనుమానిస్తున్న పోలీసులు**

విజయవాడ క్రైం,జులై 6,ప్రభాతవార్త : విజయవాడ లోని గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భారీ చోరీ జరిగింది. అయితే సిసి కెమేరాలను విశ్లేషించిన పోలీసులు ముగ్గురు ఆగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి ఈ చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ట్రాప్ సమీపం లోని విల్లాలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బాత్రూం కిటికీ అద్దాలు తీసి లోపలికి ప్రవేశించిన దుండగులు ఇంటి యజమానులు గాఢ నిద్రలో ఉండగా ఇంటి లోని 209 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.20వేల నగదును చోరీ చేశారు. గుణదల స్టార్ విల్లాలో జరిగిన ఈ విల్లాలో సురేష్‌కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం నిద్ర లేచి చూడగా అలమారా తెరిచి ఉండి,నగల బాక్సులు నేలపై పడి ఉన్నాయి. అందులో ఉండాల్సిన బంగారం కనిపించలేదు. బాత్‌రూం లోని కిటికీ అద్దాలు తొలగించి ఉండటంతో నగలు చోరీకి గురైనట్లు గుర్తించి గుణదల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు నేరం జరిగిన పద్ధతిని బట్టి అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పని అయి ఉంటుందని అనుమానించారు. విల్లాకు సమీపం లోని మరో విల్లాలో కిటికీ ఇనుప మెష్ విరగకొట్టి ఉండటాన్ని గమనించిన పోలీసులు ఆ ఇంటిలో చోరీ జరగ్గపోవడంతో అక్కడ కూడ నేరం చేసేందుకు ప్రయత్నించి ఉంటారని,కుదరక వెళ్ళిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు.

**చెడ్డీ గ్యాంగ్ పనేనా?**

స్థానికంగా ఉన్న సిసి కెమేరాలను పోలీసులు పరిశీలించారు. ముగ్గురు దుండగులు మంకీ క్యాప్‌లను ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంల సమయంలో బయటకు వెళ్ళిపోయినట్లు సిసి కెమేరాల్లో రికార్డు అయ్యింది. ఈ తరహా నేరాలకు పాల్పడేది చెడ్డీ గ్యాంగ్ అని సిసిఎస్ పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక ప్రాంతానికి వచ్చిన వీరు వరుస నేరాలు చేసుకొని వెళ్ళిపోతారని పోలీసులు పేర్కొంటున్నారు. అప్రమత్తమైన పోలీసులు రాత్రిపూట గస్తీని పెంచారు.

**ధ్వంసం అయిన సోలార్ ఫెన్సింగ్ ద్వారానే ప్రవేశించారా?**

సదరు విల్లాల సముదాయంలో సోలార్ ఫెన్సింగ్ రక్షణగా ఉంది. దాని వెనుక వైపు ఫెన్సింగ్ గతం లోనే ధ్వంసం అయినప్పటికి దానిని బాగుచేయించక లేదు. అంతే కాక మరో చోట గోడ పాక్షికంగా దెబ్బతిని ఉండటం పోలీసులు గమనించారు. నిందితుల ఆచూకీ కనిపెట్టేందుకు వచ్చిన పోలీసు జాగిలాలు కూడ ఆ ప్రాంతం నుండే బయటకు వెళ్ళడంతో నేరం చేసిన అనంతరం దుండగులు అటు నుండే వెళ్ళి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలంలో వేలిముద్రలను పోలీసులు సేకరించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుప్త నవరాత్రుల పూర్ణాహుతి వేళ శ్రీనివాస్ 'శ్రీమాలిక' మహాద్భుతం

### - ఇఓ వికె శీనా నాయక్

**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాతవార్త :** దర్శనానికి వచ్చిన దాతలకు, ఉన్నతాధికారులకు, భారతీయ సనాతన ధర్మం ప్రసాదించిన సర్వ న్యాయమూర్తులకు, రాజకీయ, నూతన క్షేత్రంతమైన అపురూప అద్భుత అంకాలతో వధూవరులకు, సినీ ప్రముఖులకు ఉచితంగా ప్రముఖ రచయిత శ్రీశైల దేవస్థానం పూర్వ బహుకరిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి రచనా సంకలనంగా అందించిన శ్రీ మాలిక కొణిదల పవన్‌కళ్యాణ్ సంయుక్త సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ దుర్గమ్మ శ్రీ చరణాలకు దేవస్థానంలో సమర్పించిన ఈ గ్రంథాన్ని ప్రచురించి ముద్రించడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కిమ్స్ హాస్పటల్ చైర్మన్ (డోనర్) బొల్లినేని కృష్ణయ్య, దర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి, రచయిత పురాణపండ శ్రీనివాస్, వారాహి చలనచిత్ర అధినేత సాయి కొర్రపాటి, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమిషనర్ కె రామచంద్రమోహన్ ప్రోత్సాహంతో అతి అరుదైన అమ్మవార్ల వంద చిత్రాలతో పరమశోభాయమానంగా 'మంగళ' ప్రత్యేక గ్రంథాన్ని శ్రావణమాసపు దేవస్థాన కానుకగా భక్తబృందాలకు అందిస్తామని ఆలయాధికారులు తెలిపారు. శుక్రవారం నుండే శ్రీమాలిక గ్రంథ వితరణను ఆలయ వర్గాలు ప్రారంభించాయి.



మహాగ్రంథాన్ని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ శీనా నాయక్ శ్రీ మాలిక గ్రంథాన్ని దుర్గమ్మవారి సన్నిధిలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అనుష్ఠానబలం నిండిన మంత్ర విద్యల, స్తోత్ర విద్యలను పొందుపరిచి నాలుగు వందల పేజీల ఈ శ్రీమాలిక అమృత కలశాన్ని సుమారు ఐదువేల ప్రతులను శ్రీ దుర్గమ్మవారి అనుగ్రహంగా

## రోడ్డు ప్రమాదంలో మరణించిన చల్లా వేణుకు నివాళులర్పించిన తన్నీరు నాగేశ్వరరావు

**వత్సవాయి, జూలై 6, ప్రభాతవార్త :** వత్సవాయి నుండి వైరా వెళ్ళే రహదారిలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చల్లా వేణుకు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నివాళులర్పించారు. చల్లావేణు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో వత్సవాయి కి చెందిన పెనుగొండ బాల, రాయల రాంబాబులు తీవ్రగాయాలపాలయ్యారు. వారికి మెరుగైన వైద్యం కోసం జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రి నుండి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఈ కేసును ఎస్ఐ ఉమామహేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా మొహర్రం వేడుకలు

**ఎ కొండూరు, జులై 6, ప్రభాతవార్త :** ఇరాక్‌లోని కర్బలా మైదానంలో జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివ సల్లం ప్రియ మనుమలు హజరత్ హుస్సేన్ అలైహిసలాం దుష్టుడైన యజీద్ శత్రుసైన్యంతో ధర్మానికి అధర్మానికి జరిగిన పోరాటంలో యజీద్‌తో వీరోచితంగా పోరాడి అంతిమ విజయం ధర్మానిదే అని తెలియచెప్పిన హజరత్ ఇమామె హుస్సేన్ వారి అనుచరుల జ్ఞాపకార్థం వారి త్యాగానికి ప్రతీకగా స్మరించుకుంటూ ఎ కొండూరు మండలం చీమలపాడు మదీనా మస్జీద్‌లో బీహార్‌లోని కిషన్‌గంజ్‌కు చెందిన మొహమ్మద్ మహెఫూజ్ అంజుమ్ హాఫిజె ఖురాన్ ఖురాన్ పండితులు వారి ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగ చరిత్రను గుర్తు చేస్తూ వారి బాటలో నడచుకోవాలని వీరు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చీమలపాడు బాబె ఎ బాగ్దాద్ పీఠాధిపతి అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ జాఫర్ షరీఫ్, ఎండి ఇస్మాయిల్, ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు. మౌజన్ ఇస్మాయిల్‌కు పీఠాధిపతి ఖాజా బాబా శాలువతో సత్కరించారు. అనంతరం షర్బత్ (పానకం) ప్రసాదం పంపిణీ చేశారు. యాదెషహీదేఆజం జిందాబాద్, యజీద్ ముర్దాబాద్ అంటూ ముస్లీం సోదరులు పెద్ద పెట్టున నినదించారు.



## 8న డా॥బిఆర్ అంబేద్కర్, డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

**ఎ కొండూరు, జులై 6, ప్రభాతవార్త :** నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితుల ఆశాజ్యోతి భారత ఉప ప్రదాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామం హరిజనవాడ సెంటర్‌లో ఈ నెల 8న మంగళవారం సాయంత్రం 3 గంటలకు విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవంలో టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభిస్తారని ఆహ్వాన కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్‌గెస్ట్‌లుగా స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిపికెట్ అధారిటి ఛైర్మన్ శావల దేవదత్ స్టేట్ మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్, ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య, పి.ఎస్.పాడు సర్పంచ్ బొల్లెపోగు చిట్టిబాబు, ఎస్సై వాసం క్రాంతి కుమార్ పాల్గొంటారని ఆహ్వాన కమిటీ తెలిపింది..

## చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైకాపా విస్తృత స్థాయి సమావేశం

**తిరువూరు, జులై 6, ప్రభాతవార్త :** చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లక్ష్మీపురం మను గార్డెన్స్‌లో నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాస్ అధ్యక్షతన ప్రారంభమయింది. ముఖ్య అతిథిగా విజయవాడ




పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని చంద్రబాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీల ను ఎండగట్టారు. కార్యక్రమంలో ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని జిల్లా, మండల, పట్టణ, గ్రామ పార్టీ వివిధ విభాగాల ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

**తిరువూరు, జులై 6, ప్రభాతవార్త :** దళిత జాతి ముద్దుబిడ్డ స్వతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త, భారతపార్లమెంట్లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాక భారతదేశ ప్రధానిగా వ్యవహరించిన బాబు జగజ్జీవన్‌రామ్ కు తిరువూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. భారతదేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మోదుగు వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కందిమళ్ళ శేషగిరి రావు, ఏపి హాజ్‌కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, బిజెపి నేత షోలే శాంతి, తిరువూరు పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు, టిడిపి పార్టీ దళిత నేత, తిరువూరు మండల టిడిపి అధ్యక్షుడు దుబ్బాక వెంకటేశ్వరరావు, సీనియర్ దళిత నేత గత్తం నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, టిడిపి నేత సంకురాత్రి జనార్ధన్, పట్టణ మాజీ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేష్, పట్టణ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కామాల రామారావు, కౌన్సెలర్ నాళ్ళ సురేంద్ర, జనసేన నేతలు లింగినేని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయప్రదంగా కంటి శస్త్రచికిత్సలు

**వత్సవాయి, జులై 6, ప్రభాతవార్త :** వత్సవాయి హైస్కూల్‌నందు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండేపు దశరథ జనార్ధన్ సహకారంతో ఇటీవల నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 576 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 123 మందికి గత రెండు రోజులుగా విజయవాడ శంకర్ నేత్రాలయం వారి వద్ద జయప్రద ఫౌండేషన్ సహకారంతో ఆపరేషన్ నిర్వహించారు. రెండు రోజులుగా వారికి ఆహారం, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసి తిరిగి వారి గ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేయించుకున్నవారు మాట్లాడుతూ మాకు ఉచితంగా బస్సులు ఏర్పాటు చేసి ఆపరేషన్ చేయించి అన్ని ఏర్పాట్లు టిఫిన్, మంచినీరు, భోజనం అందించి ఆకలిని తీర్చిన జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండేపు దశరథ జనార్ధన్ కు ధన్యవాదాలు తెలిపారు.



## ఏకలవ్యుడు ప్రతి ఒక్కరికీ ఆదర్శం : డిఎస్పీ దేవరకొండ ప్రసాద్

**పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త:** ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకవ్యుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని డిఎస్పీ దేవరకొండ ప్రసాద్ సూచించారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఏకలవ్యుని విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఏకలవ్యుని జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఎంతటి విజయాన్నైనా సొంతం చేసుకోవచ్చన్న విషయాన్ని ఏకలవ్యుడు చేసి చూపించాడన్నారు. మహాభారతంలో అనేక విమర్శలకు, అపోహలకు, అపార్థాలకు, అనర్థాలకు దారితీసిన సంఘటన ఏకలవ్యునికి సంబంధించిందన్నారు. ఈ ఏకలవ్యుని గురించి ప్రతి ఒక్కరూ పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ఏకలవ్యుడు గురువు విగ్రహాన్ని ముందు పెట్టుకొని విలువిద్యను నేర్చుకొని విలువిద్యలో మేటి అయ్యాడన్నారు. ఏకలవ్యుని వంటి యుగపురుషుల జీవిత చరిత్రలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. పొన్నూరు పట్టణంలో ఏకలవ్యుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం, ప్రతి ఏటా జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన్ను గుర్తు చేసుకోవడం శుభపరిణామ మన్నారు. తొలుత ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. దేవరకొండ గోపి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలపర్తి శ్రీనివాసరావు, వరప్రసాద్, మేడ గోపి, పేరం శ్రీను, పాలపర్తి శ్రీనివాసరావు, లీలా శంకరరావు, చిన్న గోపి, పాలపర్తి హరిబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి మండల వైకాపా అధ్యక్షునిగా కొంగర సుబ్రహ్మణ్యం

**కారంపూడి, జులై 6 ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి మండల కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కారంపూడి మండల వైసీపీ అధ్యక్షునిగా కొంగర సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా దొంత వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా గురజాల రామారావు, వెన్నపూసల జగన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా చిరుమామిళ్ల నరసింహారావు, ఆలవాల రాజశేఖరరెడ్డి, వేంపాటి నాగిరెడ్డి, కొర్రపాటి ఆంజనేయులు, మరో కార్యదర్శిగా పంగులూరి నరసింహారావు, ఎర్రసాని బుచ్చిరెడ్డి, బత్తుల భైరాగివర్మ, బుర్రి రామగురవయ్యలను నియమించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బత్తుల అనంతలక్ష్మయ్య, అల్లా శంకర్‌రెడ్డి, పాలకీర్తి శ్రీను, కొలిమి శ్రీనివాసరావు, దిబ్బమడుగు వీరయ్య, పెళ్లూరి బిక్షం, కడియం వెంకటరావు తదితరులను నియమించారు. మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన కొంగర సుబ్రహ్మణ్యంకు ఈ పదవి దక్కడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నేతలు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## కారంపూడిలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

**కారంపూడి, జులై 6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో ఆదివారం మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు కారంపూడి మండల టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కాల్వ పేరయ్య, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పల్లెపోగు బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాత స్టేట్‌బ్యాంకు సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, సుంకర దాసు, కాల్వ రవి తదితరులు ఆల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**కారంపూడి, జులై 6 ప్రభాతవార్త:** కారంపూడి మండలం సన్నెగండ్ల ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆదివారం ఆటో అదుపుతప్పి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన ఓ కుటుంబం పిడుగురాళ్ల మండలం గుత్తికొండ బిలం వెళ్లి దైవదర్శనం చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. అటుగా వస్తున్న కారంపూడి సీఐ శ్రీ నివాసరావు గమనించి వెంటనే వారిని రక్షించి అంబులెన్సులో పిడుగురాళ్ల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. స్థానికులు సీఐ శ్రీనివాసరావును అభినందించారు.



## సౌందర్య ప్రేమికులకు అమేజాన్ బ్యూటివెర్స్ 2025

**విజయవాడ, జులై 6, ప్రభాతవార్త :** బెల్లా విటా, విష్‌కేర్, యాక్సిస్ వై సహకారంతో మెబిలైన్ సమర్పించు అమేజాన్ బ్యూటివెర్స్ రెండో ఎడిషన్‌తో అమేజాన్ ఇండియా ముంబైని సౌందర్య ఆవిష్కరణగా మార్చిందని అమేజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. జూలై 12-14 ప్రైండే 2025 కి ముందు నిర్వహించిన ఈ ఆహ్వానితులకు మాత్రమే కార్యక్రమంలో భూమి ఫడ్నేకర్, నీనాగుప్త, కృతిసనసన్, సుషాంత్ దివ్‌గికర్, ప్రైం సభ్యులు, క్రియేటర్లు, పారిశ్రామిక దిగ్గజాలు, బాలివుడ్ దిగ్గజులు 600 మందికి పైగా సౌందర్య ఔత్సాహికులను ఒకచోట చేర్చి ప్రముఖ సౌందర్య బ్రాండ్స్‌కి చెందిన కొత్త విడుదలలను ప్రత్యేకమైన ఫస్ట్‌లుక్‌ను అందించారు.

## ఆధునిక ఆవిష్కరణలు అందిపుచ్చుకోవాలి

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త :** ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకుని మరింత మెరుగైన వైద్య సేవలందించాలని క్లినికల్ డైరెక్టర్ డా రామ్ ప్రసాద్ శిష్టా అన్నారు. ఇండియన్ అకాడమి ఆఫ్ పిడియాట్రిక్స్, నేషనల్ నియోనెటాలజి ఫోరం సహకారంతో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో నేఫ్2025 పేరిట నియోనటల్ అండ్ పిడియాట్రిక్ ఎమర్జెన్సీస్ సదస్సు ఆదివారం జరిగింది. ఈ సదస్సులో




డా రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక వైద్య చికిత్సలను ప్రజలకు చేరువ చేయడానికి రెయిన్బో హాస్పటల్ కృషి చేస్తుందన్నారు. ఈక్రమంలో నేఫ్ సదస్సులు గత పదేళ్ళుగా నిర్వహిస్తూన్నామన్నారు. నవజాత శిశువులు, చిన్నపిల్లలకు అత్యవసర చికిత్సలో సమస్యను నిర్ధారించడం, సరైన నిర్ణయం తీసుకోవడం, సకాలంలో చికిత్స అందించడం కీలకమన్నారు. తమ వద్ద అత్యాధునిక నియోనేటల్, పిడియాట్రిక్ తదితర ఆధునిక విభాగాలున్నాయని , వివిధవిభాగాల వైద్య నిపుణులు చికిత్స అందిస్తారని రెయిన్బో హాస్పటల్ విజయవాడ ఫెసిలిటి డైరెక్టర్, నేఫ్ 2025 నిర్వహకులు డా వి ప్రసాద్ తెలిపారు. హాస్పటల్ చైర్మన్, ఎండి డా రమేష్ కంచర్ల, డా దినేష్‌కుమార్ చిర్ల మార్గదర్శనంలో ఈ సిఎంఈ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు బిఎస్‌సిపి రాజు, శ్రీధర్, వంశీ శివరామరాజు, వీణ అక్కినేని, శ్రీకాంత్ దోమల, శివ సత్య ప్రసూన్ కొర్రపాటి, టి రమేష్ కుమార్, హిమకుమార్, బ్రజేష్నా, జి పూజ, బి పవన్ కుమార్, వైభవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన నేతలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**తిరువూరు, జూలై 6, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణానికి నూతనంగా ఎన్నికైన పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పరిసె రామలింగేశ్వరరావు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులకు యువనాయకుడు మాదల హరిచరణ్ కిట్టు శుభాకాంక్షలు తెలిపారు.



# డబుల్ ఇంజన్ సర్కారు అంటున్నారే తప్ప

## కేంద్రంలో నితిష్‌కుమార్ చంద్రబాబు కేవలం ప్రేక్షక పాత్రే

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ

**తాడేపల్లి,జూలై 6,ప్రభాతవార్త :** ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో లక్షల కోట్లు అప్పుచేశారే కానీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పట్టణ మహాసభకు ముఖ్యఅతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర అమిత్‌షా జోడీలు దేశ ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తూ కార్పొరేట్లకు దాసోహం అంటూ దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాలే ముఖ్యమైనట్లు దేశ సంపద మొత్తం పెట్టుబడిదారులకు దోచిపెడు తుందని జంగాల విమర్శించారు.



కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ హాజరయ్యారు. వేములపల్లి శ్రీకృష్ణభవన్ సిపిఐపార్టీ కార్యాలయం వద్ద గల కామ్రేడ్ రావుల శివారెడ్డి విగ్రహానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పార్టీ కార్యాలయం వద్ద గల జెండాను సిపిఐ సీనియర్ సభ్యుడు బాపనపల్లి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అదానికి, కార్పొరేట్ సంస్థలకు దాసోహం అంటుందని దేశ ఆర్థిక వ్యవస్థను వారి దగ్గర తాకట్టు పెడుతుందని,ఆర్థికంగా భారతదేశాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కేంద్రంలో నితీష్,చంద్రబాబు సహకారంతో ఎన్డీఏ కూటమి అని చెప్పుకుంటూ వారిద్దరికి నరేంద్రమోడీ, అమిత్‌షాలు మొండి చెయ్యి చూపిస్తున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద అణగారిన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కేంద్రంలో మోడీ,

**-సిపిఐ పట్టణ నూతన కమిటీ,కౌన్సిల్ సభ్యుల ఎన్నిక**
**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పట్టణ కమిటిని ప్రకటించారు.**

సిపిఐ పట్టణ కార్యదర్శిగా అన్నవరపు ప్రభాకర్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిగా నంద బ్రహ్మేశ్వరరావు,పట్టణ కమిటి సభ్యులుగా చిన్ని సత్యనారాయణ,ఉడత శ్రీనివాసరావు, ఆకురాతి శ్రీనివాసరావు,ఎస్కే సుభాని,నందం చిన్న,ఆహ్వానితులుగా పత్తేవరపు శివప్రసాద్, అనంతరం కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.,పట్టణ మహాసభకు ముందుగా మృతవీరులకు సంతాపాన్ని తెలియజేశారు. నూతన పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాయని ఆయన అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలపై ఎర్రజెండా ఎప్పుడు గళమెత్తుతుందని పేద అణగారిన వర్గాలకు అండగా ఉంటానని తెలియజేశారు. పార్టీబలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఒక బాధ్యతగా తనకిచ్చిన పదవికి వన్నె తెస్తానని ఈ సందర్భంగా అన్నవరపు ప్రభాకర్ తెలియజేశారు.

## సూపర్‌సిక్స్‌తో పాటు ప్రజల కోసం రానున్న కాలంలో చంద్రబాబు ఎన్నో మంచిపనులు చేస్తారు

### -సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాల హామీలతో పాటు, ప్రజలకు ఇవ్వని హామీలను కూడా చంద్రబాబు అమలుచేస్తున్నారని, రానున్న కాలంలో పేద ప్రజల సంతోషం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఎన్నో మంచిపనులు చేస్తారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా పట్టణంలోని 21,23,24 వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజలతో ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఇతర సిబ్బంది పనితీరుపై ప్రత్తిపాటి ప్రజలను అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం పిర్యాదులపై అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి వారికి ఆ పథకం వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రజలు చెప్పిన అంశంపై స్పందిస్తూ మురుగు కాలువలలో పూడిక తీయటాన్ని ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారని ప్రత్తిపాటి మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నించారు. వర్షాకాలంలో రోడ్లపై ఎక్కడా వర్షపు నీరు నిలవకూడదని, మురుగునీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా కాలువలను శుభ్రం చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. స్వార్ధపరులు, దోపిడిదారులను ప్రజలు దూరం పెట్టాలని, పనిచేసే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, ఇనగంటి జగదీష్‌బాబు,గంజి మోహన్, కంచర్ల శ్రీనివాసరావు, కనమర్లపూడి రమేష్, మసాలా సాంబయ్య, సయ్యద్ మస్తాన్‌వలి, తెల్లబాటి మోహనకృష్ణ, కంచర్ల వెంకటేష్, సిల్వర్ హరి, కాటాబత్తుని శ్రీనివాస్, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, పోతురాజు, తెలుగు మహిళా నాయకులు షేక్ జరీనా సుల్తానా, పోపూరి లక్ష్మీ, అమరా రమాదేవి, మిరియాల రత్నకుమారి, ఆయా వార్డులకు చెందిన పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.





## 10న రాష్ట్ర వ్యాప్తంగా మెగా పీటీఎం 2.0

బాపట్ల,జులై06,ప్రభాతవార్త: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా ఈ నెల 10వ తేదీన నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిఅన్నారు.ఆదివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా



మెగా పీటీఎం 2.0 కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆయన విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్‌టీచర్ మీటింగ్ (పిటిఎమ్) ద్వారా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆయన అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వ యంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించా లన్నారు.సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థి కి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు.పాఠశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రుల సలహాలు,సూచనలు కూడా తీసుకో వాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు.

## ఘనంగా సుపరిపాలనలో తొలి అడుగు

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గాయంవారిపాలెం, ఆరెమండ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. దక్కుతుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారన్నారు. గత పాలకుల హయాంలో నియోజకవర్గం పూర్తిగా వెనుకబాటు తనానికి గురైందన్నారు. ప్రజలందరూ గమనించాలని అందరికీ



ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని వాగ్దానాలను చాలా వరకు అమలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాగ్దానాలను కూడా త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అని చెప్పారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్ళల్లో అందిస్తున్న ఘనత కూటమికే మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రు రామారావు, గనిపిశెట్టి రామకృష్ణ, సొపాటి వెంకట్రావు, చలమశెట్టి సీతారామయ్య, మున్నంగి సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరావు, ఈమని సుధాకరరెడ్డి, గరిగంటి సాయిబాబు, దుర్గంపూడి శ్రీనివాసరావు, అద్దేపల్లి సురేష్, తన్నీరు శ్రీమన్నారాయణ తదితరులున్నారు.

## గొప్ప దేశభక్తుడు,దార్శనిక నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్

గుంటూరు కల్చరల్,జూలై 6,ప్రభాతవార్త : దేశప్రజలందరి చేత బాబూజీ అని పిలిపించుకునే గౌరవం దక్కిన జగ్జీవన్‌రామ్ గొప్ప దేశభక్తుడు,మానవీయమూర్తి,దార్శనిక నాయకుడని అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో విశ్లేషకులు ఎస్.సదాశివమ్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో ఒకరుగా పేరుగాంచిన బాబూ జగ్జీవన్‌రామ్ సమానత్వం,సౌభ్రాతృత్వం ప్రాతిపదికనే దేశసమైక్యత సాధ్యపడుతుందని చాటిన జాతీయవాది అన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ 28ఏళ్ళకే బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపికై జగ్జీవన్ రామ్ 4దశాబ్దాలపాటు పార్లమెంటేరియన్‌గా కొనసాగారన్నారు.కేంద్రంలో కార్మికశాఖ మంత్రిగా,రైల్వే మంత్రిగా,రక్షణమంత్రిగా, వ్యవసాయమంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.కార్యక్రమంలో రాజన్న మాస్టారు,జోస్పిన్,రాఘవరావు తదితరులు బాబూ జగ్జీవన్‌రామ్ కి ఘనంగా నివాళులర్పిస్తూ మాట్లాడారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎంపి,ఎమ్మెల్యే

మాచర్ల, జులై 6 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ



లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు పాల్గొని ఏడాది పాలనలో టీడీపీ సాధించిన విజయాలను, సంక్షేమ ఫలాలను గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5.83 కోట్లతో నూతన భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విజయపురిసౌత్, జులై 6 ప్రభాతవార్త: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని ఏపీఆర్‌జేసీ కళాశాలలో రూ.583 కోట్లతో నూతనంగా నిర్మించే భవనాలకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రదేశంలో ఉన్న ఏపీఆర్‌జేసీ కళాశాల ఎంతో ప్రతిష్టాత్మకమైందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న ఈ కళాశాలకు మళ్లీ పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అధ్యాపకులు తమ వృత్తిని ఉద్యోగంగా భావించకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. మన ఊరు మన బడి పేరుతో నియోజకవర్గంలో త్వరలో చేపట్టే వినూత్న కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల పూర్వవిద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈడబ్ల్యూ ఐడీసీ ఛైర్మన్ ఎస్.రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ సరోజిని, పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ వీరనంది, సైదాంరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, జనసేన అధ్యక్షుడు రాహుల్, శేరెడ్డి గోపిరెడ్డి, బోయ గోపిరెడ్డి, మైలపల్లి అప్పలరాజు, గంటా ధనుంజయరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో చెన్నకేశవునికి ప్రత్యేక పూజలు

ములుకుదురు(పొన్నూరు), జూలై 6,ప్రభాతవార్త: మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూనీలా రాజ్యలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకస్వాములు మూలవిరాట్‌లకు, ఉత్సవ మూర్తులకు పంచామృత స్నపన తిరుమంజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి తులసీదళార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తులసీ మాలలతో స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఈ అలంకరణలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాద వినియోగం జరిగింది. దేవాలయం కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు నేతృత్వంలో జయదేవ్ భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీనారాయణ తీర్థుల తరంగ గానార్చన

గుంటూరు కల్చరల్,జూలై 6,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజస్వామి మందిరం,త్యాగరాజస్వామి కళావేదికపై ఆదివారం ఉదయం గాయత్రి మహిళా సంగీత సన్మండలి అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ల ఆధ్వర్యంలో శ్రీనారాయణ తీర్థుల జయంతి మహోత్సవాలు జరిగాయి.తొలుత భారతీయ విద్యాభవన్ గౌరవ కార్యదర్శి పి.రామచంద్రరాజు శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘ కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.శ్రీనారాయణ తీర్థ తరంగాలను తొలుత ఎం.వై.శేషురాణి,పి.లలితాదేవి,డాక్టర్ కె.మృణాళిని,ఎం.మాధవి కృష్ణ,జి.శ్రీవల్లి శ్రావ్యంగా గానం చేశారు.అనంతరం నిర్విరామంగా కొనసాగిన గానార్చన అనేకమంది స్థానిక కళాకారులు గానార్చానలో పాల్గొని నారాయణ తీర్థుల వారిని సేవించుకున్నారు.వీనుల విందుగా సాగిన గానార్చనకు వయోలిన్ పై చావలి శ్రీనివాస్,విజయవాడ,మృదంగంపై కామరాజు కిషోర్ నిర్విరామ వాయ్యిద సహకారాన్ని అందించారు.ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజరాజేశ్వరీ,మాధవపెద్ది మీనాక్షి,పాటిబండ లలితాదేవి,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి,కోశాధికారి విజయలక్ష్మీ, కళాకారులను,అతిధులను ఘనంగా సత్కరించారు.



## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

కర్లపాలెం,జులై06,ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు రాష్ట్ర వ్యాప్తంగా నిస్వార్థంగా సేవలు అందిస్తూ, పేద బడుగు బలహీన వర్గాల వారికే కాకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తాము ఉన్నాము అంటూ సహాయ కార్యక్రమాలు చేపడుతున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లాంటి నిస్వార్థ సేవా సంస్థలను ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది అని ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాల విస్తరణలో భాగంగా కర్లపాలెం మండలం లో ఏర్పాటు చేయబోయే నూతన సంస్థ కార్యక్రమాల గురించి మేధావులతో ఏర్పాటు చేసిన చర్చాగోష్టి కార్యక్రమంలో పాల్గొని తన సూచనలు సలహాలు తెలియజేసి, కర్లపాలెం ప్రాంతంలో కూడా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు అనే ఆలోచనతో ముందుకు వచ్చిన ఆ సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు మరియు శుభా కాంక్షలు తెలియజేశారు.కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావుకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల శాఖ ఛైర్మన్ డాక్టర్ శరత్ బోస్ తమ సభ్యులతో కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు భూపతిరావు మాస్టారు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవాధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు హరిప్రసాద్, జనరల్ సెక్రటరీ ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, సూరిబాబు, నాయకులు ఇక్కుర్తి లక్ష్మీ నరసింహ రవికుమార్, పోలీసురావు, బొమ్మనబోయిన సాంబశివరావు, తూనుగుంట్ల సుబ్బారావు, లలిత్ బాబు, రాము, మాజీ సర్పంచ్ బన్నారావురి శ్రీనివాసరావు మొదలగు వారితో పాటు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకదశి పర్వదినం

### భక్తులతో కోటప్పకొండ కిటకిట

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : మండలంలో ఆదివారం ఘనంగా తొలి ఏకదశి పర్వదినం వేడుకలు నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాలలోని ఆలయాల్లో దేవతా మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు, పూజలు జరిపించారు. మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసియున్న త్రికోటేశ్వరునికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక అలంకరణలు,అభిషేకాలు, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది స్వామిని దర్శించుకున్నారు. అదే విధంగా నాగేంద్రుని పుట్ట,మెట్ల మార్గం, ధ్యానశివుడు, ఘాట్ రోడ్డులోని పర్యాటక కేంద్రంలో భక్తులు సందడి చేసారు. మహిళలు మెట్ల పూజలతో పాటు పొంగుళ్ళు పొంగించి మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ ఇవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో త్రికోటేశ్వరస్వామి దర్శనానికి ప్రత్యేకక్యూలైన్లు ఏర్పాటు చేసారు.



**త్రికోటేశ్వరుని దర్శించుకున్న టిడిపి నాయకులు** : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి తదితరులు తమ కుటుంబసభ్యులతో కలిసి త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇవోచంద్రశేఖర్‌తో కలిసి క్యూలైన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు కోటప్పకొండలో స్వామి దర్శనానికి తరలి వచ్చిన లక్షాలాది మంది భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను అధికారుల సహాకారంతో ఏర్పాటు చేసామన్నారు. క్యూలైన్లు, మంచినీటి వసతి, ప్రసాదాల వితరణ, ఉచిత భోజన సదుపాయాలు కల్పించామన్నారు. అదే విధంగా గిరిప్రదిక్షణ మార్గంలో భక్తులు ఎక్కడ ఇబ్బంది పడకుండా మంచినీరు అందుబాటులో ఉంచామన్నారు. త్రికోటేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని త్రికోటేశ్వరునికి పూజలు నిర్వహించామని టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తెలిపారు.

## తెదేపా ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

మంగళగిరి, జులై 6, ప్రభాతవార్త: దళితుల ఆశా జ్యోతి, భారతదేశ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఆదివారం ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు కట్టెపోగు ఉదయ భాస్కర్ మాట్లాడుతూ దళిత గిరిజన, పేద బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించి వారి అభివృద్ధి కోసం డాక్టర్ బాబు జగజ్జీవరామ్ చేసిన కృషిని ఎప్పటికి మరవకూడదని అన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పాకిస్తాన్ తో



యుద్ధం వచ్చినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగత్ జీవన్ రామ్ ఎంతో ధైర్యంతో, సమయస్ఫూర్తిగా వ్యవహరించి విజయం సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో బాబు కీలక పదవుల్లో పని చేశారన్నారు. మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాబు జగజ్జీవన్ రామ్ ఆహార ఉత్పత్తి పెంపొందించుటకు ఎంతో కృషి చేశారన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ కేంద్రంలో ఏ పదవిలో ఉన్న ఆ పదవులకే వన్నె తెచ్చి పెట్టిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరు మైనర్ బాబు,టిడిపి మండల ఉపాధ్యక్షులు కొమ్మ సుకుమార్, రావూరి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు కనువిందు చేసిన చందనాలంకరణ

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామివారికి చందనాలంకరణ చేశారు. అతిపెద్ద శ్రీ వేంకటేశ్వరస్వామి మూలవిరాట్‌కు చందనాన్ని పూశారు. అర్చకస్వామి నారాయణం భరద్వాజ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలపాటి అనిల్‌కుమార్ స్వామివారికి అవసరమైన చందనాన్ని కానుకగా సమర్పించి అలంకరింప చేశారు. ఈ చందనాలంకరణలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలి ఏకాదశి పర్వదినం నాడు విశేషాలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వసుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందులో భాగంగా ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలకు ఏతెంచారు. స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కమిటి ఛైర్మన్ కోటా రవిశంకర్ పర్యవేక్షణలో కార్యదర్శి కొల్లిపర రమేష్‌బాబు, కోశాధికారి అవ్వారు ఆంజనేయులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## శ్రీసాయినాధ సన్నిదానంలో గురు పూర్ణిమ వేడుకలు

గుంటూరు కల్చరల్,జూలై 6,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని శ్రీ సాయినాధ సన్నిధానంలో గురు పూర్ణిమ ఉత్సవాల మూడవ రోజు తొలి ఏకాదశి సందర్భంగా సాయినాధునికి విశేషాభిషేకాలు,అర్చనలు జరిగాయి.మందిరంలో శ్రీసాయి సత్యవ్రతాలు శాస్త్ర బద్ధంగా



నిర్వహించారు.వందలాది భక్తులు సాయినాధుని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాయినామ సప్తాహం మూడవరోజు కొనసాగింది.కార్యక్రమాలను ఆలయ గౌరవాధ్య క్షులు యడ్లపాటి అశోక్‌కుమార్,అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య,మొవ్వ సంజీవరావులు పర్యవేక్షించారు. సోమవారం ఉదయం 9గంటలకు సాయి సచ్ఛరిత్ర పారాయణం నిర్వహిస్తారు.


## పెంపుడు జంతువులకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు

కారంపూడి, జులై 6 ప్రభాతవార్త: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కారంపూడి పట్టణంలోని పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలు, పిల్లులకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ అందించారు. ఈ కార్యక్రమాన్ని పశువైద్యశాల అధికారి డాక్టర్ దిలీప్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ ఉచిత టీకా కార్యక్రమంలో భాగంగా మొత్తం 100 పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ వేశామన్నారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది బొగ్గవరపు బ్రహ్మం, అజయ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# మ్యాడ్‌మ్యాన్ థియరీతో ట్రంప్ దూకుడు..

## అంతుచిక్కని అమెరికా అధ్యక్షుడి వైఖరిపై ప్రపంచదేశాల విమర్శలు!



**వాషింగ్టన్,జూలై 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి అధ్యక్ష పదవిలో అనుసరిస్తున్న అనూహ్య వైఖరి ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇరాన్‌పై దాడి చేస్తారా అని గత నెల అడిగినప్పుడు, "చేయొచ్చు, చేయకపోవచ్చు. నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చలకు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు ప్రపంచాన్ని నమ్మించి, ఆ తర్వాత ఉన్నట్లుండి బాంబులతో విరుచుకుపడ్డారు. ఇదే ఆయన నూతన విదేశాంగ విధానం. రాజకీయ నిపుణులు దీనిని 'మ్యాడ్‌మ్యాన్ థియరీ'గా అభివర్ణిస్తున్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు చెందిన ఒక ప్రొఫెసర్ ప్రకారం, "రిచర్డ్ నిక్సన్ తర్వాత అత్యంత కేంద్రీకృత విదేశాంగ విధానాన్ని ట్రంప్ రూపొందించారు. దీనివల్ల అన్ని నిర్ణయాలు ట్రంప్ వ్యక్తిగత అభిరుచులు, స్వభావంపైనే ఆధారపడి ఉంటాయి." తన అంతుచిక్కని తత్వాన్ని ట్రంప్ ఒక రాజకీయ ఆస్తిగా, వ్యూహాత్మక అస్త్రంగా మార్చుకున్నారు. తాను మానసికంగా ఎలాంటి చర్యకైనా సిద్ధమని శత్రువులను నమ్మించి, వారి నుంచి ప్రయోజనాలు పొందడమే ఈ సిద్ధాంతం యొక్క ముఖ్యఉద్దేశం. ట్రంప్ విధానం మిత్రదేశాలపై బాగానే పనిచేస్తోందనడానికి నాటో దేశాలే నిదర్శనం. నాటో చార్టర్‌లోని ఆర్టికల్ 5 ప్రకారం ఒక దేశంపై దాడి జరిగితే అన్ని సభ్యదేశాలు రక్షించాలి. ఈ నిబద్ధతపైనే ట్రంప్ మొదట సందేహాలు రేకెత్తించారు. కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా కలవాలని అవమానించారు. డెన్మార్క్ పరిధిలోని గ్రీన్‌లాండ్‌ను సైనిక బలంతో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో భయపడిన నాటో సభ్యదేశాలన్నీ తమ రక్షణ వ్యయాన్ని జీడీపీలో 2.5 నుంచి ఏకంగా ఐదుశాతానికి కి పెంచాయి. దశాబ్దాలుగా ఏ అమెరికా అధ్యక్షుడు సాధించలేనిది ట్రంప్ సాధించారని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే లాంటి నేతలు ఆయన్ను పొగడ్తలతో ముంచెత్తారు. అయితే, ఈ మ్యాడ్ మ్యాన్ థియరీ శత్రుదేశాలపై పనిచేస్తుందా అన్నదే అసలు ప్రశ్న. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ట్రంప్ బెదిరింపులకు గానీ, పొగడ్తలకు గానీ లొంగడం లేదు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపేందుకు పుతిన్ సిద్ధంగా లేరని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు. ఇక ఇరాన్ విషయంలో ట్రంప్ తీసుకున్న అనూహ్య నిర్ణయం మరింత ఎదురుదెబ్బ తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా దాడితో ఇరాన్ మరింత పట్టుదలగా అణ్వాయుధాన్ని తయారుచేసుకునే అవకాశం ఉందని బ్రిటన్ మాజీ విదేశాంగ మంత్రి విలియం హేగ్ అభిప్రాయపడ్డారు. సద్దాం హుస్సేన్, గడాఫీలకు పట్టిన గతే తమకు పట్టకూడదంటే అణ్వాయుధం ఎకైక మార్గమని ఇరాన్ భావించవచ్చని పేర్కొంటున్నారు. ట్రంప్ అనూహ్య వైఖరి వల్ల మిత్రదేశాలు తాత్కాలికంగా లొంగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాపై నమ్మకాన్ని కోల్పోతున్నాయి. అమెరికాను నమ్మదగిన మధ్యవర్తిగా చూడలేని పరిస్థితి వస్తోందని, ఇది అమెరికా ఏకాకిగా మిగిలిపోయే ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, ఐరోపా దేశాలు రక్షణ పరంగా అమెరికాపై ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మొత్తం మీద, ట్రంప్ అంతుచిక్కని అస్త్రం కొందరిపై పనిచేస్తున్నా, దీర్ఘకాలంలో అమెరికా విశ్వసనీయతను దెబ్బతీసి, ప్రపంచ రాజకీయ సమీకరణాలను శాశ్వతంగా మార్చేస్తుందన్నప్రచారం ప్రపంచదేశాల్లో పతాకస్థాయిలో కొనసాగుతోంది.

## దలైలామా నిర్ణయానికే భారత్ మద్దతు

### ఆయన వారసుని ఎంపిక విషయంలో స్పష్టం చేసిన కేంద్రమంత్రి రిజిజు

**న్యూఢిల్లీ, జులై 6:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంలో బయటి శక్తుల జోక్యాన్ని సహించేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు. ప్రాచీన విజ్ఞానానికి, ఆధునిక ప్రపంచానికి మధ్య ఆయనొక సజీవ వారధి" అని కొనియాడారు. ఖిఆర్యభూమిఖిగా భావించే మన దేశంలో ఆయన ఉండటం మనందరికీ ఆశీర్వాదమని పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ, "మేం మా దేశాన్ని కోల్పోయి, భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ ఇక్కడి నుంచే ఎంతో మందికి సేవ చేయగలుగుతున్నాను. తన వారసుడిని, తాను స్థాపించిన భారత ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' ఎంపిక చేస్తుందని, ఇందులో బయటిశక్తుల జోక్యం ఉండదని దలైలామా ఇప్పటికే తేల్చిచెప్పడం గమనార్హం. షిమ్లా సమీపంలోని దోర్జిడాక్ మొనాస్టరీలో కూడా టిబెటన్ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# బుద్ధుని బోధనలతోనే సన్మార్గం

### పుట్టిన రోజు సందేశంలో దలైలామా



**ధర్మశాల, జులై 6:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తన 90వ పుట్టినరోజు సందర్భంగా హృదయపూర్వక సందేశాన్ని ఎక్స్‌లో పంచుకున్నారు. కరుణ, జాలి కలిగిన మంచి హృదయంతో జీవించడం వల్ల మనశ్శాంతిని పొందగలం అని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల అనే కొండ పట్టణంలో నివసించే దలైలామా తాను ఒక సాధారణ బౌద్ధ సన్యాసినని, పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఇష్టం లేదని అన్నారు. నా 90వ పుట్టిన రోజు సందర్భంగా టిబెట్‌తో సహా అనేక ప్రదేశాలలో శ్రేయోభిలాషులు పుట్టిన రోజు వేడుకల కోసం గుమిగూడుతున్నారని నేను అర్థం చేసుకున్నాను. మీలో చాలామంది కరుణ, పరోపకారానికి ఉన్న ప్రాముఖ్యాన్ని హైలైట్ చేసే కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నారని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీరు నా పుట్టినరోజును దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున నేను కొన్ని ఆలోచనలను పంచుకోవాలనుకుంటున్నాను. మానవ విలువలు, మత సామరస్యాన్ని ప్రోత్సహించడం, మనస్సు భావోద్వేగాల పనితీరును వివరించే పురాతన భారతీయ జ్ఞానం టిబెటన్ సంస్కృతి వారసత్వంపై దృష్టి పెట్టడం వంటి నా నిబద్ధతలపై నేను దృష్టి సారిస్తాను. మనశ్శాంతి కరుణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రపంచానికి దోహదపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బుద్ధుని బోధనలు, శాంతిదేవ వంటి భారతీయ గురువుల ద్వారా తన దైనందిన జీవితంలో దృఢ సంకల్పం, ధైర్యాన్ని పెంపొందించుకుంటానని పేర్కొన్నారు. మరోవైపు, ప్రధాని మోదీ దలైలామా 90వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రెజిల్‌లోని రియో డిజనీరోలో ఉన్న ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దలైలామా మంచి ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేస్తున్నాం. దలై లామాకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడంలో నేను 1.4 బిలియన్ల భారతీయులతో కలిసి ఉన్నానని ప్రధాని మోదీ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణకు శాశ్వత చిహ్నంమని, మతాలకు అతీతంగా ఇచ్చే సందేశాలు ప్రజలను ప్రభావితం చేస్తుందన్నారు. అదే సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా దలైలామాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో ఆయన స్ఫూర్తిని నింపుతూనే ఉండాలని ఆయన అన్నారు.

## దలైలామా వారసుని ఎంపికలో పూర్తిగా చైనాకే అధికారం

### భారత్‌లో చైనా రాయబారి జుఫెయిహాంగ్

**న్యూఢిల్లీ, జులై 6:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా పునర్జన్మ అంశంపై మరోసారి వివాదం రాజుకుంది. ఈ విషయంలో దలైలామాకు ఎలాంటి అధికారం లేదని, ఆయనే తుది నిర్ణయం తీసుకోలేరని భారత చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా వైఖరిపై భారత ప్రభుత్వం, టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా స్పందించాయి. టిబెటన్ బౌద్ధమతంలో లివింగ్ బుద్ధా పునర్జన్మ అనేది 700 ఏళ్లకు పైగా కొనసాగుతున్న ఒక చారిత్రక, మతపరమైన సంప్రదాయమని ఫెయిహాంగ్ తన ఎక్స్ ఖాతాలో తెలిపారు. ఈ వ్యవస్థను కొనసాగించాలా వద్దా అని నిర్ణయించే అధికారం 14వ దలైలామాకు లేదని ఆయన స్పష్టం చేశారు. చైనా చట్టాలు, మతపరమైన ఆచారాల ప్రకారమే పునర్జన్మ ప్రక్రియ జరగాలని చైనా విదేశాంగ శాఖ కూడా గతంలోనే తేల్చిచెప్పింది. చైనా వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. మత విశ్వాసాలు,నమ్మకాలకు సంబంధించిన విషయాల్లో తాము జోక్యం చేసుకోబోమని విదేశాంగ శాఖఅధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అయితే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాత్రందీనిపై భిన్నంగా స్పందించారు. దలైలామా పునర్జన్మ పూర్తిగా మతపరమైన అంశమని, దీనిపై నిర్ణయం తీసుకునే హక్కు కేవలం ఆయనకు,బౌద్ధ సంప్రదాయాలకు మాత్రమే ఉందని స్పష్టంచేశారు. ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని ఆయన అన్నారు. ఆదివారం 90వ పుట్టినరోజు తరుణంలో ఈ వివాదం మళ్లీతెరపైకి రావడం గమనార్హం. ఇదిలా ఉండగా, చైనా చర్యలను టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. టిబెటన్ల గుర్తింపును చెరిపేసేందుకు చైనా "సాంస్కృతిక మారణహోమానికి" పాల్పడుతోందని ప్రవాస ప్రభుత్వ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ ఆరోపించారు.

## శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ లేకుంటే కాశ్మీర్ భారత్‌లో కలిసేదేకాదు..

### గుజరాత్‌లో హోంమంత్రి అమిత్‌షా



**ఆనంద్(గుజరాత్), జూలై 6:** భారతీయ జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకపోతే కశ్మీర్ భారత్‌లో కలిసేది కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా గుజరాత్ లోని ఆనంద్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశానికి ముఖ్యంగా జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370ఆర్టికల్‌ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. కశ్మీర్‌కు స్వయంతప్రతిపత్తి కల్పించకుండా భారత్‌లోనే పూర్తిగా విలీనం చేయాలని వాదించారు. ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. 1901లో బెంగాల్‌లో పుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాద నాయకుడు. దేశ ప్రజలు ఆయనను జమ్ముకశ్మీర్‌తో అనుసంధానిస్తున్నారు. అది నిజమే ఎందుకంటే ఆయన లేకపోతే కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛలెంగే అంటూ నినాదాలు చేస్తూ కశ్మీర్ కోసం తనప్రాణాలను అర్పించారు. అలాగే బెంగాల్ ఈ రోజున భారత్‌లో భాగంగా ఉండటానికీ కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, స్వామి ప్రణవానందకే పూర్తి క్రెడిట్ చెందుతుంది అని అమిత్‌షా అన్నారు. ఇక 10 మందితో ప్రారంభించిన భారతీయ జనసంఘ్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అమిత్‌షా పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గాన్ని బుజ్జగించే విధానానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. ఇది భారతీయ సంస్కృతి, ప్రయోజనాలకు కోసం అంకితమైన పార్టీగా దీనిని తీసుకొచ్చారు. నాడు 10మందితో ప్రారంభమై, నేడు 12 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ సందర్భంగా ఆయనకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాఖి అని అమిత్ షా చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, జవహర్‌లాన్ నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల, సరఫరా శాఖ మంత్రిగా చేరారు. ఆ పదవిలో ఉండగా, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, సింద్రి ఫర్టిలైజర్ కార్పొరేషన్, హిందుస్థాన్ వంటి దిగ్గజ సంస్థలుప్రారంభించి, భారత పారిశ్రామిక వృద్ధికి బలమైన పునాది వేసే సంస్థలను స్థాపించారు. ఆ తర్వాత వచ్చిన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామాచేసి 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. లియాకత్ అలీఖాన్‌తో జరిగిన దిల్లీఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముఖర్జీ 1950,ఏప్రిల్ 6న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామాచేశారు.1953లో కశ్మీర్‌లో సందర్శించేందుకు వెళ్లినప్పుడు అక్కడు అరెస్ట్ చేశారు. జైలులో ఉండగానే జూన్ 23న మరణించారు.

## ఆస్తికోసం అత్తను చంపించిన కోడలు!



**లక్నో, జూలై 6:** ఒక మహిళ ఆస్తి కోసం తన అత్తను చంపింది. ఆమె నగలను చోరీ చేసింది. మహిళ సోదరి, ఆమె ప్రియుడు దీనికి సహకరించారు. ఈ హత్యపై దర్యాప్తు చేసిన పోలీసులు షాక్ అయ్యారు. అత్తను చంపిన కోడలికి ఆమె భర్త సోదరులతో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుసుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 24న కుంహారియా గ్రామానికి చెందిన 54 ఏళ్ల సుశీలా దేవి ఆమె ఇంట్లో అనుమానాస్పదంగా మరణించింది. రూ.8 లక్షల విలువైన ఆమె నగలు చోరీ అయ్యాయి. కాగా, కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కోడలైన పూజ తన సోదరి కమల, ఆమె ప్రియుడు అనిల్ వర్మతో కలిసి అత్త సుశీలా దేవిని హత్య చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో పూజ, ఆమె సోదరిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న అనిల్ నగలు అమ్మేందుకు ప్రయత్నించగా ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. చోరీ చేసిన నగలు, తుపాకీ, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఉమ్మడి భూమిలోని తన వాటా అమ్మి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు వెళ్లాలని పూజ భావించిందని పోలీస్ అధికారి తెలిపారు. అత్త సుశీలా దేవి అభ్యంతరం చెప్పడంతో ఆమె అడ్డు తొలగించుకునేందుకు సోదరి, ఆమె ప్రియుడితో కలిసి హత్య చేసిందని చెప్పారు. కాగా, పూజ భర్త మరణించడంతో ఝాన్సీలో ఉన్న మరిది కళ్యాణ్ సింగ్‌తో సహజీవనం చేసిందని పోలీస్ అధికారి తెలిపారు. ఆరేళ్ల కిందట అతడు చనిపోగా మరో మరిది సంతోష్‌తో కూడా సంబంధాన్ని ఆమె కొనసాగించిందని చెప్పారు. అతడి ద్వారా ఆడ పిల్లను కన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో తొమ్మిది నెలల కిందట సంతోష్ భార్య తన పుట్టింటికి వెళ్లిందని చెప్పారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## హిమాచల్‌ను ముంచెత్తిన వరదలు, 75కి పెరిగిన మృతుల సంఖ్య

**సిమ్లా, జూలై 6:** హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతి ప్రకోపానికి మండి జిల్లాలో మృతుల సంఖ్య 75కు చేరడం తీవ్ర విషాదాన్ని నింపింది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వానల కారణంగా కొండచరియలు విరిగిపడుతుండగా, మెరుపు వరదలతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ విపత్తు కారణంగారాష్ట్రంలో 240కి పైగా రహదారులు పూర్తిగామూతపడ్డాయి. వాటిలో అత్యధికంగా 176రోడ్లు ఒక్క మండి జిల్లాలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భారీ వర్షాలతో సహాయక చర్యలకుకూడా తీవ్ర ఆటంకం కలుగుతోందనిఅధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఒక్కరోజులోనే 115నుంచి 204 మిల్లీమీటర్ల అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.

## హత్యారోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్టు



**అహ్మదాబాద్, జూలై 6:** గుజరాత్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యాయత్నం తో పాటు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఆప్ ఎమ్మెల్యే అరెస్ట్ నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నర్మదా జిల్లాలోని దేడియాపడా నియోజకవర్గం పరిధిలో శనివారం ఒక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చైతర్ వాసవ ఇందులో పాల్గొన్నారు. సమన్వయ కమిటీలో సభ్యుడిగా తనను నియమించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సగ్బారా తాలూకా పంచాయతీ మహిళా అధ్యక్షురాలిని దుర్భాషలాడారు. కాగా, దేడియాపడ తాలూకా పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ జోక్యం చేసుకున్నాడు. దీంతో ఎమ్మెల్యే చైతర్ మొబైల్ ఫోన్ విసిరడంతో అతడి తలకు గాయమైంది. ఆ తర్వాత గ్లాస్‌తో దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే పగిలిన గాజు గ్లాస్ పెంకుతో తనను చంపుతానని ఎమ్మెల్యే చైతర్ వాసవ బెదిరించినట్లు పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ ఆరోపించాడు. అక్కడి నుంచి తప్పించుకుని వచ్చినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కార్యాలయంలోని కుర్చీని కూడా ఆ ఎమ్మెల్యే ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరోవైపు హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి వేళ ఎమ్మెల్యే చైతర్ వాసవను అరెస్ట్ చేశారు. దీంతో దేడియాపడాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యం లో జనం గుమిగూడటంపై ఆంక్షలు విధించారు.

### ఎలాన్ మస్క్ ప్రకటించిన

## 'ది అమెరికా పార్టీ'

### దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదు: మస్క్



**వాషింగ్టన్, జూలై 6:** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 'ది అమెరికా పార్టీ' స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని మస్క్ పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' కు ఆమోదం తెలిపితే కొత్త పార్టీ ప్రకటిస్తానని ఇటీవల మస్క్ చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అనుకున్నట్లుగానే ఆయన కొత్త పార్టీ పేరును వెల్లడించారు. గతంలో ఎక్స్‌లోనూ మస్క్ పార్టీ పెట్టే అంశంపై ఓటింగ్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80 శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ క్రమంలో అప్పట్లోనే 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెలవేరింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిష్ఠాత్మకంగా భావించి తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్‌ని ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజైన శుక్రవారం అధ్యక్షుడి సంతకంతో చట్టరూపు సంతరించుకుంది. ట్రిలియన్ల కొద్దీ డాలర్ల పన్ను మినహాయింపులతోపాటు 1.2 ట్రిలియన్ డాలర్ల విలువైన మెడిక్ ఎయిడ్, ఆహార కూపన్ల కోతకు ఉద్దేశించిన చట్టమిది. దీంతోపాటు వలస సేవల విభాగానికి ఇది మరిన్ని నిధులను అందించనుంది. కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనాల ప్రకారం పదేళ్లలో 3.3 ట్రిలియన్ల ద్రవ్య లోటును తీర్చనుంది. అదే సమయంలో 1.2 కోట్ల మంది ఆరోగ్య బీమాకు దూరమవుతారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ముగిశాక తొలిసారి కనిపించిన ఖమేనీ



**టెహ్రాన్, జూలై 6:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య 12 రోజులపాటు భీకర యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. రెండు దేశాలు హోరాహోరీగా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసుకున్నాయి. దాదాపు 12 రోజులపాటు ఈ యుద్ధం కొనసాగింది. 12 రోజుల తర్వాత రెండు దేశాలు కాల్పుల విరమణకు వచ్చాయి. 10 రోజుల కిందట ఈ ఒప్పందం జరిగింది. అయితే, యుద్ధం కారణంగా ఇరాన్ బాగా నష్టపోయింది. వందల మంది చనిపోయారు. యుద్ధంలో 900 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఎక్కడ కూడా కనిపించలేదు. చాలా రోజుల తర్వాత అయుతుల్లా బయట కనిపించారు. శనివారం మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారు. టెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ మసీదులో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన విడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విడియో అయతుల్లా కుర్చీ దగ్గరకు రాగానే అక్కడి జనం పైకిలేచి ఆయనకు జేజేలు కొడుతూ ఉన్నారు. ఆయన కుర్చీలో కూర్చున్నా జేజేలు మాత్రం ఆగలేదు. 41 సెకన్ల ఈ విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, అయతుల్లా ఖమేనీ 1989లో ఇరాన్‌లో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇరాన్ అణుబాంబు తయారీకి అమెరికా పూర్తి వ్యతిరేకంగా మారిపోయింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ దేశానికి పూర్తి మద్దతు ప్రకటించింది. ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు సైతం చేసింది.

## భారత్‌పై పాకిస్థాన్ పిఎం మళ్లీ విషపూరిత వ్యాఖ్యలు



**ఇస్లామాబాద్, జూలై 6:** పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మరోసారి భారతదేశంపై విషం కక్కారు. భారతదేశం రెచ్చగొట్టకుండానే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని, ప్రాంతీయ శాంతికి భంగం కలిగించడానికి పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మరోసారి కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. లష్కర్‌తో సంబంధం ఉన్న ఒక సంస్థ పహల్గామ్ దాడికి బాధ్యత వహించినప్పటికీ భారతదేశం సౌమ్యంగా ఉన్నట్లు నటిస్తూనే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపిం చారు. అలాగే గాజా, ఇరాన్‌లలో 'అమాయక ప్రజలను' లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆయన ఖండించారు. అజర్‌బైజాన్‌లో జరిగిన ఆర్థిక సహకార సంస్థ (ఇసిఒ) శిఖరాగ్ర సమావేశంలో చేసిన ప్రసంగంలో షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చింది.

అంతర్జాతీ వేదికపై పాకిస్థాన్ మరోసారి ఇండియాపై తన అక్కసు వెళ్లగక్కింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి దురదృష్టకరమని షెహబాజ్ అభివర్ణించారు. కానీ అదే సమయంలో భారతదేశం ప్రాంతీయ శాంతిని అస్థిరపరుస్తోందని ఆరోపించారు. కానీ, పాకిస్థాన్ ఉగ్రవాదులను ఎలా పెంచి పోషిస్తుందో ఆ దేశ సైన్యం ఉగ్రమూకలను రక్షించేందుకు శక్తివంచన లేకుండా ఎలా కృషి చేస్తున్నదో ప్రపంచానికంతా తెలిసిందే. నలుగురిలో నవ్వులపాలవుతామని తెలిసినా సిగ్గువిడిచి అంతర్జాతీయ వేదికలపై భారతదేశంపై నీచమైన ఆరోపణలు చేస్తూనే ఉంది దాయాది దేశం. ఒక పక్కఉగ్రవాదాన్ని భారతదేశంపైకి ఎగదోస్తూనే శాంతిమంత్రం పఠిస్తున్న పాక్ ప్రధాని షెహబాజ్ ధైర్యం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది.

**ఇజ్రాయెల్ దాడులను ఖండించిన షరీఫ్**

ఇరాన్‌పై ఇటీవల జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులను కూడా పాక్ ప్రధాని షరీఫ్ తీవ్రంగా ఖండించారు. దీనిని దురాక్రమణ చర్యగా అభివర్ణించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ జూన్‌లో ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుకార్యక్రమం తమ ఉనికికి ముప్పుగా మారుతుందని ఇజ్రాయెల్ భావించడమే కారణం. 12 రోజుల యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ పోరులో 600 మందికిపైగా ఇరానియన్లు మరణించారు.



## బ్యాంక్ ఆఫ్ లండన్ పక్కనే చైనా స్పై సెంటర్!

**లండన్, జూలై 6:** లండన్‌లో చైనా నిర్మించతలపెట్టిన భారీ దౌత్యకార్యాలయం ఇప్పుడు యుకెకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ విషయాన్ని డెయిలీ మెయిల్ పత్రిక కథనంలో పేర్కొంది. టవర్ లండన్ సమీపంలోని రాయల్ మింట్ వద్ద ఇది ఉండటమే దీనికి కారణం. గతంలో యుకె నిఘా సంస్థ ఎంఐ 5, స్కాట్లాండ్ యార్డ్ హెచ్చరించడంతో చైనా కార్యాలయానికి అనుమతులు నిలిపివేశారు. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. సున్నితమైన ఫైనాన్షియల్ సెంటర్ సమీపంలో చైనా దౌత్యకార్యాలయం నిర్మించడంపై బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా ప్రధానమంత్రి కార్యాలయానికి అభ్యంతరాలను పంపింది. చైనా దౌత్యకార్యాలయ స్థలం అత్యంత సమీపంలోనే మూడు భారీ డేటా సెంటర్లు, స్టాక్ ఎక్స్ఛేంజి కూడా ఉన్నాయి. చైనా చేపట్టిన నిర్మాణంలో బేస్‌మెంట్ సూట్లు, సొరంగం ఉన్నట్లు కూడా గతేడాది వార్తలొచ్చాయి. గూఢచర్యం కోసం అవసరమైన నిర్మాణాలు చేస్తోందని డెయిలీ మెయిల్ వెల్లడించింది. ఈ భవనంలోని కల్చరల్ ఎక్స్ఛేంజి విభాగాన్ని మాత్రం యుకె అధికారుల తనిఖీ నుంచి మినహాయించాలని చైనా అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా గూఢచర్యం కోసం వాడే వాటిని కల్చరల్ ఇంట్రెస్ట్స్, ఎక్స్ఛేంజిగా పేర్కొంటారని అమెరికాకు చెందిన మాజీ సెక్యూరిటీ అధికారి వెల్లడించారు.

**ఏమిటీ మెగా ఎంబసీ..**

2018లో బ్రిటన్ రాయల్ మింట్‌కు చెందిన 5.4 ఎకరాల భూమిని చైనా కొనుగోలు చేసింది. 1809-1967 మధ్యలో బ్రిటన్ రాయల్ మింట్‌లో ఇది భాగమే. అంతకుముందు బ్లాక్ డెత్‌ప్లేగు సమాధులు ఇక్కడున్నాయి. రాయల్ నేవీ కూడా కొన్నాళ్లు ఈ స్థలాన్ని వినియోగించుకొంది. ఇది టవర్ ఆఫ్ లండన్‌కు అత్యంత సమీపంలోనే ఉంది. బ్రిటన్ రాజకుటుంబం ఈ ప్రదేశాన్ని రియల్ ఎస్టేట్ డెవలపర్లకు విక్రయించింది. దీంతో చైనా కొనుగోలు చేయడం తేలికైంది. దీనిని ఐరోపాలోనే అతిపెద్ద దౌత్య కార్యాలయంగా నిర్మించాలని బీజింగ్ నిర్ణయించింది. ఇందులో 225 ఇళ్లు, కల్చరల్ ఎక్స్ఛేంజి భవనం కూడా ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది. వాషింగ్టన్ డిసిలోని దౌత్యకార్యాలయం కంటే ఇది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. కొన్ని నెలల క్రితం చైనా దౌత్యకార్యాలయం నిర్మాణంపై ఆందోళనలు కూడా జరిగాయి.

## ఆగస్టు 17 నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, జులై 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆగస్టు 27 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా ఆగస్టు 27న వినాయకచవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5న జరిగే ధ్వజావరోహణ కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 6న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 16న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు ఆగస్టు 27న వినాయక చవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 29న బంగారు నెమలివాహన సేవ, 30న మూషికవాహన సేవ, 31న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేషవాహనసేవ, సెప్టెంబర్ 1న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 2న గజవాహనసేవ(పగలు)సేవ, 3న రథోత్సవం, 4న భిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 5న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలో భాగంగా 6న అధికార నందివాహనసేవ, 7న రావణ బ్రహ్మ వాహనసేవ, 8న యాళి వాహనసేవ, 9న సూర్యప్రభ వాహనసేవ, 10న చంద్రప్రభ వాహనసేవ, 11న కల్పవృక్ష వాహనసేవ, 12న విమానోత్సవం, 13న పుష్పపల్లకిసేవ, 14న కామధేనువాహనం,15న పూలంగిసేవ, 16న తెప్పోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆదివారం ఉభయదారుల సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చించారు.

## ఇస్లామిక్ ఉగ్రవాదుల మూలాలపై సమగ్ర విచారణ

**పుంగనూరు రూరల్, జులై 6, ప్రభాతవార్త:** రాయచోటిలో పట్టుబడిన ఇస్లామిక్ ఉగ్రవాదుల యొక్క మూలాలపై సమగ్ర విచారణ జరపాలని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు పి అయూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లానేంద్రం రాయచోటిలో జిలేటిన అరెస్టు అయిన ఇస్లామిక్ ఉగ్రవాదులు అబూబకర్ సిద్దిక్,మహమ్మద్ అలీ యొక్క మూలాలపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించాలని సూచించారు. అరెస్టు కాబడిన ఇస్లామిక్ ఉగ్రవాదులు మరింత మంది స్లీపర్ సెల్స్ ఇస్లామిక్ ఉగ్రవాదులను తయారు చేసి ఉంటారని వీరి మూలాల పై పరిశోధన చేయాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలు సూరిపోసి సంఘవిద్రోహులుగా మార్చిఉండవచ్చునని బిజెపి అనుమానిస్తోంది. భారత దేశాని అస్థిరపరచే వ్యూహంలో భాగమే ఈ స్లీపర్ సెల్స్ ఉద్దేశమని.



దొరికిన ఇస్లామిక్ తీవ్రవాదులు ఆషామాషీ వ్యక్తులు కాదు అని వీరి గత చరిత్ర బట్టి తెలుస్తున్నది. ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు బి నరసింహులు ఆకారంగా గతంలో జిల్లాలో హిందూ సంస్థల కార్యకర్తలపై దాడులు చేసే ప్రయత్నం ప్రదర్శించిన జిల్లాపోలీసు అధికారులు, జిల్లాలో ఇస్లామిక్ తీవ్ర వాదం పై కూడా అదేరీతిన చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రమణ, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పచ్చి దగా చేసిన సిఎం

### మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఆగ్రహం



పాలసముద్రంలో ఇంటింటికి వంచన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి, వైకాపా నాయకులు.

**పాలసముద్రం, జులై 6 ప్రభాతవార్త:** సిఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ ఒక అందమైన అబద్దంను సృష్టించి ప్రచారం చేసి ప్రజలను పచ్చి దగా చేసి మోసం చేశారని మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి అన్నారు. రాష్ట్రంలో మోసం అనే పేరు వింటే సిఎం నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబునాయుడు అని ఆయన ఎద్దేవా చేశారు. పాలసముద్రంలో శనివారం సిఎం చంద్రబాబునాయుడు చేసిన మోసాలను గుర్తు చేస్తూ మాజీ డిప్యూటీ సిఎం ఇంటింటికి వంచన అనే కార్యక్రమం మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జ్ కృపాలక్ష్మీ, మండల వైకాపా అధ్యక్షులు తులసిరామదాస్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతున్నదని, కూటమి ప్రభుత్వంలో మోసగాళ్ళు ఎక్కువగా ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజలకు న్యాయం కోసం వైకాపా ముందుండి పోరాటం చేస్తోందన్నారు. కలెక్టర్, అధికారుల వద్దకు వెళ్ళినా సైతం న్యాయం జరగని పరిస్థితి ఉండటంతో కలనికట్టుగా వుండి సమస్యలను పరిష్కరించడానికి పోరాడ చూపాలన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన 9 కుటుంబాలు మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి సమక్షంలో వైకాపా పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అలాగే ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి జిడి నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసంపై ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించి ప్రజలందరికీ తెలియజేశారు.



## ధర్మరాజుల స్వామి ఆవరణలో హోరెత్తిన జనం

**శ్రీకాళహస్తి, జులై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన మహిళలు తండోపతండాలుగా తరలి వచ్చారు. ప్రతి ఏడాది ఇక్కడ దుర్యోధన దుశ్శాసన వధ సందర్భంగా పొంగళ్ళు పెట్టడం ఆనవాయితి. ఈ ఏడాది వేలాది మంది మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తమను చల్ల గా చూడాలని పంటలు విస్తారంగా పండి గాదెలు నిండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ పొంగళ్ళు పెట్టుకున్నారు.

## ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, జులై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా భారతం ఎప్పటికి ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్దాలు చేశారో అంశాన్ని కళ్లకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద



పడుతుంది.సత్యం, న్యాయమే ఎప్పటికి గెలుస్తుందనే సారాంశాన్ని భారతం బోధిస్తుంది. ధర్మాన్ని ఆచరించే వారికి ఎన్ని కష్టాలు,నష్టాలు ఎదురైనా అవమానాల్ని ఎదుర్కొన్నా చివరకు విజయం వారిదే అనే విషయాన్ని చక్కగా అవగాహన కల్పించేందుకు దోహద పడుతుంది.

## వైఎస్సార్సీపీ జాయింట్ సెక్రెటరీగా చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి


**పామిడి, జులై 6 ప్రభాతవార్త:**వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దుల పల్లి గ్రామానికి చెందిన చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తనను రాష్ట్ర



పార్టీ జాయింట్ సెక్రెటరీగా ఎన్నిక చేసి ఆదివారం నియామక ఉత్తర్వులను చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడినే అని తెలిపారు.

# ప్రజల కోసం తపించే ఉపముఖ్యమంత్రి పవన్

### కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల కోసం తపనపడే నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. ఆయనను విమర్శించే నైతికత వైకాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోని నాయకులు అధికారం పోగానే ప్రజల కోసం ఏదో చేసేస్తున్నామనే మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా 151 సీట్ల నుంచి 11 స్థానాలకు దిగజార్చినా పేర్ని నాని బుద్ధి రాలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలతో మమేకం అయి తెలుసుకున్నారా అని ప్రశ్నించారా, ప్రజల కష్టసుఖాలను తెలుసుకోలేకపోయారన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గురించి ఆలోచించకుండా వ్యక్తిగత స్వార్థంతో చేయడం వల్లే ఈ స్థితిలో వైసీపీ పార్టీ ఉందన్నారు.

# సిపిఐ బలహీనంతో పెరుగుతున్న అసాంఘిక శక్తులు

### మామిడి రైతులను కూటమి మోసం చేస్తోంది: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**తిరుపతి నూరు, జూన్ 6, ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ బలహీనపడటంతో అసాంఘిక శక్తులు ఆగడాలు పెరుగుతున్నాయని పార్టీ బలోపేతానికి పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు విస్తృతస్థాయి సభలు సమావేశాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో మహాసభల నిర్వహణ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదివారం తిరుపతిలో లెనిన్ నగర్ ప్రగతి నగర్ ఏబీ బర్ధన్ కాలనీ దేముడు కాలనీ శాఖ మహాసభలు సందర్భంగా ప్రగతి నగర్ కొత్త రోడ్డు బహిరంగ సభ ఎం రామకృష్ణ మునీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ మహాసభల ద్వారా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చెయ్యడానికి క్షేత్రస్థాయిలో ఆరోగ్యకరమైన కొత్త సభ్యత్వాలు నమోదు చేసి పాత సభ్యులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి చోట వంద జెండాలు, వంద చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలహీనపడటం వల్ల మతోన్మాదం పెరుగుతోందన్నారు. బెట్టింగు, రౌడీయిజం, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా వంటి అరాచక శక్తులు పెరిగిపోతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులు మారినా పాతవాళ్లే ప్రకృతి సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. గుజ్జు పరిశ్రమ యజమానులు సిండికేట్ అయ్యి తక్కువ ధరలకు కొంటుంటే ప్రభుత్వం 4 రూపాయలు ఇస్తాంలే అని కంటి తుడుపు ప్రకటనలు చేసి రైతులను మోసం చేయడం దుర్మార్గం అన్నారు. మామిడి తక్కువ ధరలకు కొన్న పరిశ్రమ యజమానులు జ్యూస్ తక్కువ ధరలకు విక్రయిస్తారా అని ప్రశ్నించారు.విద్యుత్ విషయం లో అంతర్జాతీయ స్థాయిలో అవినీతి జరుగుతుందన్నారు. ఇక్కడి విద్యుత్ వ్యవహారం న్యూయార్క్‌లో 27 వేల లక్షల డాలర్లు ఆదాని ద్వారా అప్పటి ముఖ్యమంత్రికి చేరిందని అన్నారు. అదే విషయమై కోర్టులో ప్రూవ్ అయితే శిక్షలు పడలేక పోగా లంచాలు వెనక్కి రాలేదన్నారు. ఈ బహిరంగ సభలకు ముందుగా దేవుడు కాలనీలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ లెనిన్ నగర్ శాఖలో సిపిఐ జిల్లా కార్యదర్శి మీ మురళి ప్రగతి నగర్ శాఖలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏ బి బర్ధన్ కాలనీలో పార్టీ సీనియర్ సభ్యులు లక్ష్మీలు ఎర్రజెండాలను ఎగురవేశారు సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కాలనీలో ఇంటికి ఒక చెట్టు చొప్పున చెట్లను పెంచాలని సూచించడంతో దేముడు కాలనీలో ఏబీ బర్ధన్ కాలనీలో జాతీయ కార్యదర్శి నారాయణ మొక్కలను నాటి ప్రారంభించారు. ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామనాయుడు, కే శివారెడ్డి, నగర కార్యదర్శి జె విశ్వనాథ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, బి నదియా, బండి చలపతి, ఉదయ్ శాఖ, కార్యదర్శులు సహాయ కార్యదర్శులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాణపండ 'శ్రీమాలిక' మహాద్భుతం

### సుసంపన్న రాష్ట్ర ప్రయోజనాలకు చేసిన ఈ మహాసంకల్పానికి ఐఏ వికె శీనా నాయక్ అభినందనలు

**ఇంద్రకీలాద్రి, జులై 6, ప్రభాతవార్త :** భారతీయ సనాతన ధర్మం ప్రసాదించిన సర్వ శ్రేయోమయమైన అపురూప అద్భుత అంశాలతో ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ రచనా సంకలనంగా అందించిన శ్రీ మాలిక మహాగ్రంథంలో వేదాది విద్యలు బలాలు నిండి వుండడం ప్రశంసనీయమని దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ శీనా నాయక్ అన్నారు. శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ మంగళకరంగా వైభవం శ్రీ మాలిక గ్రంథాన్ని దుర్గమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అనుష్ఠానబలం నిండిన మంత్ర విద్యల, స్తోత్ర విద్యలను పొందుపరిచి నాలుగు వందల పేజీల ఈ శ్రీమాలిక అమృత కలశాన్ని సుమారు ఐదువేల ప్రతులను శ్రీ దుర్గమ్మవారి అనుగ్రహంగా దర్శనానికి వచ్చిన దాతలకు, ఉన్నతాధికారులకు, న్యాయమూర్తులకు, రాజకీయ, సినీ ప్రముఖులకు ఉచితంగా బహుకరిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ల సంయుక్త సారథ్యంలో





ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ దుర్గమ్మ శ్రీ చరణాలకు దేవస్థానంలో సమర్పించిన ఈ గ్రంథాన్ని ప్రమురించ ముద్రించడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కిమ్స్ హాస్పిటల్ ఛైర్మన్ (డాక్టర్) బొల్లినేని కృష్ణయ్య, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, రచయిత పురాణపండ శ్రీనివాస్, వారాహి చలనచిత్ర అధినేత సాయి కొర్రపాటి, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమిషనర్ కె రామచంద్రమోహన్ ప్రోత్సాహంతో అతి అరుదైన అమ్మవార్ల వంద చిత్రాలతో పరమశోభాయమానంగా 'మంగళ ప్రత్యేక గ్రంథాన్ని శ్రావణమాసపు దేవస్థాన కానుకగా భక్తబృందాలకు అందిస్తామని ఆలయాధికారులు తెలిపారు. శుక్రవారం నుండే శ్రీమాలిక గ్రంథ వితరణను ఆలయ వర్గాలు ప్రారంభించాయి.

# భక్తిశ్రద్ధలతో జగన్మాతకు ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జులై 6, ప్రభాతవార్త:** జగన్మాత దుర్గమ్మ వారికి ఆదివారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమర్పించారు.

**దుర్గమ్మ సేవలో ఏపి డిజిపి:** దుర్గమ్మవారిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ప్రోటోకాల్ దర్శనాల నిలిపివేత:** భక్తుల తాకిడి ఎక్కువగా వున్నందున ఆదివారం ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 2 వరకు ప్రోటోకాల్ దర్శనాలను ఇఒ రద్దు చేశారు. దీంతో సామాన్య భక్తులకు త్వరగా దుర్గమ్మవారి దర్శనమయ్యింది. ఆలయ విఐపిలు స్వయంగా క్యూలైన్లను ఇఒ ఇచ్చిన ఆదేశాల మేరకు క్రమబద్ధీకరించడంతో భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకున్నారు.

**శాకంబరి ఉత్సవాలకొచ్చిన కూరలను పరిశీలించిన ఇఒ:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి 10 వరకు నిర్వహించబోయే శాకంబరి ఉత్సవాలకు భక్తులు సమర్పించిన కూరగాయలు,



పళ్ళు ఇఒ ఆదివారం పరిశీలించారు. వాటిని జాగ్రత్తగా భద్రపరిచి ఉత్సవాలకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. శాకంబరి ఉత్సవ నిర్వహణకు కావాల్సిన కూరగాయలు, పండ్లు, వీరారాలను ఇవ్వాలనుకునే భక్తులు విరివిగా విరాళాలివ్వాలన్నారు.

**లోకకళ్యాణార్ధం సూర్యోపాసన:** దుర్గమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన సేవను అర్చకులు లోకకళ్యాణార్థం ఆదివారం నాడు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యస్తుతి, అరుణ పారాయణ తదితర వేదమంత్ర పఠనాలు గావించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలందించారు.

## ఎయిమ్స్‌లో అత్యాధునిక కార్డియాలజీ సేవలు

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి ఎయిమ్స్ వైద్య శాలలో కార్డియాలజీ సేవలను ఎయిమ్స్ సంచాలకులు ఆహ్మద్ అహంతేమ్ శాంతాసింగ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యాధునిక ఇంటర్వెన్షనల్ ఇమేజింగ్ ప్లాట్‌ఫాం అయిన ఏడో తరం అజురియన్ బ్రైన్ట్ క్యాత్ ల్యాబ్ సిస్టం సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. దీని కోసం రూ.11 కోట్లు ఖర్చు చేయనున్నారు. గుండె సంబంధిత వ్యాధులకు వారంలో ఐదు రోజులు ఓపీ ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్సలు బుధవారం ప్రత్యేక ఓపి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇకపై కార్డియాక్,న్యూరో వాస్క్యులర్ చికిత్స కోసం రోగులు దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు.కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంటెంట్ ఏకర్ నగరాజ్,వైద్యులు అమిత గణేష్,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి పంచాయితీరాజ్ సమస్యలు

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళానని ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.,ఏపీ పంచాయితీరాజ్ వ్యవస్థను అత్యంత శక్తివంతంగా రూపొందించాలనే కృతనిశ్చయంతో సీఎం చంద్రబాబు ఉన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి 'పల్లె పండుగ' పేరుతో రూ.వేల కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1160 కోట్లు విడుదల చేసి సర్పంచులు,ఎంపీటీసి సభ్యులకు గౌరవ వేతనం కోరుతూ సిఎంకు వినతిపత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు.

## అందరూ సుఖసంతోషాలతో ఉండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని సిఎం ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడి,పాడి పంటలతో రాష్ట్రం కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఆషాఢ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.ఈ ఏకాదశి నుండి పండుగలన్నీ ప్రారంభమవుతాయని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్ళే రోజు అని, ఈ ఆషాఢ శుద్ధ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. శ్రీ మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## తొలి ఏకాదశికి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. ఉండ్రాజవరంలో కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వశుభాలు కలుగుతాయని,ఆశ్లేశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణం లోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లు: మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జులై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లను ఏపీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చదివిస్తున్న టీచర్లకు అభినందనలు.'ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేద్దాం.పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు మధుబాబు, రాజేంద్ర ప్రసాద్, కరుణాకర్‌రావుకు 'హ్యాట్సాఫ్' అని తెలిపారు.

# పోలీసుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి హత్య: సిఐని నిలదీసిన మృతుని బంధువులు

**రాజంపేట, జులై6 ప్రభాతవార్త:** పోలీసుల నిర్లక్ష్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు దారి తీసింది. వివాహేతర సంబంధం వ్యవహారంలో న్యాయం చేయాలని సిఐ ని ఆశ్రయిస్తే బాధితుల పక్షాన నిలవకుండా ఎగతాళి చేశారు. నిందితున్ని పట్టించినా పట్టించుకోలేదు. దీంతో అవమానభారంతో ఆ వ్యక్తి రైలు కింద పడి దుర్మరణం చెందాడు. దీంతో ఆగ్రహించిన మృతుని బంధువులు కడప రేణిగుంట జాతీయ రహదారిలోని ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ వద్ద మృతదేహంతో ధైర్యాంలో ఆందోళన నిర్వహించారు. వివరాలలోకి వెళితే ఈనెల 3 రాత్రి ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామానికి ఓ మహిళతో సీతాపు రం గ్రామానికి చెందిన ఖాదర్బాషా అనే వ్యక్తి అక్రమ సంబంధం కలిగి ఉండగా మూడో తేదీ రాత్రి గ్రామస్తులు, పీరమ్మ భర్త, కుమారుడు ఖాదర్బాషాను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఒంటిమిట్ట సిఐ బాబు న్యాయం చేయాలని ఆశ్రయించారు.స్పందించకుండా బాధితులను ఎగతాళిగా మాట్లాడారు. ఫిర్యాదు పై ఏమాత్రం స్పందించకుండా లెక్కలేని తనంతో బాధితులను తిట్టడంతో, పీరమ్మ భర్త శనివారం ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడంతో ఆదివారం సంఘటన బయటపడింది. తమ ఫిర్యాదు పై సిఐ ఎలాంటి చర్య తీసుకోలేదని చర్య తీసుకుని ఉంటే తన తండ్రి ఆత్మహత్య చేసుకునేవాడు కాదని పీరమ్మ కుమారుడు ఆదివారం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ ఎదుట తన తండ్రి శవంతో నేషనల్ హైవే ధర్నాకు దిగడం జరిగింది. సిఐని బాధితులు నిలదీశారు. మృతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. దీంతో దిగివచ్చిన ఒంటిమిట్ట



సీఐ ఆత్మహత్యకు కారణమైన ఖాదర్బాషాను అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.

11page ffff.qxd:7-7P@g7exHMNWJQE.qxd 01/01/01 9:51 AM Page 1





పురస్కారంతో డా. బి.విజయభాస్కర్‌ను సత్కరిస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, కలెక్టర్ హరిచందన, భీంరెడ్డి తదితరులు

# డాక్టర్లు పేదలకు ఇతోధికంగా వైద్యసేవలందించాలి

## గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 6, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యకర జీవితానికి, అనారోగ్య సమస్యలకు ఎల్లవేళలా మేమున్నామంటూ ధైర్యానిస్తూ ప్రజా సేవయే పరమాత్మకమైన వైద్యవృత్తిలో ఉన్న డాక్టర్లు పేదల ప్రయోజనం కోసం స్వచ్ఛందంగా తమ నైపుణ్యాన్ని విస్తరించి ఇతోధికంగా నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రాణాలను కాపాడి ఆరోగ్యకర జీవితాన్ని సాగించడానికి తోడ్పడాలని గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ కోరారు. వైద్యరంగం వ్యాపారం కాకుండా వాణిజ్యం నుండి కరుణవైపు మళ్లించాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నరు రెడ్‌హిల్స్ సమీపంలో కొత్తగా రక్తనిధి కేంద్ర ఏర్పాటు, జనరిక్ మందుల దుకాణం, వృద్ధుల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఐఆర్‌సిఎస్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నరు విశిష్ట అతిథులు హైదరా బాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, జిల్లా ఐఆర్‌సీఎస్ అధ్యక్షుడు ఎం.భీమిరెడ్డి, గవర్నరు సంయుక్త కార్యదర్శి భవానీశంకర్, డిప్యూటీ కార్యదర్శి పల్లవి తదితరులతో కలిసి వందమందికిపైగా ప్రముఖ వైద్యులను మెడికల్ ఎక్సలెన్స్ అవార్డులతో ఘనంగా సత్కరించారు. అవార్డు గ్రహీతలతో సిపి ఆర్‌లో అవగాహన కల్పిస్తున్న ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్యుడు బి.విజయ భాస్కర్, డిఎంహెచ్‌ఓ వెంకటి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, భారతీయ వైద్యుల సంఘాధ్యక్షుడు ద్వారకానాథ్‌రెడ్డి తదితరులున్నారు.

# మామిడి కొనుగోళ్లలో ఫలితాలిస్తున్న ప్రభుత్వ చర్యలు

- ఇప్పటి వరకూ 3.08 లక్షల మెట్రిక్ టన్నుల పంట కొనుగోళ్లు
- రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో కేజీ రూ.12 లకు కొనుగోలు
- మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు
- కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు రోజువారీ సమీక్ష

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూలై 6:** తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నుల మేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్థ్యం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్థ్యం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాసిన విషయం విదితమే.

# ఎప్‌సెట్-2025 కౌన్సెలింగ్ దరఖాస్తు గడువు నేడు పూర్తి

### 96,802 మంది దరఖాస్తు.. మొదలైన వెబ్‌ఆప్షన్లు

### 70,561 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్..

### 13న మాక్ సీట్ కేటాయింపు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా స్లాట్‌బుక్ చేసుకునే గడువు నేటి(సోమవారం)తో ముగియనుంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కొన సాగిస్తుండగా.. ఆదివారం రాత్రి నుంచి వెబ్ ఆప్షన్లను ప్రారంభమయ్యాయి. జూన్ 28 నుంచే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా ఇప్పటి వరకు 96,802 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 1 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 70, 561 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. నేటి(జులై 7)తో విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకొని స్లాట్‌బుక్ చేసుకోవడానికి గడువు ముగియనుండగా.. రేపటి(జులై8) వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. ఆదివారం రాత్రి నుంచి ప్రారంభమైన వెబ్ ఆప్షన్లన ప్రక్రియ ఈ నెల 10 వరకు కొనసాగనుంది. కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటిసారిగా మాక్ సీట్ అలాట్‌మెంట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 13న మాక్ సీట్ అలాట్‌మెంట్ చేయనున్నారు. అందులో మార్పులు చేసుకోవడానికి ఈ నెల 14, 15 తేదిల్లో అవకాశం కల్పించారు. అనంతరం ఈ నెల 18లోపు మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు ఈనెల 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఈనెల 25న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 26, 27 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. 30లోపు రెండోవిడత సీట్ల కేటాయింపు చేస్తారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి.

# ఆదర్శప్రాయుడు ప్రణయ్‌భాస్కర్

### ప్రభుత్వం ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలి

### ప్రణయ్ ఆశయాలను నెరవేరుస్తానన్న అభినవ్

### ఓరుగల్లులో ఘనంగా ఆయన 28వ వర్ధంతి, 68వ జయంతి వేడుకలు



**హన్మకొండ బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త:** మధ్యతరగతి కుటుంబ నేపథ్యం, బి సి సామాజిక వర్గం, బహుజనుల కోసం ఏదో చేయాలనే తాపత్రయం, ఆరాటం, అతి పిన్నా వయస్సులో మంత్రి వరించిన సాదా సిదా నాయకుడు దాస్యం ప్రణయ్ భాస్కర్.నేడు అయన 28వ వర్ధంతి, 68 జయంతి వేడుకలు ఓరుగల్లులో ఘనంగా జరిగాయి. దాస్యం ప్రణయ్ భాస్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి నగర ప్రజల చిరావాంఛ కోరిక.మాజీ మంత్రివర్యులు, ఓరుగల్లు ప్రజలకు అత్యంత సన్నిహితుడు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి వేడుకలను దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన తనయుడు కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ తన తల్లి దాస్యం సబితా భాస్కర్, సోదరి బావ అపూర్వ రంజిత్ లతో కలిసి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.. తొలుత వడ్డేపల్లిలోని వారి స్వగృహంలో పూజా కార్యక్రమాల అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత వడ్డేపల్లి గ్రామ ప్రణయన్న ఆప్తులు, అభిమానులతో కలిసి సుబేదారిలోని ప్రణయ్ మార్గ్ వద్ద ప్రణయ్ భాస్కర్ పటానికి పుష్పాంజలి ఘటించి నినాదాల నడుమ నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా అక్కడ ఆయన మీడియాతో మాట్లా డుతూ.. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశ ప్రధాని కొడుకుతో ఢీకొని గెలిచి సత్తా చాటిన ప్రణయ్ భాస్కర్ రాజకీయాల్లో ఎందరికో ఆదర్శప్రాయుడు అని అన్నాడు.అతి చిన్న వయసులోనే మంత్రి పదవిని చేపట్టి ప్రజలకు అత్యంత చేరువయ్యి ఆయన చేపట్టిన మంత్రి పదవికే వన్నె తెచ్చిన మహానేత ప్రణయ్ భాస్కర్ అని అన్నాడు. ఆయన ప్రాతి నిధ్యం వహించిన హనుమకొండ నియోజకవర్గం పరిధి ఎంత విశాలమైనదో మనందరికీ తెలిసిందే. రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ టెక్నాలజీ లేని ఆ సమయంలోనే ఆయన ప్రతి గడపను తాకుతూ " అన్నా అంటే నేనున్నా " భరోసా నిచ్చిన గొప్ప నాయకుడి జయంతి వర్ధంతిని ప్రతి ఏటా ఇంత ఘనంగా నిర్వహించుకోవడం గర్వదాయకంగా ఉంది అని అన్నాడు.ఆదివారం రోజు ప్రణయ్ మిత్ర మండలి, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయ అనాథ వృద్ధాశ్రమం, కాజీపేట, డబ్బాల్, కుమార్ పల్లి మార్కెట్, ఎంజీఎం సర్కిల్, చామన్ ప్రాంతాల్లో అన్నదాన, రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా గర్వాంగా ఉందని అన్నారు.ఆయన ఏకైక రాజకీయ వారసుడిగా ఆయన ఆశయాల సారధిగా ఆయన చేయాలనుకున్న, మధ్యలో ఆగిన అంశాలను పూర్తి చేస్తానని అభినవ్ భాస్కర్ వ్యాఖ్యానించడం అందరిని ఆకర్శించింది.అంతేకాక మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత ప్రణయ్ భాస్కర్ అంటూ గత ముఖ్యమంత్రి కేసిఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఆయన సేవలను కొనియాడిన సందర్భాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తితోనే ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని అభినవ్ అన్నారు..ఆయనకు ప్రభుత్వ పరంగా రావాల్సిన, దక్కాల్సిన గౌరవం వాస్తవికంగా జరుగలేదు. రాబోయే రోజుల్లో తప్పకుండా దానిని భర్తీ చేయడానికి చేయాల్సిన కార్యక్రమాలను ప్రకటిస్తాము అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రణయన్న ఆప్తులు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

# 'కోర్టు తీర్పు ప్రకారం ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు జరపాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలపై కోర్టు తీర్పుతో ప్రజాస్వామ్యం గెలిచిందని మహాసభ నాయకులు చెప్పారు. పదేళ్లపాటు ఎన్నికలు నిర్వహించకుండా అమరవాది లక్ష్మీ నారా యణ మహాసభను అక్రమించుకుని పెత్తనం చెలాయించారని, తన తొత్తులనే ఎన్నికల అధికారిగా నియమించి అక్రమాలకు తెరలేపారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతోనే ఎన్నికలు జరపాలని కోర్టు తీర్పు ఇచ్చిందని, త్వరలో బైలాస్ ప్రకారం ఎన్నికలు జరపాలని వారు కోరారు. ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభ నాయ కులు మిడిదొడ్డి శ్యాంసుందర్, మహాసభ ప్రక్షాళన కన్వీనర్ మొగుళ్లపల్లి ఉపేందర్, యాదా నాగేశ్వర్‌రావు, బచ్చు రామకృష్ణ, కోర్టులో విజయం సాధించిన వైశ్య నాయకులు అగీర వెంకటేశం, ఎల్.వి.కుమార్, పుల్లూరి సత్యనారాయణ, పిసిసి మెంబరు కొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పట ికైనా అమరవాది బుద్ధి తెచ్చుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలకు సహకరిం చాలన్నారు. అర్థిక వ్యవహారాలపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు.



# కాశ్మీర్ సమస్యపై దీటుగా పోరాడిన గొప్ప నాయకుడు శ్యాంప్రసాద్‌ముఖర్జీ

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

### ఘనంగా నివాళులు అర్పించిన నేతలు

### కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** జన సంఘ్ వ్యవస్థాపకుడిగా, సైద్ధాంతికంగా దిశను చూపిన మహానేత శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్య క్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, గొట్టాల ఉమారాణి, కొల్లి మాధవి, రాష్ట్ర కోశాధికారిబండారి శాంతి కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బిజెపి నాయకులకు, కార్యకర్తలందరికీ గొప్ప స్ఫూర్తి ప్రధాత అన్నారు. చిన్న వయస్సులోనే అనేక పోరాటాలు చేసి, జన సంఘ్‌ను స్థాపించి, కాశ్మీర్ సమస్యపై ధీటుగా పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. దేశంలో ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదని పోరాడిన నేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ మరణం అనుమానాస్పద పరిణామాల్లో జరిగిందని అన్నారు. వారి జీవితం త్యాగానికి ప్రతీకగా, ధైర్యానికి ప్రతిరూపంగా నిలిచిందని, ముఖర్జీ ఆశయా లకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టికల్ 370ని రద్దు చేసి, ముఖర్జీకి నివాళి అర్పించారని అన్నారు. ఒకే దేశం - ఒకే చట్టం - ఒకే రేషన్ - ఒకే ఎన్నికలు అనే భావనను ముందు ఉంచి, దేశ సమగ్రత కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలంటూ పిలుపు నిచ్చారు. మనమంతా శ్యాంప్రసాద్‌ముఖర్జీ బాటలో ముందుకెళ్తూ, దేశ ఐక్యత, పార్టీ బలం కోసం కృషి చేయాలన్నారు.

# కవిత రైల్‌రోకో ఎందుకు చేస్తుందో అర్థం కావడంలేదు?: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి అధినేత, ఎమ్మెల్సీ కవిత కల్వకుంట్ల ఎందుకు రైల్‌రోకో చేస్తుందో అర్థం కావడం లేదని మాజీ ఎంపి వి.హనుమంతరావు సందేహం వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో విలేఖ రులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభా కాంక్షలు తెలిపారు. 11 యేళ్ల మోడీ పాలనలో బిసిలకు ఏం చేయలేదని అన్నారు. మూడుసార్లు మోడీని కలసి బిసిలకు సపరేట్ మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఓబిసి లను పైకి తీసుకు రావడానికి కర్ణాటకలో ఈ నెల 15న సమావేశం నిర్వహిస్తుంది. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య నాకు ఆహ్వానం పంపారని చెప్పారు. మేము 42 శాతం రిజర్వేషన్ అమలుచేయకపోతే రైల్‌రోకో చేయండని కవితకు విన్న వించారు. సామాజిక న్యాయ సమరభేరి సభ గ్రాండ్ సక్సస్ అయ్యింది. కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని ఖర్గే సూచించారు. యేళ్ల తరబడి కాం గ్రెస్ కోసం కష్టపడిన వాళ్లకు పదవి ఇవ్వాలని పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో చెప్పారు.

# రామచందర్‌రావుకు, సిఎం రేవంత్‌కు పోలిక లేదు

### ఆర్థికంగా దివాళా తీసిన బిఆర్‌ఎస్ నేతలను అరబ్ దేశంలోనైతే రాళ్లతో కొట్టేవారు

### కవిత ముక్కు నేలకు రాసి రైల్‌రోకో చేయాలి

### మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ రామచందర్‌రావుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏం పోలిక? నువ్వు రాజీనామా చెయ్యి నేను చేస్తా ఇద్దరం బిసిలకు పదవులు ఇద్దాం అంటూ మా ముఖ్యమంత్రి చేసే సవాల్ ఆయన స్పందించడం కూడ లేదని మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో మీడియాతో మా ట్లాడుతూ కాంగ్రెస్‌లో సామాజిక న్యాయం ఉందని అన్నారు. మొన్నటి ప్రెసిడెంట్ కిషన్‌రెడ్డి అగ్రవర్ణ కులాలకు చెందిన వ్యక్తి మీరు అగ్రవర్ణ సామాజికవర్గం అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా అగ్రవర్ణమే బిజెపి కేవలం అగ్రవర్ణ కులాల పార్టీ మాత్రమే అని అన్నారు. బిసిలకు రిజర్వేషన్ పెంచడానికి రాజ్యాంగం సవరణ చేస్తే రిజర్వేషన్ అమలు అవుతుందని ఆయన అన్నారు. కవిత ముక్కు నేలకు రాసి బిసిలకు క్షమాపణలు చెప్పి రైల్ రోకో చేయాలని డిమాండ్ చేశారు. కవిత ఎంపిగా ఉన్నప్పుడే 34 శాతం నుంచి 23శాతానికి బిసి రిజర్వేషన్ తగ్గించినప్పుడు కవిత చిత్తశుద్ధి ఎటుపోయిందని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబంను అరబ్ దేశాల్లో స్టేడియంలో రాళ్లతో కొట్టి చంపు తారని ఆయన గుర్తు చేశారు. మీకు అలాంటి శిక్ష వేసిన తప్పులేదని కెటిఆర్‌ను ఆయన హెచ్చ రించారు.

కేటీఆర్.. మీ ఇంట్లోనే సక్కగా లేదు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాల భర్తీ చేయలేదు అని అన్నారు. ఆంధ్రా కాంట్రాక్టర్లను బ్లాక్‌మెయిల్‌చేసి కెసిఆర్ కుటుంబం డబ్బులు వసూలు చేసుకు న్నారని ఆరోపించారు. ఇప్పుడు ఆంధ్రోళ్లను తిడు తున్నారు. నీళ్లు తీసుకుపోమ్మంది మీరు కదా. దొంగనే దొంగదొంగ అన్నట్లుందని ఆయన అన్నారు. ప్రజలను నిండా మోసం చేసిన ఘరానా మోసాలు మోసగాళ్లు మీరని దుయ్యబట్టారు. నిరుద్యోగభృతి ఏం అయ్యింది. మీకు సిఎం రేవంత్‌రెడ్డి అవసరమే లేదు, నేను చాలు అని ఆయన అన్నారు. నేను ప్రెస్‌క్లబ్‌కు వస్తా అన్నింటి మీద చర్చ పెడదామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందో లేదో అని ప్రవళిక ఉరివేసుకుంటే.. నిందలు వేశావని ఆవేదన చెందారు. ప్రభుత్వం జీవో విడుదల చేస్తే.. కోర్టు కొట్టివేస్తుంది. తమిళనాడు తరహాలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. బిసిలకు బిజెపి న్యాయం చేస్తుందా అన్యాయం చేస్తుందా తేల్చుకోండి అని సూచించారు.

# ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌కు 29న సినారె విశ్వంభర జాతీయ పురస్కారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూలై 6 ప్రభాతవార్త :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి.నారాయణరెడ్డి స్మృత్యర్థం ప్రతీయేటా శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ప్రదానంచేసే ప్రతిష్టాత్మక విశ్వంభర జాతీయ సాహిత్య పురస్కారానికి 2025 సంవత్సరానికి ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌ను ఎంపిక చేసి నట్లు ట్రస్టు అధ్యక్షురాలు సి.గంగ, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య ఆదివారం తెలిపారు. రవీంద్రభారతిలో ఈ నెల 29న జరిగే సి.నారాయణరెడ్డి 94వ జయంత్యు త్సవం లో ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా నీలిమ్ కుమార్‌ను ఘనంగా సత్కరించి డా. సినారె విశ్వంభర జాతీయ పురస్కారం,



అస్సామీ కవి నీలిమ్‌కుమార్

పురస్కారంతోపాటు 5లక్షల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు. ఇప్పటి వరకు 24 కవితా సంపుటాలు వెలువరించిన నీలిమ్‌కుమార్ కుసుమాగ్రజ్ జాతీయ పురస్కారం, ఉదయభారతి జాతీయ పురస్కారం వంటి అనేక గౌరవాలు అందుకున్నారని, ఆయన కవితలు ఆంగ్లం, స్పానిష్, జర్మన్, ఫ్రెంచ్, హిందీ, నేపాలీ, మరాఠీ, పంజాబీ, బెంగాలీ వంటి అనేక భాషల్లోకి అనువామయ్యాయని వివరించారు. పలు విశ్వవిద్యాలయాల్లో ఆయన రాసిన కవితలు పాఠ్యాంశాలుగా ఉన్నాయని కూడా ట్రస్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెల్లడించారు.

# ఉద్యోగులకు పిఆర్‌సిని అమలుచేయాలి

### పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకి పిఆర్‌సిని అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్రన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దీంతోపాటు ఉద్యోగులతోపాటు పెన్షనర్ల బకాయిలను విడుదల చేయాలని ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో తీర్మానం చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ తెలిపారు. రాష్ట్రంలో పిఆర్‌సి అమలు గడువు దాటి 2 సంవత్సరాలు గడిచినందున వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని జులై 1, 2023 నుండి అమలు చేయాలని, 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో చావ రవి అధ్యక్షతన రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశం జరిగింది. రవి మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కానీ ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరి స్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురు కులాల పనివేళలు శాస్త్రీయంగా సవరిం చాలని, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యా యులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, కెజిబివి, యుఆర్‌ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, డిఈఓ, డిప్యూటీ ఈఓ,ఎంఈఓ, డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని, పాఠశాలల పర్యవేక్షణ సంబంధిత అధికారుల ద్వారానే జరపాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ ఈ నెల 9న కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు.

# విజయదశమికి చీరెల పంపిణీ

### సన్నాహాలు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి రెండు చొప్పున చీరలు పంపిణీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఇప్పటికే సిరిసిల్లలో పవర్ లూం మీద చీరలు తయారు చేయిస్తున్నట్లు తెలిసింది. 65 లక్షల మందికి రెండు చొప్పున 1.30 కోట్ల చీరలు అవసరం అవుతాయి.ఈ మేరకు 4 కోట్ల మీటర్ల చీరలు అవసరం పడతాయని ఆఫీసర్లు అంచనా వేశారు.ఇందులో కోటి మీటర్ల చీరలు తయారై ప్రాసెసింగుకు సిద్ధంగా ఉండగా మిగిలిన వాటి తయారీ కొనసాగుతున్నది. సిరిసిల్లలో రోజుకు సుమారు 5 వేల మంది పవర్‌లూమ్ కార్మికులు దీనికి సంబంధించిన వర్క్ చేస్తున్నట్లు తెలిసింది.ప్రభుత్వం పంపి ణీ చేయనున్న చీరలు సెప్టెంబర్ చివరి కల్లా సిద్ధం చేయాలనే లక్ష్యంగాపెట్టుకున్నది. అప్పటి కల్లా తయారీ ప్రక్రియ పూర్తవుతుందని ఆఫీసర్లు చెబుతున్నారు.చీరల తయారీ కోసం బీసీ సంక్షేమ శాఖ ఇప్పటికే రూ.318 కోట్లు విడుదల చేసింది.చీరల డిజైన్‌లను ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఖరారు చేసినట్లు తెలిసింది.ఈ సారి దసరా, లేదా ప్రభుత్వం నిర్ణయించే మరో తేదీలో చీరలను పంపిణీ చేయనున్నారు.ఈ చీరలను ప్రభుత్వం సిరిసిల్ల జిల్లాలో తయారు చేయిస్తోంది.ప్రభుత్వ నిర్ణయంతో ఆ జిల్లాలో సాంచాల నవ్వడి మొదలైంది.నెల రోజులుగా పనులు చురుగ్గా సాగుతున్నాయి.ఒక్కో కార్మికుడు వారానికి రూ.4 వేలనుంచి రూ.5 వేల వరకూ సంపాదిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.దీని ద్వారా తమకు ఉపాధి సమస్య తీరిందని కార్మికులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం ఒక్కో మహిళకు ఒక చీరె ఇవ్వగా,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రెండు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఇంటి ముందు, చుట్టుపక్కల నీరు నిల్వ ఉంచుకోవద్దు

### సీజనల్ వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉండాలి

### డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే వారం రోజులపాటు తేలికపాటి వర్షాలు పడనున్నాయని.. ముఖ్యంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. వర్షాలు కురవనున్న నేపథ్యంలో ఇంటి ముందు, చుట్టు పక్కల ప్రాంతాల్లోనూ నీరు నిల్వకుండా చూసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో తక్కువ ఉష్ణోగ్రత, అధిక తేమకు దారి తీయవచ్చని.. దాంతో సీజనల్ వ్యాధులకు దారితీస్తుందన్నారు. ప్రధానంగా నీరు, గాలి ద్వారా సంక్రమించే వ్యాధులకు దారితీస్తుంది.. వాటి నుండి రక్షణ కోసం, ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండటానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా రాకుండా ఉండటానికి దోమలను నివారించే చర్యలను తీసుకోవాలని రవీందర్ నాయక్ ప్రజలకు సూచించారు. ప్రధానంగా దోమతెరలను ఉపయోగించాలన్నారు. నీరు నిలిచిపోకుండా గృహ కాలువలను నిర్వహించాలని.. గృహ సెప్టిక్ ట్యాంకులను మెష్‌తో కప్పాలి. ఇంటి చుట్టూ నిలిచి ఉన్న నీటిని తొలగించడానికి ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించడానికి తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ రాకుండా ఉండటానికి వేడిచేసిన నీటిని త్రాగాలని సూచించారు. తరచుగా హ్యాండ్ శానిటైజర్‌లను వాడాలని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండటానికి తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు చేతి రుమాలు వాడాలని సూచించారు. ఎవరికైనా జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి సంబంధిత ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ సూచించారు.

7-7pg10exCR.qxd:7-7pg10exCR.qxd 01/01/01 8:10 AM Page 1



ఆట

# రోహిత్, కోహ్లీ మ్యాచ్ పెండింగ్

## భారత్, బంగ్లా సిరీస్ వాయిదా

## భద్రతా కారణాల రీత్యా నిర్ణయం



**న్యూఢిల్లీ:** హిట్ మ్యాన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆడాల్సిన మ్యాచ్‌లు పెండింగ్‌లో పడ్డాయి. దీంతో వీరు మళ్లీ క్రికెట్ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టడానికి మరి కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే. బంగ్లాదేశ్, భారత్ మధ్య ఆగస్టులో జరగాల్సిన వైట్‌బాల్ సిరీస్ వాయిదా పడింది. సిరీస్ ను వాయిదా వేయడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఈ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నాయి. షెడ్యూల్ ప్రకారం భారత్, బంగ్లాదేశ్ రెండు జట్ల మధ్య సిరీస్ ఆగస్టులో జరగాల్సి ఉంది. అయితే అనివార్య కారణాలతో వచ్చే ఏడాది సెప్టెంబర్ కు వాయిదా వేశాయి. బంగ్లాదేశ్ టూర్ లో భారత్ 3 వన్డే మ్యాచ్‌లు, 3 టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుండి 31 వరకు చిట్టగాంగ్, ఢాకాలో ఈ సిరీస్ లు జరగాల్సి ఉంది. అయితే సిరీస్ ను వాయిదా వేస్తూ ఇరు దేశాల క్రికెట్ బోర్డులు ఒక అంగీకారానికి వచ్చాయి. అంతర్జాతీయ క్రికెట్ కమిట్ మెంట్స్, రెండు జట్ల షెడ్యూల్ సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, రెండు బోర్డుల మధ్య చర్చల అనంతరం వాయిదా నిర్ణయం తీసుకున్నామని భారత్ క్రికెట్ బోర్డు తాజాగా తెలిపింది. పర్యటనకు సంబంధించి సవరించిన తేదీలు, మ్యాచ్‌లను త్వరలోనే ప్రకటిస్తామంది. షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ వెళ్లాల్సి ఉంది. అయితే, బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అశాంతి కారణంగా ఈ సిరీస్ వాయిదా పడినట్టు తెలుస్తుంది. భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో ఈ పర్యటనకు భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీంతో సిరీస్‌ను ఇరు జట్ల బోర్డులు వాయిదా వేసినట్టు అధికారికంగా ప్రకటించాయి. ఈ సిరీస్ కొత్త షెడ్యూల్‌ను తగిన సమయంలో ప్రకటించనుంది. కాగా భారత్, బంగ్లా సిరీస్ వాయిదా పడటంతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ క్రికెట్ గ్రౌండ్ లోకి రావడం మరింత ఆలస్యం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. ఈ దిగ్గజ బ్యాటర్లు ఇద్దరూ ఒకేసారి టీ20లకు, టెస్టులకు రిటైర్ మెంట్ ప్రకటించేశారు. దీంతో వీరిద్దరినీ ఎప్పుడెప్పుడు వన్డేల్లో చూస్తామా అని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ సిరీస్ రద్దు కావడంతో వారు కొంత నిరాశ చెందారు.



### వింబుల్డన్ పురుషుల డబుల్స్‌లో

## రిత్విక్, బాలాజీ నిష్క్రమణ

### భారత్ ఆశలు సజీవంగా ఉంచిన భాంబ్రీ

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ టోర్నమెంట్‌లో భాగంగా పురుషుల డబుల్స్‌లో ప్లేయర్లు బొల్లేపల్లి రిత్విక్, ఎన్ శ్రీరామ్ బాలాజీ నిష్క్రమించగా, యుకీ భాంబ్రీ దూసుకుపోతున్నాడు. పురుషుల డబుల్స్ రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించడం ద్వారా యుకీ భాంబ్రీ 2025 వింబుల్డన్‌లో భారత ఆశలను సజీవంగా ఉంచుకున్నాడు. అమెరికన్ రాబర్ట్ గాల్లోవేతో కలిసి, భాంబ్రీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ జంట పోర్చుగల్‌కు చెందిన నునో బోర్జెస్ మరియు అమెరికాకు చెందిన మార్కోస్ గిరోన్‌ను 6-3, 7-6(8) తేడాతో వరుస సెట్లలో ఓడించారు. ఆత్మవిశ్వాసంతో కూడిన నెట్ ప్లే మరియు దృఢమైన సర్వింగ్‌తో, భాంబ్రీ-గాల్లోవే రెండవ సెట్ టైబ్రేక్‌లో తమ పట్టును నిలుపుకుని మూడవ రౌండ్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకున్నారు. ఇంతలో, రిత్విక్-బాలాజీ ఇద్దరూ పురుషుల డబుల్స్ ఈవెంట్ యొక్క రెండవ రౌండ్లో ఉత్సాహంగా ప్రయత్నించి నప్పటికీ ఓడిపోయారు. కోర్టు 6లో, బొల్లిపల్లి మరియు కొలంబియాకు చెందిన నికోలస్ బారియంటోస్ బ్రిటిష్ జంట జో సాలిస్‌బరీ మరియు నీల్ స్కుప్స్కిలను గరిష్ట స్థాయికి నెట్టి, రెండు సెట్ల హోరాహోరీ పోరులో 4-6, 6-7 (79) తేడాతో ఓడిపోయారు. రెండో సెట్ టైబ్రేక్ లో ఇండోకొలంబియన్ ద్వయం తీవ్రంగా పోరాడింది, సెట్ పాయింట్లను కూడా కలిగి ఉంది, కానీ మాజీ గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌లైన అనుభవజ్ఞులైన బ్రిటిష్ జట్టు కీలక సమయాల్లో తమ ధైర్యాన్ని నిలుపుకుని వరుస సెట్లలో విజయం సాధించింది. ఇంతలో, కోర్ట్ 14లో, బాలాజీ మరియు అతని మెక్సికన్ భాగస్వామి మిగ్యుల్ ఏంజెల్ రెయెస్‌వరేలా 4-6, 4-6 తేడాతో నాల్గవ సీడ్ అర్జెంటీనాకు చెందిన హురాసియో జెబాలోస్, స్పెయిన్‌కు చెందిన మార్సెల్ గ్రానోల్లర్స్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో భారత జోడీ యుకీ భాంబ్రీ మరియు చైనా జోడీ జియాంగ్ జిన్యు రౌండ్‌కు చేరుకున్నారు.

### మహిళల ఆసియా కప్ డూ అర్ డై పోరులో

## సంగీత సంచలనం




**న్యూఢిల్లీ:** చారిత్రాత్మక ఎఫ్‌సి మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో బ్రేస్ ఇండియా సంగీతా బాస్ఫోర్ అర్హత సాధించింది. భారత్ మహిళల ఫుట్‌బాల్ భవిష్యత్తును పునర్నిర్మించగల ఉత్కంఠభరితమైన విజయంలో సంగీతా రెండు గోల్స్ చేసింది. భారత మహిళా ఫుట్‌బాల్ జట్టు థాయిలాండ్‌ను డూ ఆర్ డై పోరులో 2-1 తేడాతో ఓడించి, క్వాలిఫయర్స్ మార్గంలో తొలిసారిగా మహిళల ఆసియా కప్ 2026కి అర్హత సాధించడంతో భారత ఫుట్‌బాల్‌లో ఒక మైలురాయి ఆవిష్కృతమైంది. సంగీతా బాస్ఫోర్ అద్భుతమైన బ్రేస్ గోల్స్ సాధించి బ్లూ టైగ్రెస్‌లను చరిత్రలో అత్యంత ముఖ్యమైన విజయాలలో ఒకదానికి తీసుకెళ్లింది. ఇంతకు ముందు ఎప్పుడూ థాయిలాండ్‌ను ఓడించని మరియు గతంలో ఖండాంతర ప్రదర్శనలో ఆతిథ్య లేదా ఆహ్వానితులుగా మాత్రమే పాల్గొన్న జట్టుకు, ఈ విజయం ఒక మలుపు తిరిగినట్లయింది. దీంతో భారత్ ఫుట్‌బాల్‌లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. జిరాపోర్న్ మోంగ్‌కోల్డీ మరియు సావోలక్ పెంగ్గం ఇద్దరూ భారత గోల్ కీపర్ ఎలాంగ్‌బామ్ పాంథోయ్‌ను పరీక్షి ంచడంతో, థాయిలాండ్‌కు తొలి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. కానీ భారత రక్షణ బలంగా ఉంది. ఆ తర్వాత, 29వ నిమిషంలో సంగీతా బాస్ఫోర్ థాయ్ బాక్స్ వెలుపల బంతిని సేకరించి, అద్భుతమైన షాట్ భారతదేశానికి 1-0 ఆధిక్యాన్ని ఇచ్చింది. థాయ్ గోల్ కీపర్ మరియు డిఫెండర్ కాంజనపోర్న్ సేంఖున్ చేసిన డ్రైవ్ సైడ్ నెట్‌ను తాకడంతో థాయిలాండ్ కూడా ఆధిక్యాన్ని సాధించింది. విరామ సమయానికి, స్కోరు 1-0తో కొనసాగింది. రెండవ అర్ధభాగం అధిక తీవ్రతతో ప్రారంభమైంది. 50వ నిమిషంలో, థాయిలాండ్ మిడ్‌ఫీల్డర్ చట్చవాన్ రోడ్‌థాంగ్ లాంగ్‌రేంజ్ భారత నెట్‌లోకి దూసుకెళ్లి స్కోరును 1-1తో సమం చేసింది. కొన్ని క్షణాల్లో థాయిలాండ్ ఆటను దాదాపుగా మలుపు తిప్పింది పాంథోయ్ అద్భుతంగా సేవ్ చేసి ముఖ్యమైన సమయంలో అండగా నిలిచాడు. కానీ జోరు మారుతున్నట్లు అనిపించగానే, భారతదేశం మళ్ళీ దెబ్బకొట్టింది. 68వ నిమిషంలో, నిర్మలా దేవి బాక్స్‌లోకి ఒక పదునైన కార్నర్‌ను అందించింది, మరియు సంగీతా బాస్ఫోర్ అత్యధికంగా లేచి రాత్రి తన రెండవ గోల్‌ను గోల్‌గా మార్చడంతో భారత్ ఆధిక్యంలోకి వచ్చింది.



### వరల్డ్ బాక్సింగ్ కప్‌లో..

## ఫైనల్‌కు హితేష్

**న్యూఢిల్లీ:** వరుసగా రెండో ప్రపంచ కప్ ఫైనల్‌కు భారత్ బాక్సర్ హితేష్ గులియా దూసుకెళ్లాడు. ఫలితంగా ప్రపంచ బాక్సింగ్ కప్-2025లో భారత్ ఖాతాలో 11 పతకాలు ఖాయమయ్యాయి. కిస్తాన్‌లోని అస్తానాలో జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్‌లో హితేష్ గులియా వరుసగా రెండోసారి ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఇప్పటికే మీనాక్షి (మహిళల 48 కిలోలు), సాక్షి (మహిళల 54 కిలోలు), పూజా రాణి (మహిళల 80 కిలోలు), జుగ్నూ (పురుషుల 85 కిలోలు) వారి వారి వెయిట్ కేటగిరీలలో ఫైనల్స్‌కు చేరుకున్న తర్వాత, హితేష్ (70 కిలోలు) తో పాటు, భారత బాక్సింగ్ బృందం కనీసం ఆరు స్వర్ణ పతకాల కోసం పోటీపడుతోంది. అభినాష్ జామ్వాల్ (పురుషుల 65 కిలోలు) ఫైనల్‌కు చేరుకునే ప్రయత్నంలో ఉండటంతో, ఆస్తానా నుండి భారత్‌కు 11 పతకాలు ఖాయం అయ్యాయి. 48 కిలోల సెమీఫైనల్లో టర్కీకి చెందిన నర్సెలెన్ యాల్గెట్టెకిన్‌ను 5-0 తేడాతో ఓడించి మీనాక్షి దూకుడు ప్రదర్శనతో భారత జట్టును ప్రారంభించింది. ఆ తర్వాత సాక్షి తన ప్రతిభను ప్రదర్శించింది. మరియు 54 కిలోల వెయిట్ కేటగిరీలో అదే తేడాతో ఫైనల్‌కు చేరుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన మకాన్ ట్రోర్‌తో జరిగిన మొదటి రౌండ్ తర్వాత బ్రెజిల్ లెగ్ స్వర్ణ పతక విజేత హితేష్ గులియా ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించాడు. ఆ తర్వాత ఒలింపియన్ పూజా రాణి 80 కిలోల విభాగంలో టర్కీకి చెందిన ఎలిఫ్ గునేరిని ఓడించి 3-2 తీర్పుతో ఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు 80+ విభాగంలో నుపుర్ ఇప్పటికే తన ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది, దీనితో ఫైనల్స్‌లో నలుగురు భారత మహిళా బాక్సర్లు ఉన్నారు. సంజు (60 కిలోలు) కూడా సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది. ఇంగ్లాండ్‌కు చెందిన టీగన్ స్కాట్‌ను జుగ్నూ 50 తేడాతో ఓడించాడు.

## కెనడా ఓపెన్‌లో శ్రీకాంత్ ఔట్

**న్యూఢిల్లీ:** కెనడా ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్ నుండి భారత్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ అనూహ్యంగా నిష్క్రమించాడు. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్ తొలి గేమ్‌లో విజయం సాధించినప్పటికీ, మాజీ ప్రపంచ నంబర్ 1 జపాన్‌కు చెందిన మూడో సీడ్ కెంటా నిషిమోటో చేతిలో పరాజయం చెందాడు. ఈ టోర్నమెంట్‌లో నిషిమోట్‌తో జరిగిన మ్యాచ్‌లో 21-19, 14-21, 18-21 తేడాతో ఓడిపోయాడు. శ్రీకాంత్ తొలి గేమ్‌లో 5-8తో వెనుకబడి, పోటీకి అత్యుత్తమ ఆరంభాలు ఇవ్వలేదు. నిషిమోటో మొదటి గేమ్‌లో ఎక్కువ భాగం షాట్‌లకు ప్రాధాన్యత నిస్తూ రావడంతో 18-16తో ఆధిక్యంలో ఉన్నాడు. అయితే, ఎదురుదాడి చేసిన తరువాత ఆరు పాయింట్లలో ఐదు పాయింట్లను గెలుచుకుని జపాన్ షట్లర్‌ను ఆశ్చర్యపరిచాడు. యువ శంకర్ ముత్తుసామి తన కోచింగ్ కార్నర్‌లో ఉండగా 21-19తో కఠినమైన పోరాట ప్రారంభ గేమ్‌ను గెలుచుకున్నాడు. నిషిమోటో సులభంగా విజయం సాధించే పరిస్థితి ఎదురుకావడంతో శ్రీకాంత్ 2-7తో వెనుకబడ్డాడు. అయినా శ్రీకాంత్ నిరంతరం శ్రమిస్తూ 16-14 ఆధిక్యాన్ని తగ్గించగలిగాడు. దీంతో చివరి తొమ్మిది పాయింట్లలో ఏడింటిని గెలుచుకుని నిషిమోటో ఫైనల్‌కు చేరాడు.

# వాణిజ్యం

## పసిడి కొనుగోలులో జాగ్రత్తలు మస్ట్..

**ముంబై, జులై 6:** భారతదేశంలో మొత్తం బంగారం డిమాండ్ 2024లో 802.8 టన్నులకు పెరిగింది. 2023లో 761 టన్నుల ఉంటే ఐదు శాతం పెరిగింది. బలమైన ఆభరణాల కొనుగోళ్లతో పాటు బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడి ఆసక్తి పెరుగుదల వల్ల ఈ స్థాయి కొనుగోళ్ల సాధ్యమయ్యాయి. అయితే చాలా మంది భారతీయులు సాంస్కృతిక బంగారం కొనుగోలును మంచి ఆర్థిక పెట్టుబడి అని భావిస్తారని నిపుణులు చెబుతున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో ముఖ్యంగా వివాహాలు, న్నారు. అలాగే ద్రవ్యతతో పాటు భద్రత కూడా ప్రధాన సమస్యగా మారుతుందని చెబుతున్నా రు. స్వచ్ఛత తనిఖీలు, డీలర్ కోతల కారణంగా భౌతిక బంగారాన్ని నగదుగా మార్చడం కష్టం కావచ్చని చెబుతు న్నారు. కాబట్టి బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గోల్డ్ ఈటీఎఫ్‌లు మంచి ఎంపికగా అని సూచిస్తున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు నిల్వ ఇబ్బందులతో పాటు ఛార్జీలు లేకుండా మీకు మంచి ధరను అంది స్తాయని సూచిస్తున్నారు. బంగారం అనేది మీ పెట్టు బడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావాలి కానీ బంగారం ధరలు బాగా పెరిగాయి. ఎంసీఎక్స్‌లో 10 గ్రాములకు రూ.550 పెరిగి రూ.96,014కి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లు, భారతీయ ఈక్విటీల్లో క్షీ ణత తర్వాత ధర పుంజుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ 121 పడిపోతే పెట్టుబడిదారులు వెంటనే బంగారం వైపు మొగ్గు చూపుతూ ఉంటారు. కాబట్టి బంగారం ధర విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.



పండుగల చుట్టూ బంగారం ప్రాము ఖ్యత చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే బంగారం విలువను కలిగి ఉన్నప్పటికీ అది ఇతర ఆస్తుల మాదిరిగా రాబడిని ఇవ్వదని నిపుణులు పేర్కొన్నారు. డివిడెండ్ చెల్లించే స్టాక్‌లు, అద్దె సంపాదించే ఆస్తి లేదా వడ్డీని ఉత్పత్తి చేసే బాండ్ల మాదిరిగా కాకుండా బంగారం లాకర్‌లో ఉంటుందని వివరిస్తున్నారు. ప్రజలు బంగారంలో తమ డబ్బులో 2030 శాతం వెంటనే మేకింగ్ ఛార్జీల వల్ల నష్టపోతు న్నారని పెద్దగా పట్టించుకోరని నిపుణులు చెబుతున్నారు. మీరు ఆభరణాలను పెట్టుబడిగా భావించి కొనుగోలు చేస్తుంటే మీరు నష్టంతో ప్రారంభిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచు కోవాలని కోరుతు

మొత్తం ప్రణాళికలో భాగం కాకూడ దని సూచిస్తున్నారు. ఈక్విటీ లు, మ్యూచువల్ ఫండ్‌లు, ఎన్‌పీఎస్ వంటి పదవీ విరమణ పథకాలు మీ డబ్బు వృద్ధి చెంద డానికి సహాయ పడతాయని కాబట్టి ఆ రంగంలో కూడా పెట్టుబడులను వైవిధ్యపర్చాలని సూచిస్తున్నారు. అయితే క్యూ1 చివరి రోజున

## పెట్రోల్ బంకుల్లో మోసాలెన్నో..

**న్యూఢిల్లీ, జులై 6:** పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల సామాన్యులకు పెను భారంగా మారాయి. భారీగా పెరిగిన ధరలతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ధరలతో ఒకవైపు జేబులు గుల్ల చేసుకుంటుంటే.. మరోవైపు కొన్ని పెట్రోల్ బంకుల వాళ్లు చేసే మోసాలకు కూడా బలవుతున్నారు. షార్ట్ ఫ్యూయలింగ్ అనేది ఒక సాధారణ మోసపూరిత పద్ధతి, ఇది కస్టమర్లు అప్రమత్తంగా లేకుంటే సులభంగా చేయవచ్చు. కస్టమర్ తమ వాహనానికి కొంత మొత్తానికి ఇంధనం నింపాలనుకున్నప్పుడు ఇది జరుగుతుంది. కానీ పోతారు. కానీ, నిజానికి అతను మీ వాహనంలో కేవలం రూ.800 పెట్రోల్ మాత్రమే నింపాడు. మిగతా రూ.200 అతను మిమ్మల్ని జీరో రీ సెట్ చేయకుండా మోసం చేశాడు. అందుకే కచ్చితంగా రీడింగ్‌పై పెట్రోల్ కొట్టే ముందు జీరో ఉందో లేదో చూసుకోండి. కొన్నిసార్లు ఇంధన పంపిణీ యంత్రాలలో ఎంటర్ చేసిన దాని కంటే తక్కువ పెట్రోల్, డీజిల్ వచ్చేలా ముందే ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చుతారు. కానీ మీటర్ పూర్తి మొత్తాన్ని చూపుతుంది. 2020లో తెలంగాణలో ఇలాంటి సంఘటన వెలుగులోకి వచ్చా



ఇంధన కేంద్రంలోని అటెండెంట్ మీటర్‌ను రీసెట్ చేయనప్పుడు మీరు పూర్తి మొత్తాన్ని చెల్లించి తక్కువ ఇంధనాన్ని పొందుతారు. ఉదాహరణకు - మీరు రూ.1,000పెట్రోల్ కొట్టమన్నప్పుడు.. అటెండెంట్ మీటర్‌ను సున్నాకి రీసెట్ చేయకుండా ఇప్పటికే 200 వద్ద ఉన్నదాన్ని కొనసాగిస్తూ మీకు పెట్రోల్ కొట్టేశాడు. రూ.1000 నంబర్ రాగానే పెట్రోల్ కొట్టేయడం ఆపేస్తాడు. మీరు రూ.1000 ఇచ్చేసి వెళ్లి

యి. అక్కడ పెట్రోల్ పంపులకు చిప్‌లను ఏర్పాటు చేసి, ప్రతి 1,000 ఎంఎల్ పెట్రోల్/డీజిల్‌కు 970ఎంఎల్ ఇంధనాన్ని పంపిణీ చేస్తున్నారు. పెట్రోల్ పరిమాణం గురించి మీకు అనుమానం ఉంటే, మీరు ఐదులీటర్ల పరిమాణ పరీక్ష కోసం అడగవచ్చు. పెట్రోల్‌పంపులు 5లీటర్ కొలతను కలిగి ఉంటాయి. ఈ రోజుల్లో కొన్ని పెట్రోల్ పంపులు మీ వాహనాన్ని సాధారణఇంధనానికి బదులుగా సింథటిక్ ఆయిల్‌తో నింపే కొత్త ఉపాయాన్ని ఉపయోగించడం ప్రారంభించాయి.

## వయో వృద్ధులకు 'ఆధార్' ఉంటే రూ.5లక్షల బీమా

**న్యూఢిల్లీ, జులై 6:** భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని పెంచే దిశగా ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్‌ఆరోగ్య యోజన పథకాన్ని ప్రకటించింది. 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు వారి ఆదాయంతో సంబంధం లేకుండా బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సుమారు 4.5 కోట్ల కుటుంబాలకు సమగ్ర ఆరోగ్య కవరేజీని అందించడంతో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్ల కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా కవర్ ద్వారా ప్రయోజనం పొందవచ్చు. లబ్ధిదారులు ఆయుష్మాన్ భారత్ సీనియర్ సిటిజన్ పథకానికి ప్రత్యేక వెబ్‌సైట్ పోర్టల్, ఆయుష్మాన్ యాప్ ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ కోసం అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్. సీనియర్ సిటిజన్లు ఆయుష్మాన్ కార్డు కోసం అధికారిక జాతీయ ఆరోగ్య అథారిటీ వెబ్‌సైట్ లేదా ఆయుష్మాన్ యాప్ ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా ఎన్‌హెచ్‌ఏ బెనిఫిషియరీ పోర్టల్‌ని సందర్శించాలి. మీ ఫోన్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చాను ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. 70 సంవత్సరాల అంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్ల కోసం అని ఉన్న బ్యానర్‌పై క్లిక్ చేయాలి. మీ రాష్ట్రం, జిల్లా, ఆధార్ నంబర్‌ను అందించాలి. కేవైసీ ధ్రువీకరణ కోసం ఆధార్ ఓటీపీను ఉపయోగించాలి. అనంతరం ఇటీవలి ఫోటోను అప్‌లోడ్ చేయాలి. ఆమోదం పొందిన తర్వాత ఆయుష్మాన్ వయ వందన కార్డ్‌ను 15 నిమిషాల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ అప్లికేషన్ ప్రాసెస్, మీ మొబైల్‌లో ఆయుష్మాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చా ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఆధార్ సమాచారం, డిక్లరేషన్‌ను అందించాలి. అంటే ఇటీవలి ఫోటోగ్రాఫ్‌ను అప్‌లోడ్ చేయాలి. లబ్ధిదారుడు, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలి. ఆపై ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. రిజిస్ట్రేషన్ విజయవంతమైన తర్వాత వెంటనే కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ఓటీపీ ధ్రువీకరణకు సమ్మతి ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్), మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకం (ఈసీహెచ్‌ఎస్) లేదా ఆయుష్మాన్ సీఏపీఎఫ్ వంటి ఇతర ప్రజారోగ్య బీమా పథకాలలో ప్రస్తుతం చేరిన సీనియర్ సిటిజన్లు తమ ప్రస్తుత పథకాన్ని కొనసాగించడాన్ని ఎంచుకోవచ్చు లేదా ఏబీపీఎంజేఏవైకు మారవచ్చు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ లేదా ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ పరిధిలోకి వచ్చే సీనియర్ సిటిజన్లు కూడా ఏబీ పీఎంజేఏవై కింద ప్రయోజనాలకు అర్హులు.




## ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు హోల్డర్లకు అలర్ట్

**ముంబై, జులై 6:** ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు ఆ బ్యాంకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. జూలై 15, 2025 నుంచి ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిబంధనలు మారతాయని స్పష్టం చేసింది. ఈ మార్పులు మీరు మీ బిల్లులు చెల్లించే విధానాలతో పాటు మీరు పొందే ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం, చాలా మంది కార్డుదారులు ఆలస్య ఛార్జీలను నివారించడానికి వారి బిల్లులో కొద్ది మినిమమ్ డ్యూను చెల్లిస్తున్నారు. అయితే జూలై 15 నుంచి కనీస మొత్తం బకాయి (ఎంఏడీ) లెక్కించే విధానం మారుతుంది. మీ ఎంఏడీలో 100 శాతం జీఎస్టీ, ఈఎంఐ మొత్తాలు,ఛార్జీలు, ఫైనాన్స్ ఛార్జీలు ఏదైనా ఓవర్‌లిమిట్ మొత్తం, మిగిలిన బ్యాలెన్స్‌లో 2 శాతం ఉంటాయి. ఇప్పటి నుంచి మీరు చెల్లించే మొత్తం మొదట జీఎస్టీ, తరువాత ఈఎంఐ, తరువాత ఛార్జీలు, వడ్డీ, చివరగా రిటైల్ షాపింగ్ లేదా నగదు ఉపసంహరణ వంటి మీ ప్రధాన ఖర్చులకు సర్దుబాటు చేస్తారు. కాబట్టి మీరు చెల్లించని ఛార్జీలు లేదా ఫైనాన్స్ ఛార్జీలు ఉంటే, మీ చెల్లింపు మొదట వాటిని క్లియర్ చేస్తుంది. మీరు మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే చెల్లిస్తే మీ ఇతరఖర్చులపై వడ్డీ పెరుగుతూనే ఉంటుంది. అలాగే ఉచిత విమాన ప్రమాద బీమాను తమ కార్డులపై ఆస్వాదించిన కస్టమర్లకు మరో పెద్ద మార్పు వచ్చింది. అనేక ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులు గతంలో రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉచిత విమాన ప్రమాద బీమా కవర్‌ను అందించేవి.




## అవగాహనతోనే మంచి రాబడి

**ముంబై, జులై 6:** మ్యూచువల్ ఫండ్స్ అనేవి వివిధ పెట్టుబడిదారుల నుంచి డబ్బును సమీకరించి స్టాక్‌లు, బాండ్లు లేదా ఇతర మనీ మార్కెట్ సాధనాలకు సంబంధించిన విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను సృష్టిస్తాయి. ఈ నిధులను ఫండ్ మేనేజర్లు చురుగ్గా లేదా నిష్క్రియాత్మకంగా నిర్వహిస్తారు. వీటిని ట్రేడింగ్ రోజు చివరిలో ఫండ్‌కు సంబంధించిన నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) అని పిలిచే ధరకు కొనుగోలు చేస్తారు లేదా విక్రయిస్తారు. పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్ ద్వారా వారికి కేటాయించిన యూనిట్లను కలిగి ఉంటారు. అంతర్లీన ఆస్తులపై యాజమాన్యం కలిగి ఉండరు. అయితే స్టాక్స్ విషయానికి వచ్చేసరికి దీనిని ఈక్విటీ అని కూడా పిలుస్తారు. అంటే కంపెనీలో ఒక భాగాన్ని సొంతం చేసుకోవడం. ఇవి కంపెనీ ఆదాయాలు, నష్టాలపై దామాషా ప్రకారం మీకు హక్కును ఇస్తాయి. ఒక కంపెనీ బాగా పనిచేస్తే మీ పెట్టుబడి త్వరగా పెరుగుతుంది. కానీ అది పేలవంగా పనిచేస్తే, మీరు డబ్బును కోల్పోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్/స్టాక్స్ ఈ రెండింటి మధ్య నిర్ణయం తీసుకునేటప్పుడు వాటి తేడాలను అర్థం చేసుకోవడంతో పాటు మీ పెట్టుబడి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా అవసరం. వైవిధ్యీకరణ. మ్యూచువల్ ఫండ్స్ తక్షణ వైవిధ్యీకరణను అందిస్తాయి. ఎందుకంటే మీరు స్టాక్‌లు, బాండ్‌లు లేదా ఇతర ఆస్తులకు సంబంధించిన వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టవచ్చు. కానీ స్టాక్‌లతో వైవిధ్యీకరణను సాధించడానికి మీరు బహుళ కంపెనీల్లో (సాధారణంగా 1520 స్టాక్‌లు) పెట్టుబడి పెట్టాలి. మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ ఉంటుంది. కానీ ఇది నేరుగా స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం కంటే తక్కువ. ఫండ్ల రాబడి పనితీరు, మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు వ్యక్తిగత స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడంవల్ల ఎక్కువరిస్క్ ఉంటుంది. కానీ అవి అధిక రాబడిని కూడా అందిస్తాయి. ఖర్చు, పన్ను ప్రయోజనాలు మ్యూచువల్ ఫండ్స్ ఖర్చులు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈక్విటీలింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కొన్ని నిధులు సెక్షన్ 80 సీ తగ్గింపులకు అర్హత పొందుతాయి. కానీ వ్యక్తిగత స్టాక్స్ హామీ ఇవ్వబడిన రాబడి లేని బహుళ కంపెనీలలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14